ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

మహబూబ్‌నగర్ : fb.com/vaartha

PUBLISHED FROM MAHABUBNAGAR, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

20-1-2024 శనివారం సంపుటి : 29 సంచిక : 350 పేజీలు : 10+4 వెల : 6.50


దావోస్‌లో రూ.40,232 కోట్ల పెట్టుబడుల ఒప్పందాలు 2లో

ఢిల్లీ సహా అన్ని నగరాల్లో హై అలర్ట్

# ఇండియా కూటమి ప్రధాని అభ్యర్థిగా ఖర్గే!



**న్యూఢిల్లీ, జనవరి 19:** ప్రధాని మోడీని ఎదుర్కొనేందుకు ఇండియా కూటమి కీలక నిర్ణయం దిశగా అడుగులు వేస్తోంది. ప్రధానిగా ఇండియా కూటమి నుంచి కాంగ్రెస్ అధ్యక్షుడు, కూటమి చైర్ పర్సన్ మల్లిఖార్జునఖర్గేను ప్రకటించే అవకాశం కనిపిస్తోంది. దళిత కార్డు ప్రయోగం ద్వారా పలు రాష్ట్రాల్లో ఓటింగ్‌ను తమ వైపు మళ్లేలా చేయవచ్చునేది కాంగ్రెస్ వ్యూహంగా కనిపిస్తోంది. అదే సమయంలో ప్రధాని పదవి ఆశిస్తున్న మమతా బెనర్జీ, కేజ్రీవాల్ వ్యూహాలకు దళిత పిఎం స్లోగన్‌తో చెక్ పెట్టాలనేది కూటమిలోని ఇతర నేతల ఆలోచనగా స్పష్టం అవుతోంది. రాహుల్ గాంధీ కాకుండా ఖర్గేను అభ్యర్థిగా ఖరారు చేయటం ద్వారా దళిత ఓటింగ్‌తో పాటుగా ఇతర వర్గాల మద్దతు దక్కుతుందని అంచనావేస్తున్నారు. తొలి దళిత ప్రధాని నినాదంతో వెళ్లటం కాంగ్రెస్‌కే కాకుండా కూటమిలోని ఆప్, టిఎంసి పార్టీలకు కీలకం కానుంది. 2011 జనాభా లెక్కల ప్రకారం 16.6 శాతం ఎస్సీ శాతం ఓటింగ్ ఉంది. దళిత ప్రధాని నినాదంతో రాజకీయంగా ప్రయోజనం కలుగుతుందని లెక్కలు కడుతున్నారు. 1970 నుంచి మెజారిటీ దళిల ఓట్ బ్యాంక్ కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉంది. తాజా సర్వేల్లోనూ మెజారిటీ దళిత ఓటర్లు కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉన్నట్లు స్పష్టం అవుతోంది. మోడీ ప్రధాని అయిన తరువాత దేశవ్యాప్తంగా చోటు చేసుకున్న పలు ఘటనలతో బబిజెపి పైన ఆ వర్గాల ప్రజలు వ్యతిరేకంగా ఉన్నట్లు భావిస్తున్నారు. దీంతో మోడీని ఎదుర్కోవడానికి దళిత ప్రధాని కార్డు మేలు చేస్తుందనే అంచనాలు ఉన్నాయి. మోడీ ఇప్పటివరకు ఒబిసిల మద్దతు కూడగట్టే ప్రయత్నం చేస్తున్నారు. కానీ, ఖర్గేను ప్రధాని అభ్యర్థిగా ప్రకటిస్తే పేదలతో పాటుగా ఇతర వర్గాల మద్దతు కూడగట్టవచ్చునే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.



భవ్య మందిరంనుంచే

## దివ్య రాముడి తొలి దర్శనం

ప్రాణ ప్రతిష్ఠకు సిద్ధంగా ఉన్న 'రామ్‌లల్లా' శిల్పం

అయోధ్య విశేషాలు 5లో



శుక్రవారం లండన్‌లో థేమ్స్ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు నిపుణులతో సమావేశమైన సిఎం రేవంత్ రెడ్డి

# 'థేమ్స్'లా మూసీ

నది పునరుజ్జీవానికి మాస్టర్ ప్లాన్

లండన్‌లో పరిశీలించిన సిఎం రేవంత్ రెడ్డి

మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టుకు 'థేమ్స్' పాలకమండలి సహకారం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి19:** మూసీ నది పునరుజ్జీవం, రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు రూపకల్పనలో భాగంగా ఇతర దేశాల్లో అనుసరిస్తున్న అత్యుత్తమ విధానాలను తెలుసుకునేందుకు తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి లండన్‌లో పర్యటించారు. లండన్‌లోని థేమ్స్ నదిని సందర్శించారు. థేమ్స్ నది నిర్వహిస్తున్న తీరును,అక్కడి రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు అభివృద్ధి చేసినతీరును ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అక్కడి థేమ్స్ రివర్ పాలక మండలి,పోర్ట్ ఆఫ్ లండన్ అథారిటీ అధికారులు, నిపుణులతో దాదాపు మూడు గంటల పాటు చర్చలు జరిపారు. దశాబ్దాలుగా వివిధదశల్లో థేమ్స్‌నదీ తీరం ≫2

# 'సీతారామ' దోపిడి!



శుక్రవారం సచివాలయంలో మీడియాతో డిప్యూటీ సిఎం భట్టి, మంత్రులు ఉత్తమ్, తుమ్మల, పొంగులేటి

3 లక్షల ఎకరాలకు నీరందిస్తామని 22 వేల కోట్లు దోచేశారు..

రెండు రోజుల్లో సీతారామ ప్రాజెక్టును మంత్రుల బృందం పరిశీలిస్తుంది..

ఒక్క ఎకరానికైనా నీళ్లిచ్చారా? అన్నీ బైటపెడతాం..

మీడియాతో డిప్యూటీ సిఎం భట్టి, మంత్రులు ఉత్తమ్, తుమ్మల, పొంగులేటి

**హైదరాబాద్,జనవరి 19,ప్రభాతవార్త:** 2014సంవత్సరంలో రూ.700కోట్లు ఖర్చు చేస్తే మూడు లక్షల ముప్పైవేల ఎకరాలకు నీరందే ప్రాజెక్టును బిఆర్‌ఎస్ పాలకులు రీ డిజైన్ చేసి సీతారామ ప్రాజెక్టుగా పేరు పెట్టి రూ. 22వేల9వందల కోట్లకు నిర్మాణ వ్యయం పెంచి రాష్ట్ర ఖజానాను కెసిఆర్ కుటుంబం దోపిడి చేశారని ఉపముఖ్యమంత్రి భట్టీ విక్రమార్క ఆరోపించారు. శుక్రవారం బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అధ్యక్షతన ఉమ్మడి ఖమ్మం జిల్లా పెండింగ్ సాగునీటి ప్రాజెక్టు పనులపై సమీక్షా సమావేశం జరిగింది. ఖమ్మం జిల్లా నుంచి ప్రాతినిధ్యం ≫2

## నా చిన్నప్పుడు.. ఇలాంటి ఇల్లుంటే! 2లో

పేదలకు ఇళ్లపంపిణీలో ప్రధాని మోడీ భావోద్వేగం





BIG SAVINGS SWIFT ₹39 000* WAGONR ₹39 000* DZIRE ₹10 000*

SCAN TO CHAT WITH US

BREZZA SWIFT WAGONR DZIRE

E-BOOK TODAY AT WWW.MARUTISUZUKI.COM OR VISIT YOUR NEAREST MARUTI SUZUKI DEALERSHIP.

Black glass on the vehicle is due to lighting effect.

MARUTI SUZUKI AUTHORISED DEALERS: TELANGANA STATE: VARUN: (NIZAMBAD) CALL: 8462236236, (KARIMNAGAR) CALL: 0878- 2950555. PAVAN: (NALGONDA) CALL: 8790902131. SRI JAYARAMA: (MEHABUBNAGAR) CALL: 8096998841. WIN MOTORS: (WARANGAL) CALL: 8688828002. ADARSHA: (KARIMNAGAR) CALL: 9133308022, (WARANGAL) CALL: 7799790501. E-OUTLETS: ADARSHA: (MANCHERIAL) CALL: 8886006633, (NIRMAL) CALL: 9133307720, (JAGITYAL) CALL: 8886776633, (GODAVARIKHANI) CALL: 8886556633, (ADILABAD) CALL: 7799784536, (JANGAON) CALL: 8886256633, (SIDDIPET) CALL: 9581656633. VARUN: (KAMAREDDY) CALL: 9966111132, (ARMUR) CALL: 9052022990, (KOTTAGUDEM) CALL: 9885260333. PAVAN: (MIRYALAGUDA) CALL: 8790902154, (KODADA) CALL: 8790902135. SRI JAYARAMA: (SHADNAGAR) CALL: 8096998841, (WANAPARTHY) CALL: 8096998841. MITHRA AUTO: (KHAMMAM) CALL: 8886063524. SAI SERVICE: (ZAHEERABAD) CALL: 7331168888.

*Terms & Conditions apply. Offers applicable on selected models. Car models and accessories shown may vary from the actual product. Images used are for illustration purposes only.




శుక్రవారం షోలాపూర్‌లో పిఎం ఆవాస్‌యోజన పథకం కింద ఇళ్లు పంపిణీ చేస్తున్న ప్రధాని మోదీ

# నా చిన్నప్పుడు.. ఇలాంటి ఇల్లుంటే!

## పేదలకు ఇళ్లపంపిణిలో ప్రధాని మోడీ భావోద్వేగం

**షోలాపూర్,(మహారాష్ట్ర), జనవరి 19:** షోలాపూర్‌లో ప్రధాని ఆవాస్‌యోజన అర్బన్ పథకం కిందపేద ప్రజలకు ఇళ్లను అందచేసే కార్యక్రమంలో పాల్గొన్న ప్రధానిమోడీ తీవ్ర భావోద్వేదానికి లోనయ్యారు. తన బాల్యం గుర్తుచేసుకుంటూ కన్నీటి పర్యంతమయ్యారు. పిఎం ఆవాస్ యోజన కింద నిర్మించిన దేశంలోనే అతిపెద్ద సొసైటీని నేడు ప్రారంభించామని, దీనిపై 2014లో నేను స్వయంగా హామీ ఇచ్చానని, ఆ వాగ్దానం నెరవేరడం దాన్ని చూడటానికి రావడం ఇవన్నీ కూడా పరిపూర్ణ క్షణాలని అన్నారు. ఈ ఇళ్లను చూస్తుంటే తనకు బాల్యం గుర్తుకువచ్చిందని, చిన్నతనంలో నాక్కూడా ఇలాంటి ఇంట్లో నివసించే అవకాశం వస్తే ఎలా ఉండేదో అని ఆలోచించా అంటూ గద్గద స్వరంతో మాట్లాడారు. ఉబికి వస్తున్న కన్నీటిని పైకి కనిపించకుండా మోడీ తనప్రసంగం కొనసాగించారు. ఈ సొసైటీలో మొత్తం 90 వేల ఇళ్లను పేదలకు పంపిణీచేసారు. వీటిలో షోలాపూర్‌లోనే 15 వేల ఇళ్లను లబ్దిదారులకు అందించారు. సభలో మాట్లాడుతూ 22వ తేదీ రామాలయ ప్రారంభోత్స వానికి అయోధ్యకు రావద్దని, ప్రతి ఒక్కరూ ఆమహోన్నత ఘట్టంపురస్కరించుకుని ఇళ్లల్లో రామజ్యోతిని వెలిగించాలని పిలుపు నిచ్చారు. శ్రీరాముడి నిజాయితీని మా ప్రభుత్వం ఆదర్శంగా తీసుకుందని, మనవిలువలు, కట్టుబాట్లను గౌరవించాలని ఆ భగవంతుడు భోదించాడని, అదే బాటలో నడుస్తూ పేదల సంక్షేమం వారి సాధికారతకోసం పనిచేస్తున్నట్లుప్రధాని చెప్పారు.

# 'సీతారామ' దోపిడి!

≫ వహిస్తున్న పౌరసంబంధాలశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ తెలంగాణ తెచ్చుకున్నదే నీళ్ల కోసం ఆ నీళ్ల పేరిట జరిగిన దోపిడి చూస్తే కడపు తరుక్కు పోతున్నది అని అన్నారు. ఈదోపిడి నుంచి రాష్ట్రాన్ని కాపాడటానికి ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. దుమ్ముగూడెం, రాజీవ్‌సాగర్ కోసం అంచనా వ్యయం రూ. 1618 కోట్ల ఆ రెండు ప్రాజెక్టుల కోసం రూ .1552 ఖర్చు చేస్తే పూర్తి అయ్యేవి రీడిజైన్ చేసి సీతారామా అని పేరు పెట్టి రూ.18500 కోట్లు అంచనా వ్యయం అని లెక్కగట్టి సీతారామా ప్రాజెక్టు పేరు మీద 22వేల 900 కోట్లు ఖర్చుచేశారు. ఇప్పటికే 9వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసినా ఒక్క ఎకరాకు నీరు అందలేదని ఆయన ఆరోపించారు. సీతారామాలో భారీ కుంభకోణం జరిగింది.

సీతారామసాగర్‌ను మంత్రుల బృందం రెండు మూడురోజుల్లో విజిట్ చేస్తామని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. రోజరోజుకు బయటపడుతున్న విషయాలు చూస్తే కెసిఆర్ ఆయన కుటుంబసభ్యులు కలిసి స్వతంత్ర భారత దేశంలో ఎన్నడూ చేయనంత భారీ కుంభకోణం జరిపారని ఆయన ఆరోపించారు. వేల కోట్ల రూపాయలు దుర్వినియోగం చేశారు. అసెంబ్లీ సాక్షిగా కెసిఆర్ అన్ని అబద్దాలు చెప్పారు. సీతారామ ప్రాజెక్టు కోసం 18వేల కోట్లు ఖర్చు చేశారు కానీ ఒక్క ఎకరాకు నీరు రాలేదు. 2014లోఈ ప్రాజెక్టుపై 1400 ఖర్చు చేస్తే అయిపోయే ప్రాజక్టును పదేళ్ల గడిచినా పూర్తి చేయలేదు 7500 కోట్లు అదనంగా ఖర్చు చేశారు అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. నిబంధనలు పాటించని అధికారులపై చర్యలు తీసుకుంటాం చట్టప్రకారం చర్యలు వుంటాయి అని ఆయన తెలిపారు.

**కెఆర్ఎంబికి ఏ ప్రాజెక్టును అప్పగించం: మంత్రి ఉత్తమ్**

రాష్ట్రంలోని ప్రాజెక్టులకు జాతీయ హోదా కోసం బిఆర్ఎస్ పాలకులు గత పదేళ్లలో సరైన ఫార్మెట్‌లో దరఖాస్తు చేయలేదని ఇప్పుడు రాజకీయాల కోసం మాట్లాడటానికి మాజీ మంత్రి హరీష్‌రావుకు సిగ్గూశరం వుండాలని నీటిపారుదల,పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. శుక్రవారం విలేకరులతో సచివాలయంలో మాట్లాడుతూ కాళేశ్వరంపై రూ.94వేల కోట్లు ఖర్చుచేస్తే కనీసం లక్ష ఎకరాలకు కూడా నీటి సౌకర్యం కల్పించలేదని ఆయన ఆరోపించారు. ఇరిగేషన్‌శాఖను పూర్తిగా ధ్వంసం చేశారని ఆయన దుయ్యబట్టారు.పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వం నీటి వాటాలో ఒక్క చుక్క ఎక్కువ తీసుకొచ్చారా అని ఆయన ఆయన ప్రశ్నించారు.జాతీయ హోదా ఎక్కడ లేదని కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖనే తెలిపింది.ఇప్పుడు ఇతర మార్గాల ద్వారా 60శాతం నిధులు మాత్రమే ఇస్తామని తెలిపింది. జాతీయహోదా కల్పించే విధానం కేంద్రం అనుసరించినపుడు మౌనంగా వున్న హరీష్‌రావు ఇపుడు విధానం మారిన తరువాత జాతీయహోదా అంటూ మట్లాడటం తగదని అన్నారు. కృష్ణా నది నిర్వహణ బోర్డుకు తెలంగాణలోని ఏ ప్రాజెక్టును అప్పగించబోమని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. రాజకీయాలు చేయను అంటూనే హరీష్‌రావు రాజకీయాలు మాట్లాడుతున్నారని ఆయన మండి పడ్డారు. కృష్ణానదిపై ఉన్న ప్రాజెక్టులపై చర్చజరుగుతోందని తెలిపారు. తెలంగాణ మాత్రం ఈ విషయంలో ఏలాంటి జవాబు ఇవ్వలేదని మేం కేంద్రం ప్రతిపాదనను అంగికరించమని నిర్ద్వంద్వంగా తెలిపామని ఆయన వివరించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డితో అలైబలై తీసుకొని సంగమేశ్వర ద్వారా కృష్ణాజలాలు తీసుకెళ్ళడానికి సహకరించారని ఆరోపించారు. సంగమేశ్వరనుంచి నీటిని తరలించే జగన్‌తో ఎందుకు మాట్లాడలేదని అడిగారు. కెసిఆర్ 10.5శాతం 11శాతం వడ్డీకి లోన్లు తీసుకొచ్చారు . బిఆర్ఎస్ అప్పులకు18వేల కోట్లు వడ్డీలు కట్టాల్సి వస్తున్నది అని ఆయన అన్నారు.

# 'థేమ్స్'లా మూసీ

≫ వెంట చేపట్టిన సమగ్ర అభివృద్ధి కార్యక్రమాలను అక్కడి కార్పొరేట్ ఆఫైర్స్ డైరెక్టర్ సియాన్ ఫోస్టర్,ఫోర్ట్ ఆఫ్ లండన్ అథారిటీ హెడ్ రాజ్ కెహల్ లివీ సిఎంకు వివరించారు. అందులో భాగంగా ఎదురైన సవాళ్లు, పరిష్కారాలు, ఖర్చ యిన నిధులు, భాగస్వామ్యమైన సంస్థలు, అందంగా తీర్దిదిద్దేందుకు అనుసరించిన అత్యుత్తమ విధానాలన్నీ ఈ సందర్భంగాచర్చించారు. 'నదులు, సరస్సు లు,సముద్ర తీరం వెంట ఉన్న నగరాలన్నీ చారిత్రాత్మకంగా అభివృద్ధి చెందాయి. హైదరాబాద్ సిటీకి అటువంటి ప్రత్యేకత ఉంది. అటు మూసీ నది వెంబడి,ఇటు హుస్సే న్‌సాగర్ చుట్టూ, ఉస్మాన్ సాగర్ లాంటి నదీ వ్యవస్థ కేంద్రంగా హైదరాబాద్ అభివృద్ధి చెందింది. పునరుజ్జీవ ప్రాజెక్టు ద్వారా తిరిగి మూసీకి పునర్వైభవం తీసుకు వస్తే నదులు, సరస్సు లతో హైదరాబాద్ మరింత శక్తివంతంగా తయారవుతుంది. అని ముఖ్యమంత్రి వివరించారు. తన విజన్ 2050కు అనుగుణంగా ఈ ప్రాజెక్టును చేపట్టేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి లండన్ అధికారులు సానుకూలతతో చర్చలు జరిపారు. నదీ ఒడ్డున అభివృద్ధి కార్యక్రమాలతో పాటు నదీ సంరక్షణకు అత్యున్నత ప్రాధాన్యమిచ్చినట్లు అక్కడి అధికారులు వివరించారు. నదీ జలాలను సుస్థి రంగా ఉంచటం,ఎంచుకున్న ప్రాజెక్టు ద్వారా స్థానికులకు ఎక్కువ ప్రయోజనం ఉండే రెవెన్యూ మోడల్‌ను ఎంచుకోవాలని చెప్పారు. ఈ ప్రాజెక్టును మరింత అత్యుత్తమంగా తీర్చిదిద్దే కొత్త విధానాలు ఎప్పటికప్పుడు గమనించటంతో పాటు, ప్రాజెక్టు నిర్వహణపై నిరంతరం దృష్టిపెట్టాలన్నారు. హైద రాబాద్‌లో మూసీ నదిని పునరుజ్జీవింప జేసేందుకు చేస్తున్న అన్నిప్రయత్నాలకు తమమద్దతు ఉంటుం దని పోర్ట్ ఆఫ్ లండన్ అథారిటీ హామీ ఇచ్చింది. ఈ ప్రాజెక్టుకు నిర్దిష్టమైన సహకారం అందించేం దుకు భవిష్యత్తులో మరిన్ని చర్చలు జరపాలని ఇరు పక్షాలమధ్య అంగికారంకుదిరింది. సిఎం రేవంత్‌తో పాటు సిఎం ప్రిన్సి పల్ సెక్రటరీశేషాద్రి,మున్సి పల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవెలప్‌మెంట్ అథారిటీ ప్రిన్సి పల్ సెక్రటరీ దాన కిషోర్,సిఎం స్పెషల్ సెక్రటరీ బి.అజిత్‌రెడ్డి, హెచ్ఎండిఏ జాయింట్ కమిషనర్, మూసి రివర్ డెవెలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీ ఆమ్రాపాలీ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.



శుక్రవారం కోహిమాలో అభిమానులకు శుభాకాంక్షలు తెలుపుతున్న రాహుల్ గాంధీ

# సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాదులుగా 11 మంది మహిళలు

## సిజేఐ చంద్రచూడ్ ప్రకటన

**హైదరాబాద్, జనవరి 19, ప్రభాతవార్త :** తన ప్రగతిశీల విధానాలతో న్యాయవ్యవస్థ ప్రక్షాళనకు కృషి చేస్తున్న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ మరో చరిత్రాత్మక ఘట నకు శ్రీకారం చుట్టారు. సీనియర్ అడ్వకేట్‌లుగా మహిళలకు ప్రాధాన్యత కల్పించడంలో పెద్దపీట వేశారు. గడచిన 75 ఏళ్లలో సుప్రీంకోర్టు కేవలం 12 మంది మహిళా న్యాయవాదులకు మాత్రమే సీనియర్ న్యాయవాదుల హోదా కల్పించగా, తన సారధ్యంలో ఒక్కరోజే 11 మంది మహిళా న్యాయవాదులకు సీనియర్ అడ్వకేట్‌లుగా హోదా కల్పిస్తూ చరిత్ర సృష్టించారు. శుక్రవారం ఫుల్ కోర్టు సమావేశంలో సీనియర్ అడ్వకేట్ల హోదాను సిజేఐ ప్రకటించారు.మొత్తం 56మందికి సీనియర్ న్యాయ వాదులకు హోదా కల్పించగా అందులో 11 మంది మహిళలు ఉన్నారు.

సీనియర్ అడ్వకేట్‌లుగా హోదా పొందిన వారిలో శోభాగుప్తా, స్వరూపమా చతుర్వేది, లిజ్ మాథ్యూస్, కరుణా నుంది, ఉత్తరా బబ్బర్, హరిప్రియ పద్మనాభన్, అర్చనా పాఠక్ దవే, షిరీన్ ఖజూరియా, ఎన్ఎస్ నప్పినై, ఎస్ జనని, నిషా బాగ్చీ ఉన్నారు. 2019 లో 37 మంది సీనియర్ అడ్వకేట్లుగా గుర్తించగా, అందులో 6 మంది మహిళా న్యాయవాదులు ఉన్నారు.

# రూ.40,232 కోట్ల పెట్టుబడుల ఒప్పందాలు

## మూడు రోజుల్లో 200 సంస్థలతో సంప్రదింపులు

## విజయవంతమైన సిఎం రేవంత్ దావోస్ పర్యటన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, జనవరి19:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దావోస్ పర్యటన విజయవంతమైంది. రూ.40,232 కోట్ల పెట్టుబడుల ఒప్పందాలతో తెలంగాణ కొత్త రికార్డు నెలకొల్పింది. మూడురోజులపర్యటనలో 200 సంస్థలతో సంప్రదింపులు జరిపారు. గత ఏడాది దావోస్‌లో తెలంగాణ రాష్ట్రం సాధించిన పెట్టు బడుల మొత్తం కంటే ఇది రెండింతలు. అదానీ గ్రూప్, జెఎస్‌డబ్ల్యు,వెబ్ వర్క్స్,టాటా టెక్నాలజీ, బిఎల్ ఆగ్రో, సర్జికల్‌ఇన్‌స్ట్రుమెంట్స్ గ్రూప్ హోల్డింగ్స్, గోడి ఎనర్జీ,అరజెన్ లైఫ్ సైన్సెస్, ఇన్నోవెరా ఫార్మాస్యూటికల్స్,క్యూ సెంట్రీయా, సిస్ట్రా, ఉబర్,ఓ9 సొల్యూషన్స్ తదితర కంపెనీలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టడానికి సంసిద్ధతను వ్యక్తం చేశాయి. దావోస్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివిధ ఫోరమ్‌లలో మాట్లాడారు. చిన్న, సన్నకారు రైతుల పక్షాన నిలబడాలని ప్రపంచ దిగ్గజ కంపెనీలకు పిలుపునిచ్చారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చే ప్రక్రియను సహకరించాలని కోరారు. మరో సదస్సు లో సిఎం రేవంత్ మాట్లా డుతూ హైదరాబాద్‌ను ఆసియా మెడికల్ టూరిజం రాజధానిగా మార్చడానికి హెల్త్ కేర్‌ను సాఫ్ట్‌వేర్‌తో సమ్మిళితం చేయాలన్నారు. ఖరీదైన హెల్త్‌కేర్ సేవల ఖర్చులను తగ్గించేందుకు అమెరికా, యూరప్ దేశాలు పని చేస్తున్నాయని అన్నారు. హెల్త్‌కేర్ సేవలను అందరికీ అందుబాటులో ఉంచేం దుకు అధునాతన వైద్య సేవలను ప్రతి మారు మూల ప్రాంతాల ప్రజలకు చేరుకోడానికి డిజిటల్, సాంకేతికను ఉపయోగించాలని సిఎం అన్నారు. ముఖ్యమంత్రితో సమావేశమైన భారతీయ పారిశ్రా మికవేత్తలు,గ్లోబల్ బిజినెస్ లీడర్లందరూ తెలంగా ణలో కొత్త ప్రభుత్వం అనుసరించిన వ్యాపారం, స్నేహ దృక్పథానికి సంపూర్ణంగా మద్దతు ప్రకటించారు. దావోస్‌కు రావడం... ప్రపంచం నలుమూలల నుంచి వచ్చిన వ్యాపారవేత్తలను కలుసుకోవడం సంతోషంగా ఉందని సిఎం రేవంత్‌రెడ్డి అన్నారు. 'అభివృద్ధితో పాటు సంక్షేమం అందించాలంటే పెట్టుబడులు,వృద్ధి కలిసి రావాలి, తెలంగాణకు పెట్టుబడులను ఆకర్షించేందుకు నిరం తరం మాప్రయత్నం కొనసాగుతుందన్నారు.

**2023లో రూ.19,900 కోట్లు మాత్రమే...**

గత బిఆర్ఎస్ ప్రభుత్వం దావోస్ పర్యటన చేసిన సందర్భంగా రాష్ట్రానికి పెట్టుబడులు తేవడంలో పెద్దగా విజయం సాధించలేదని తెలుస్తోంది. ఇప్పటి సిఎం రేవంత్‌రెడ్డి దావోస్ పర్యటన సంద ర్భంగా కుదుర్చుకున్న పెట్టుబడుల ఒప్పందాలతో పోలిస్తే అతి తక్కువగానే గతంలో పెట్టుదుల ఒప్పం దాలు కుదుర్చుకున్నట్లు తెలుస్తోంది. బిఆర్ఎస్ ప్రభుత్వం దావోస్‌లో 2023లో రూ.19,900 కోట్ల పెట్టుబడుల ఒప్పందాలు, 2022లో రూ.4,128 కోట్ల పెట్టుబడుల ఒప్పందాలు 2020లో కేవలం రూ.500 కోట్ల పెట్టుబడుల ఒప్పందాలు కుదుర్చుకుంది.

# ప్రజాస్వామ్యమే సమస్యలకు పరిష్కారం

## -లండన్‌లో సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి19:** లండన్ పర్యటనలో ఉన్న ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి భారతీయ మూలాలున్న బ్రిటీష్ పార్లమెంట్ సభ్యులను కలుసుకున్నారు. చారిత్రా త్మక మైన వెస్ట్ మినిస్టర్ ప్యాలెస్‌లో ఈ భేటీ జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లా డుతూ.. భారత్,బ్రిటన్ మధ్య బలమైన బంధా లలో ఒకటైన ప్రజాస్వామ్యం, ఇప్పుడు ప్రపంచం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రజాస్వా మ్యాన్ని పటిష్ట పరచడమే అత్యవసరం' అని పేర్కొన్నారు.'నాది గ్రామీణ ప్రాంతం. కేవలం ప్రజాస్వామ్యం వల్లనే నేను ఈ స్థాయికి చేరుకు న్నాను.నాకు ఈ అవకాశం వచ్చినట్లే, దేశంలో ప్రతి ఒక్కరు అభివృద్ధి చెందే అవకాశం ప్రజాస్వామ్యాన్ని పటిష్టం చేస్తేనే సాధ్యమవుతుంది' అని చెప్పారు. అక్కడ నుంచి లండన్ అర్బన్ లేఔట్,అభివృద్ధిని ఏరియల్ వ్యూద్వారా పరిశీలించారు. 72 అంత స్తుల పైభాగంలో,309 మీటర్ల పొడవు ఉన్న థేమ్స్ నది లండన్ ఉత్తరం వైపు ప్రాచీన నగరంతో ఆధునిక పశ్చిమ భాగాన్ని ఎలా కలుపుతుందో పరిశీ లించారు.

# ఢిల్లీ సహా అన్ని నగరాల్లో హై అలర్ట్



**హైదరాబాద్, జనవరి 19, ప్రభాతవార్త:** గణతంత్ర దినోత్స వాలను పురస్కరించుకుని అప్రమత్తంగా వుండాలని దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలను కేంద్రం హెచ్చరించింది . ఈ నెల 22వ తేదీన అయోధ్యలో శ్రీరాముడి ఆలయం ప్రారంభం కానుండడం, గణతంత్ర వేడుకల్లో పంజాబ్‌లో హింసకు పాల్పడతామని అమెరికా కేంద్రంగా పని చేస్తున్న ఖలిస్తాన్ ఉగ్రవాదులు చేసిన హెచ్చరికల నేపథ్యంలో కేంద్రం ఈ ఆదేశాలు జారీ చేసింది. గణతంత్ర వేడుకలను పురస్కరించుకుని ఢిల్లీ అంతర్జాతీయ విమానాశ్రయం సహా దేశ వ్యాప్తంగా అన్ని విమానాశ్రయాలలో భద్రతను కట్టుదిట్టం చేయాలని ఆయా నగరాల పోలీసు విభాగాలను, విమానాశ్రయాల భద్రతను పర్యవేక్షించే కేంద్ర పారిశ్రామిక భద్రత దళాన్ని ఆదేశించింది.

ఈ నెల 26వ తేదీన జరగనున్న గణతంత్ర వేడుకల సందర్భంగా కేంద్రం ముందుగానే అన్ని రాష్ట్రాలకు, కేంద్ర పాలిత ప్రాంతాలకు భద్రతకు సంబంధించిన హెచ్చరికలను జారీ చేసింది. అయోధ్యలో ఈ నెల 22వ తేదీన రామాలయం ప్రారంభం కానుండడంతో అక్కడ ఇప్పటికే భద్ర తను కట్టుదిట్టం చేయగా, అక్కడి అంతర్జాతీయ విమానాశ్రయం, రైల్వే స్టేషన్‌ల వద్ద సాయుధ పోలీసులను మొహరించారు. గడచిన కొన్ని నెలలుగా జమ్మూ కాశ్మీర్‌లో డ్రోన్లతో దాడులకు పాల్పడేందుకు పాకిస్తాన్ ప్రేరేపిత ఐఎస్ఐతో పాటు మరికొన్ని ఉగ్రవాద సంస్థలు ప్రయత్నిస్తుండడం తెలిసిందే. జమ్మూ కాశ్మీర్‌తో పాటు పంజాబ్‌లలో పలుచోట్ల డ్రోన్ల ద్వారా ఉగ్రవాదులు దాడులకు యత్నించడం విదితమే. ఇదే సమయంలో అమెరికా కేంద్రంగా పనిచేస్తున్న ఖలిస్తాన్ ఉగ్రవాదులు తొలిసారిగా గణతంత్ర వేడుకల్లో పంజాబ్ సిఎంపై దాడి చేస్తామని, ఆ రాష్ట్రంలో హింసను రేపుతా మని, ఢిల్లీలో ఖలిస్తాన్ జెండా ఎగుర వేస్తామని పలుమార్లు హెచ్చరించడం సంచలనం రేపింది. ఈ నేపథ్యంలో కేంద్రం గణతంత్ర దినోత్స వాల సంద ర్భంగా బందోబస్తు ఏర్పాట్లు పటిష్టంగా చేయాలని ఆదేశించింది. కేంద్రం ఆదేశాల నేపథ్యంలో ఢిల్లీతో పాటు జమ్మూ కాశ్మీర్, పంజాబ్‌లలో ఇప్పటికే భద్రతను భారీగా పెంచారు.

దీంతో పాటు దేశంలో గణతంత్ర దినోత్స వాల సమయంలో ప్రముఖులు పాల్గొనే కార్యక్రమాల వద్ద భద్రత కట్టుదిట్టం చేయాలని కేంద్ర హోం శాఖ పేర్కొంది. బస్ స్టేషన్లతో పాటు రైల్వే స్టేషన్లు, విమానాశ్రయాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు, జన సమ్మర్ధం గల అన్ని ప్రాంతాలలో ముందస్తు తనిఖీలు చేబట్టాలని అన్ని రాష్ట్రాలకు కేంద్రం నుంచి ఆదేశాలు జారీ అయ్యాయి. గణతంత్ర వేడుకలు ముగిసిన తరువాత కూడా రెండు మూడు రోజుల పాటు భద్రతా ఏర్పాట్లను కొనసాగించాలని, అపరిచితులను, గతంలో ఉగ్రవాద సంస్థలతో సంబంధం కలిగివున్న వారిని ఓ కంట కనిపెట్టాలని కేంద్ర హోం శాఖ పేర్కొంది. కేంద్రం హెచ్చరికల నేపథ్యంలో తెలంగాణ వ్యాప్తంగా గణతంత్ర వేడుకలకు పోలీసు శాఖ ముందుగానే భారీ బందో బస్తు ఏర్పాట్లు చేసింది. గణతంత్ర దినోత్స వాలను పురస్కరించుకుని శంషాబాద్ విమానాశ్రయంలో బందోబస్తును పెంచారు.

## వారం - వర్జ్యం

తేది : 20-01-2024, శనివారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
పుష్య మాసం, ఉత్తరాయనం
హేమంత ఋతువు, శుక్లపక్షం
దశమి రా.7.27, కృత్తిక రా.3.08
వ.మ.2.59-4.36, దు.ఉ.6.49-8.22
శుభసమయం ఉ.7.45-8.20
శ్రావణ కార్తె
రాహుకాలం-ఉ.9.00-10.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** ఆర్థికంగా చికాకులు ఎదుర్కొంటారు. ముఖ్యమైన పనులు శ్రమానంతరం పూర్తిచేస్తారు.

**వృషభం :** ఇంటిలో కొంత సౌఖ్యం, సంతోషం కలుగుతాయి. ప్రతిభా పాటవాలు వెలుగులోకి వస్తాయి.

**మిథునం :** బంధువుల నుండి ముఖ్యమైన సమాచారం అందుతుంది. కాంట్రాక్టులు దక్కుతాయి.

**కర్కాటకం :** కొత్త మిత్రులు పరిచయమైన సాయం అందిస్తారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్త అవసరం.

**సింహం :** రాజకీయ, పారిశ్రామిక రంగాల వారు విదేశీ పర్యటనలు పొందుతారు. వాహన యోగం.

**కన్య :** ఉద్యోగులు ప్రమోషన్లు పొందుతారు. కళారంగాల వారికి సన్మానాలు, సత్కారాలు ఉంటాయి.

**తుల :** అరుదైన ఆహ్వానాలు అందుతాయి. జీవితభాగస్వామి నుండి ఆస్తిలాభం పొందుతారు.

**వృశ్చికం :** ఎంతోకాలంగా వేధిస్తున్న సమస్యలు తీరి ఊరట చెందుతారు. ఉద్యోగాలలో బాధ్యతలు పెరుగుతాయి.

**ధనుస్సు :** ఓర్పు, పట్టుదలతో దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించుకో గలుగుతారు. శుభవార్త శ్రవణం.

**మకరం :** ఆకస్మికంగా డబ్బు చేతికి అందుతుంది. గృహనిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి.

**కుంభం :** కుటుంబంలో ఏర్పడిన చిక్కులు తొలగిపోతాయి. ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా ఉంటుంది.

**మీనం :** చేపట్టిన పనులలో ఆటంకాలు ఎదురైనా పట్టుదలతో పూర్తిచేస్తారు. రుణాలు చేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:19/01/24

DAY - SINGAM SERIES Dr No:222
1st Prize Rs.100000/- 176775
2nd Prize Rs.7000/- 22132
3rd Prize Rs.3500/-
05187 06188 07405 11768 16000
32536 38787 42692 59806 99716
4th Prize Rs.200/-
0945 1903 2444 3006 3323 3726 4827
5974 6169 8595
5th Prize Rs.100/-
0602 3885 4028 6494 6813 7121 8369
8989 9042 9107
6th Prize Rs.50/-
0274 1708 3610 5508 6732 7991 9144
0435 1762 4038 6011 6768 8115 9154
0635 1782 4201 6035 6782 8117 9374
0648 2072 4255 6093 6846 8133 9495
0821 2385 4275 6112 7085 8227 9533
0871 2594 4315 6294 7090 8358 9555
0904 2622 4341 6366 7206 8458 9564
0936 2648 4533 6433 7448 8472 9755
1171 2718 4693 6471 7473 8506 9776
1198 3054 4851 6559 7666 8536 9813
1276 3220 4913 6566 7766 8575
1291 3246 4942 6611 7905 8694
1383 3405 5340 6646 7941 8890
1482 3437 5365 6692 7953 8911
1533 3492 5454 6730 7985 9071

DAY - KUIL SERIES Dr No:222
1st Prize Rs.100000/- 429616
2nd Prize Rs.7000/- 62093
3rd Prize Rs.3500/-
02214 07709 16727 18278 21656
25468 64756 72788 91119 95987
4th Prize Rs.200/-
0379 0775 0938 1340 4152 5224 5735
6285 6675 8653
5th Prize Rs.100/-
0079 1852 2288 5765 7398 7441 7535
8351 9408 9994
6th Prize Rs.50/-
0035 1437 3013 4089 5654 6904 8918
0120 1481 3125 4154 6002 6953 8992
0170 1595 3133 4355 6015 6977 9079
0222 1868 3302 4605 6109 7095 9418
0235 2056 3319 4692 6233 7106 9462
0391 2080 3374 4700 6393 7251 9561
0444 2156 3422 4725 6402 7667 9743
0535 2412 3430 4879 6414 7961 9838
0591 2453 3443 4972 6541 8198 9862
0691 2671 3457 5162 6548 8254 9980
0769 2799 3551 5321 6732 8279
0851 2813 3559 5458 6784 8685
1104 2825 3662 5514 6788 8708
1307 2844 3771 5563 6794 8753
1429 2919 3776 5651 6796 8882

## ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:19/01/24

DAY - ROSA SERIES Dr No:222
1st Prize Rs.100000/- 995573
2nd Prize Rs.7000/- 66076
3rd Prize Rs.3500/-
25102 26697 37118 47049 54252
66702 69256 88491 94412 95215
4th Prize Rs.200/-
1333 2555 3641 4760 5089 6726 8350
8446 8879 9976
5th Prize Rs.100/-
0300 0600 1094 1212 6789 7872 9106
9122 9776 9934
6th Prize Rs.50/-
0012 0632 2740 4416 6382 7915 9168
0094 0949 3041 4443 6529 8014 9374
0120 1021 3068 4592 6638 8117 9395
0162 1114 3113 4688 6706 8146 9449
0179 1469 3270 4803 6886 8198 9473
0236 1581 3320 4866 6906 8348 9494
0251 1939 3333 5297 6924 8379 9734
0297 2196 3404 5319 7110 8449 9736
0318 2224 3587 5584 7156 8619 9801
0368 2253 3738 5609 7164 8695 9859
0389 2272 3840 5876 7218 8949
0394 2309 4107 6006 7309 8997
0405 2493 4243 6111 7359 9017
0520 2544 4393 6229 7836 9070
0540 2594 4413 6234 7839 9094

DAY - DEAR SERIES Dr No:222
1st Prize Rs.100000/- 862522
2nd Prize Rs.7000/- 55296
3rd Prize Rs.3500/-
17746 18928 23475 38980 39103
41422 66746 70513 81229 98078
4th Prize Rs.200/-
0093 0479 0669 0679 2882 3073 7701
8445 9425 9805
5th Prize Rs.100/-
1121 1397 2598 3161 3943 6492 6936
7687 8573 8814
6th Prize Rs.50/-
0031 0977 2908 4375 5912 7474 9137
0057 1008 2952 4387 5925 7500 9269
0147 1269 2958 4795 5943 7551 9294
0300 1297 3213 4839 5964 7575 9363
0366 1325 3216 4905 6025 7775 9507
0384 1410 3376 4921 6123 7882 9587
0403 1477 3435 5003 6188 8040 9617
0455 2121 3634 5034 6241 8214 9630
0543 2272 3657 5152 6344 8225 9784
0637 2333 3714 5170 6514 8249 9880
0644 2376 3789 5234 6609 8413
0822 2379 3896 5374 6719 8733
0851 2638 3998 5510 6732 8826
0863 2771 4055 5580 6989 8850
0965 2876 4355 5857 7347 9112

## THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:19/01/24

DAY - THANGAM SERIES Dr No:222
1st Prize Rs.100000/- 332990
2nd Prize Rs.7000/- 81829
3rd Prize Rs.3500/-
07748 24646 31647 45598 45894
53457 90619 93227 97429 97873
4th Prize Rs.200/-
0417 1107 2223 2757 3902 4724 5327
5627 8666 9934
5th Prize Rs.100/-
0746 1403 2262 3049 4491 5786 7070
9383 9594 9728
6th Prize Rs.50/-
0009 1794 2997 4156 5922 7196 9150
0127 1949 3019 4397 6034 7328 9280
0279 2050 3069 4440 6091 7507 9309
0500 2148 3110 4531 6126 7516 9389
0532 2169 3143 4624 6129 7612 9481
0724 2233 3189 4996 6154 7691 9627
0881 2361 3303 5009 6199 7785 9781
1019 2429 3727 5126 6244 7861 9836
1329 2492 3751 5240 6473 7890 9860
1416 2557 3760 5276 6551 8027 9963
1433 2743 3762 5457 6664 8200
1514 2755 3858 5672 6668 8650
1631 2809 3895 5717 6989 8692
1710 2830 4011 5756 7099 8969
1767 2892 4047 5829 7125 9114

DAY - VAIRAM SERIES Dr No:81
1st Prize Rs.50000/- 761501
2nd Prize Rs.7000/- 04402
3rd Prize Rs.3500/-
10963 25829 37573 53861 61840
69220 73689 83195 87350 92077
4th Prize Rs.200/-
0739 2808 3117 3150 3452 3894 4393
5252 5318 7851
5th Prize Rs.100/-
0008 0397 0735 1577 6115 6270 6495
6794 8322 9630
6th Prize Rs.50/-
0145 1214 2953 4470 5211 6520 8965
0233 1226 3014 4557 5270 6746 8977
0247 1279 3054 4607 5344 7212 9066
0266 1338 3161 4637 5365 7286 9177
0350 1598 3364 4708 5434 7533 9192
0390 1980 3429 4717 5671 7558 9346
0410 2064 3591 4814 5694 8004 9363
0606 2074 3631 4820 5903 8315 9551
0698 2170 3635 4890 5968 8384 9731
0700 2229 3891 4896 6085 8449 9930
0725 2340 3945 4993 6281 8507
0779 2432 3985 5063 6343 8639
0890 2625 4188 5071 6352 8678
0980 2643 4232 5134 6387 8871
0991 2677 4342 5147 6437 8878

## NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:19/01/24

DAY - NALLANERAM SERIES Dr No:222
1st Prize Rs.50000/- 563704
2nd Prize Rs.7000/- 96661
3rd Prize Rs.3500/-
07425 16212 17780 20323 29629
45608 45705 55052 56401 99389
4th Prize Rs.200/-
0542 1488 2052 2581 2918 4779 5490
8060 9054 9438
5th Prize Rs.100/-
0312 0885 1508 2604 3194 3359 6149
8804 9342 9403
6th Prize Rs.50/-
0062 1885 3828 5148 6563 7342 9227
0253 1920 3842 5651 6570 7346 9299
0322 2015 3850 5689 6624 7385 9303
0330 2062 3986 5824 6723 7752 9376
0399 2134 4121 5851 6762 8009 9604
0531 2145 4194 5910 6816 8024 9741
0538 2336 4245 6022 6851 8164 9758
0581 2388 4280 6118 6852 8176 9762
0699 2469 4334 6208 6883 8216 9859
1143 2633 4416 6224 7129 8241 9906
1192 3004 4565 6225 7176 8611
1406 3055 4631 6315 7178 8695
1444 3112 4841 6344 7197 8951
1642 3769 4883 6452 7218 9111
1842 3779 4910 6480 7232 9209

DAY - MANI SERIES Dr No:81
1st Prize Rs.50000/- 237249
2nd Prize Rs.7000/- 77241
3rd Prize Rs.3500/-
08222 12577 29660 40910 41798
49662 80658 88874 90634 93783
4th Prize Rs.200/-
1468 2015 2774 3487 5125 5446 6698
8290 8830 9423
5th Prize Rs.100/-
2326 4160 6132 6648 7006 7570 8490
8723 8793 9604
6th Prize Rs.50/-
0138 1766 3051 4428 5935 7174 9205
0200 1820 3069 4431 6021 7175 9221
0332 1825 3092 4545 6252 7348 9253
0365 1969 3384 4548 6302 7678 9305
0669 1999 3580 4566 6357 7746 9443
0946 2053 3833 4576 6387 7782 9469
0988 2112 3910 4679 6446 7894 9595
1005 2238 3960 4748 6449 8038 9799
1049 2247 3969 4804 6727 8174 9885
1194 2409 3996 4897 6791 8395 9923
1289 2479 4009 4994 6801 8990
1361 2645 4159 5371 6836 9013
1406 2711 4199 5858 6945 9080
1608 2745 4314 5861 7086 9084
1711 2837 4393 5871 7155 9179

## KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:19/01/24

DAY - KUMARAN SERIES Dr No:222
1st Prize Rs.50000/- 622405
2nd Prize Rs.7000/- 43918
3rd Prize Rs.3500/-
30595 31922 44919 54308 54878
79049 83766 85840 95427 98797
4th Prize Rs.200/-
0841 1295 3266 3499 5291 5483 5827
6654 7866 9087
5th Prize Rs.100/-
0110 3617 4610 6147 7132 7732 7916
8401 8650 8794
6th Prize Rs.50/-
0601 1648 2766 4058 5614 7681 9176
0804 1690 2890 4167 5618 7703 9206
0909 1697 2895 4410 5901 7738 9218
0974 1711 2918 4481 6190 7840 9344
0999 1765 2971 4494 6254 7998 9496
1109 1780 3042 4522 6521 8081 9547
1208 1787 3065 4809 6606 8283 9575
1209 2001 3073 4855 6705 8365 9580
1224 2088 3209 4910 6887 8529 9820
1272 2159 3328 4925 6919 8582 9832
1327 2263 3374 4953 6941 8680
1360 2407 3394 5075 7075 9083
1438 2556 3429 5228 7105 9090
1563 2673 3465 5358 7237 9134
1589 2699 3620 5407 7365 9174

DAY - VISHNU SERIES Dr No:222
1st Prize Rs.50000/- 642378
2nd Prize Rs.7000/- 83500
3rd Prize Rs.3500/-
21452 27624 38511 39459 42472
48532 51819 74253 89757 95312
4th Prize Rs.200/-
2366 2437 2832 3475 5220 5515 5532
5533 6828 7017
5th Prize Rs.100/-
0558 1371 3436 5173 6716 6927 7152
7734 8802 9947
6th Prize Rs.50/-
0088 1661 2991 4815 6059 7144 8778
0158 1739 3012 4996 6143 7147 8882
0203 1763 3040 5021 6180 7227 8909
0244 1905 3195 5056 6275 7313 8996
0430 1970 3459 5334 6339 7349 9224
0529 2022 3662 5369 6524 7353 9259
0585 2072 3669 5411 6594 7394 9296
0702 2370 3877 5444 6772 8304 9492
0728 2450 4031 5455 6793 8407 9743
0752 2522 4038 5501 6819 8417 9778
0886 2599 4088 5584 6827 8433
0908 2694 4147 5652 6858 8521
0982 2884 4218 5826 6883 8573
1613 2906 4367 5870 6959 8664
1653 2907 4639 5971 6963 8709

## SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:19/01/24

SWARNALAXMI SERIES Dr No:222
1st Prize Rs.50000/- 351656
2nd Prize Rs.7000/- 73806
3rd Prize Rs.3500/-
16582 27604 49227 49845 51324
62140 62867 84135 84926 95481
4th Prize Rs.200/-
2607 4055 4210 4285 4492 4719 4746
5252 7046 9984
5th Prize Rs.100/-
1394 1510 1667 3865 4733 4876 5226
5405 8210 9833
6th Prize Rs.50/-
0343 1678 3000 4379 5659 7261 9062
0384 1778 3176 4391 5781 7311 9141
0561 1906 3222 4399 5818 7539 9318
0703 1908 3260 4473 5968 7545 9519
0729 1971 3403 4533 6022 7569 9528
0761 2134 3423 4717 6114 7596 9547
0827 2209 3507 4996 6282 7727 9582
0880 2321 3572 5074 6301 7990 9663
1019 2352 3797 5145 6318 8161 9688
1071 2554 3855 5240 6398 8423 9837
1318 2722 4023 5339 6416 8615
1339 2769 4159 5364 6572 8641
1419 2845 4161 5469 6702 8883
1464 2940 4298 5563 7172 8910
1637 2994 4375 5620 7192 8942

DAY - LION SERIES Dr No:81
1st Prize Rs.50000/- 126137
2nd Prize Rs.7000/- 48453
3rd Prize Rs.3500/-
15785 26236 26868 37696 48708
59361 61352 72897 83857 94292
4th Prize Rs.200/-
0677 1377 1901 2954 3214 3701 3773
3960 4395 8194
5th Prize Rs.100/-
0900 1091 4053 4647 6195 6842 7364
7949 8055 8893
6th Prize Rs.50/-
0062 1315 2616 4222 5593 7659 9170
0082 1319 2846 4225 5927 7676 9241
0096 1359 2962 4253 6019 7678 9433
0145 1371 3067 4420 6121 7721 9488
0341 1374 3119 4436 6194 7839 9602
0398 1400 3132 4464 6413 7850 9632
0422 1409 3165 4511 6511 7930 9752
0451 1555 3226 4562 6529 8085 9856
0473 2003 3393 4789 6819 8129 9932
0869 2046 3521 4824 7158 8447 9998
1050 2140 3562 5001 7259 8505
1156 2353 3643 5045 7266 8767
1158 2503 3682 5127 7298 8804
1215 2511 3704 5153 7612 8835
1257 2516 3744 5192 7655 8867

# 130 స్టాళ్లలో సందడి చేసిన దేశ, విదేశాల సందర్శకులు

## బోయింగ్ 777 విమానం వద్ద రద్దీ

## వింగ్స్ ఇండియా ఏవియేషన్ షోలో ప్రత్యేక ఆకర్షణ ఆ విమానానిదే

**హైదరాబాద్ (బేగంపేట) జనవరి 19, ప్రభాతవార్త :** జుయ్ జుయ్ మంటూ ఆకాశంలో మేఘాలను తాకుతూ వెళ్లే అద్భుతమైన విమానాలు, సరుకు రవాణాచేసే అతిపెద్ద విమానాలు, విభిన్న మైన తరహాలో ఉన్న బిజినెస్ విమానాలు,రంగు రంగుల హెలికాప్టర్లు, రాత్రి సమయంలో వెలుగులు చిమ్ముతూ తొలిసారిగా కనువిందు చేయనున్న డ్రోన్‌లు ఇలా విభిన్న రకాల విమానాల ప్రదర్శనలకు బేగంపేట విమానాశ్రయం వేదికైంది. కేంద్ర పౌర విమానయాన మంత్రత్వ శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న వింగ్స్ ఇండియా 2024 ఏవియేషన్ ప్రదర్శన రెండోరోజు శుక్రవారం వ్యాపారవేత్తలు, వారి కుటుంబాలు,ప్రముఖుల రాకతో సందడిగా మారింది.భారీ విమానాలు, హెలికాప్టర్లు, చార్టెడ్ విమానాలు,చాపర్లు,ఈ ప్రదర్శనలో ప్రత్యేక ఆకర్షణగా మారాయి.వీటితో పాటు మార్క్ జెఫ్రీస్,సారంగ్ బృందాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఏక్రోబాటిక్స్ ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టు కున్నాయి. హెచ్‌ఏఎల్ హెలికాప్టర్లతో సారంగ్ బృందం ఆధ్వర్యంలో చేసిన విన్యాసాలు సందర్శకులను అబ్బుర పర్చాయి.ఈ ప్రాంగణంలో 130 స్టాల్స్‌ఏర్పాటు చేసి విమానాలు, హెలికాప్టర్లు, డ్రోన్ల విడిభాగాలు. విమానాలు, హెలికాప్టర్ల రిపేర్లకు సంబంధించిన పరికరాలు, విమానాలలో ఏర్పాటు చేసే వివిధ రకాలైన సీట్లు ఇక్కడ అందుబాటులో ఉంచారు. స్టాల్స్‌ను వివిధ కంపెనీల ప్రతినిధులు సందర్శించి పరిశీలించారు.

**ప్రదర్శనలో ప్రత్యేక ఆకర్షణగా విమానాలు..**

దేశ విదేశాలకు చెందిన 25కుపైగా విమానాలు, హెలికాప్టర్లు, చార్టెడ్ విమానాలున్నాయి. ముఖ్యంగా బోయింగ్ సంస్థకు చెందిన బోయింగ్ 777 విమానం ప్రత్యేక ఆకర్షణగా నిల్చింది. హెచ్‌ఏఎల్, బోయింగ్, ఎయిర్‌బస్, బెల్, ఎమ్బ్రాస్, పవన్‌హన్స్, బంబరైడర్, ఫ్లైబిగ్ కస్‌టెక్ ఎయిరోస్పేస్, పిలాటస్, బ్లూరే, టెక్స్నమ్, స్కైనెక్స్ సంస్థలు తయారు చేసిన పీసీ 24, పైపర్ ఆర్చర్ పీఏ 28' 181, డైమండ్ ఎయిర్ క్రాఫ్ట్, హిందుస్థాన్ ధృవ్ 228,సివిల్ ధృవ్ అడ్వాన్స్‌డ్ హెలికాప్టర్, ఎయిర్ బస్ 350,900,ఎయిర్ బస్ 321,ఏసీజే ఏ 220,హెచ్ 125,హెచ్ 135,బి737'8, భెల్ 505,సెస్నా సిటాషన్ జెట్,సిక్రోస్కై'76డి హెలికాప్టర్,సెస్నా 182, టెక్నాస్ పి 2010,గ్లోబల్ 6500, డిహెచ్‌సీ6 ట్విన్, ఏటీఆర్ 72'600తదితర రకాలకు చెందిన విమానాలు రెండు రోజుల ప్రదర్శనలో ఉన్నాయి.

**కనువిందు చేస్తున్న విమాన విన్యాసాలు..**

భారత వాయుసేనకు చెందిన సారంగ్ బృందం ఆధ్వర్యంలో హెలికాప్టర్ల ప్రదర్శన, తొలిసారిగా సాయంత్రం సమయంలో డ్రోన్ల ప్రదర్శన కనువిందు చేస్తున్నాయి. వీటితో పాటు యూకే కు చెందిన తేలికపాటి విమానాల ప్రదర్శన కూడా ఎంతగానో ఆకట్టుకుంటుంది. .



**ప్రపంచంలోనే ఏకైక హెలికాప్టర్ల విన్యాసాల బృందం సారంగ్**

భారత వాయుసేనకు చెందిన సారంగ్ బృందం కెప్టెన్ ఎస్.కే.మిశ్రా ఆధ్వర్యంలో హెలికాప్టర్ల విన్యాసాలను ప్రదర్శిస్తున్నారు. ఈ తరహా హెలికాప్టర్ల ప్రదర్శన బృందం ప్రపంచంలోనే ఏకైక బృందంగా గుర్తింపు పొందింది. దీనికి తోడు దేశీయంగా తయారైన ధృవ్ హెలికాప్టర్లతో ఈ ప్రదర్శనలు నిర్వహిస్తున్నారు. ఈ బృందంలో మొత్తం ఐదు మంది ఉండగా వారిలో ముగ్గురు తెలుగు వారు కావడం గమనార్హం.స్క్వాడ్రన్ లీడర్ అవినాష్,వింగ్ కమాండర్ శ్రీధర్, టీ.వి.ఆర్ సింగ్‌లు తెలుగు వారు. గ్రూప్ కెప్టెన్ ఎస్.కె. మిశ్రా, స్క్వాడ్రన్ లీడర్ కరణ్‌లు కూడా ఈ బృందంలో ఉన్నారు.

**నేడు, రేపు సాధారణ సందర్శకులకు అనుమతి**

వింగ్స్ ఇండియా 2024 ఏవియేషన్ షోకు శని, ఆదివారాలు సాధారణ సందర్శకులను అనుమతించనున్నారు. వీరు ఒక్కొక్కరికి రూ 750లు చెల్లించి టికెట్ కొనుగోలు చేయాల్సి ఉంటుంది. బుక్ మై షో యాప్ ద్వారా టికెట్లను కొనుగోలు చేయవచ్చని, 3 సంవత్సరాలలోపు పిల్లలకు మినహా అందరికీ ఒకే ధర చెల్లించాల్సి ఉంటుంది. విమానాల వద్దకు ఎట్టి పరిస్థి తుల్లోనూ అనుమతించరు.

# సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ ప్రసన్న బి వరాలె

## ప్రస్తుతం కర్ణాటక సిజెగా విధులు

**సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సు**

**హైదరాబాద్, జనవరి 19, ప్రభాతవార్త :** సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా కర్నాటక హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రసన్న బాలచంద్ర వరాలెను సుప్రీంకోర్టు కొలీజియం శుక్రవారం సిఫార్సు చేసింది. సర్వోన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ ఆధ్వర్యంలో కొలీజియం సభ్యులు జస్టిస్ సంజీవఖన్నా, జస్టిస్ బిఆర్ గవాయ్, జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ అనిరుద్ధ బోస్‌తో కూడిన కొలీజియం జస్టిస్ ప్రసన్న నియామకానికి ఏకగ్రీవంగా సిఫార్సు చేసింది. సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ ఎస్‌కె కౌల్ పదవీ విరమణ చేయడంతో ఆయన స్థానంలో జస్టిస్ ప్రసన్నను సిఫార్సు చేశారు. జస్టిస్ ప్రసన్న దేశంలోని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తుల సీనియారిటీలో 6 వ స్థానంలో ఉన్నారు. షెడ్యూల్ కులాలకు చెందిన హైకోర్టు న్యాయమూర్తుల్లో కూడా సీనియర్ మోస్ట్ న్యాయమూర్తి...దేశంలో ఉన్న హైకోర్టు ప్రధాన న్యాయమూర్తుల్లో జస్టిస్ ప్రసన్న ఒక్కరే ఎస్సి సామాజిక వర్గానికి చెందిన వారు .అంతేగాక నిబద్ధత, ఉన్నత మైన వృత్తిపర విలువలకు ప్రాధాన్యత ఇవ్వడం తదితర కారణాలతో జస్టిస్ ప్రసన్నను ఎంపిక చేసినట్లు జస్టిస్ చంద్రచూడ్ తెలిపారు. మహారాష్ట్రకు చెందిన జస్టిస్ ప్రసన్న ఎస్సి సామాజిన వర్గానికి చెందిన వారు. 1985 ఆగస్టులో న్యాయవాదిగా ఎన్‌రోల్ అయ్యారు. 2008 జూలై 18 న బొంబై హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2022 అక్టోబర్ 15 న కర్నాటక హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియమితులయ్యారు. అంతకు ముందు 23 ఏళ్ల పాటు న్యాయవాదిగా ప్రాక్టీస్ చేశారు. సివిల్, క్రిమినల్, కార్మిక, రాజ్యాంగ, పరిపాలన చట్టాలను వాదించడంలో దిట్ట. జస్టిస్ ప్రసన్న నియామకానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదిస్తే సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్య 34 కి చేరుకుంటుంది.

**కర్ణాటక సిజెగా జస్టిస్ పిఎస్ దినేష్‌కుమార్**

కర్నాటక హైకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ పిఎస్ దినేష్‌కుమార్‌ను సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సు చేసింది. ప్రస్తుత సిజే జస్టిస్ ప్రసన్న బి వరాలె సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా సిఫార్సు చేయడంతో ఆయన స్థానంలో జస్టిస్ దినేష కుమార్‌ను సిఫార్సు చేశారు. జస్టిస్ దినేష్ కుమార్ 2015 నుంచి కర్నాటన హైకోర్టు న్యాయమూర్తిగా ఉన్నారు. వచ్చే నెల ఫిబ్రవరి 24న పదవీవిరమణ చేయనున్నారు. సుప్రీంకోర్టు సిజే జస్టిస్ డివై చంద్రచూడ్ , జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ బిఆర్ గవాయ్‌తో కూడిన కొలీజియం దినేష్‌కుమార్ నియామకానికి సిఫార్సు చేసింది.

# మూడోసారి కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఖాయం

## పార్టీ ఒబిసి మోర్చా జాతీయ అధ్యక్షుడు, ఎంపి లక్ష్మణ్

**హైదరాబాద్ (ముషీరాబాద్), జనవరి 19, ప్రభాతవార్త:** కేంద్రంలో మూడవసారి బీజేపీ ప్రభుత్వం రావటం ఖాయమని బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే.లక్ష్మణ్ ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం కవాడిగూడలోని శివాజీ చౌక్‌లో ఆయన కమలంపువ్వు గుర్తుతో కూడిన మరోసారి బీజేపీ మోడీ ప్రభుత్వం అంటూ వాల్ రైటింగ్ చేశారు. అనంతరం లక్ష్మణ్ మాట్లాడుతూ వికసిత భారత్ సంకల్పయాత్ర పేరుతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ఇంటింటికి వివరిస్తున్నామని తెలిపారు. కేంద్రంలో మూడవసారి బీజేపీ ప్రభుత్వం వస్తే ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారతదేశం నిలబడుతుందని అన్నారు.

# సమ్మిళిత వృద్ధి లక్ష్యంగా ఓట్ ఆన్ అకౌంట్!

**ఆర్థిక క్రమశిక్షణ, లోటు నిర్వహణకు చర్యలు**

**14.1 శాతంతో 45 లక్షల కోట్లకు పెరిగే వ్యయం**

**10 శాతానికే పరిమితం కానున్న వ్యయ పెరుగుదల**

**మహిళ, పేద, రైతు, యువత, గిరిజన వర్గాలచుట్టూ కేంద్ర బడ్జెట్**

**హైదరాబాద్, జనవరి 18, ప్రభాతవార్త:** వచ్చే 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను కేంద్రం ప్రవేశపెట్టే మధ్యంతర బడ్జెట్ ఐదు కీలక వర్గాల సంక్షేమం చుట్టూ తిరగనుంది. అలాగే ఆర్థిక క్రమశిక్షణతో పాటు, ఆర్థిక లోటును 4.5 శాతానికి తగ్గించే లక్ష్యంతో కేటాయింపులు ఉండనున్నాయి. మొత్తం వ్యయంలో పెరుగుదలను దాదాపు 10 శాతానికి పరిమితం చేసే అవకాశాలు ఉన్నాయి. ఇందుకు అనుగుణంగా జీడీపీలో 5.9 శాతం లక్ష్యం ఉండి ద్రవ్య లోటును తగ్గించే ధ్యేయంతో మౌలిక సదుపాయల వ్యయంపై ప్రత్యేక దృష్టి సారిస్తోంది. ఆర్థిక ఏకీకరణ ఆవశ్యకతలతో స్థిరమైన వృద్ధి అవసరాన్ని సమతుల్యం చేసే లక్ష్యంతో మధ్యంతర బడ్జెట్‌కు రూపకల్పన జరుగుతోంది. మొదటి ముందస్తు అంచనా ప్రకారం దేశ స్థూల దేశీయోత్పత్తి 7.3 శాతం వృద్ధి చెందుతుందని అంచనా.

ఇది గత ఆర్థిక సంవత్సరం 7.2 శాతంగా ఉంది. అలాగే 2023-24 బడ్జెట్ అంచనా కంటే 14.1 శాతం ఖర్చును 45 లక్షల కోట్లకు పెంచింది. ఈ బడ్జెట్‌లో వ్యయ వృద్ధి గత ఆర్థిక సంవత్సరంలో పోలిస్తే 7.5 శాతం పెరుగుదల చోటు చేసుకుంది. ఇదే సమయంలో ఆదాయపు పన్ను, జీఎస్టీ వంటి ప్రత్యక్ష, పరోక్ష పన్నుల్లో గణనీయమైన మార్పులు ఏమీ ఉండవని స్పష్టం చేస్తున్నారు దీనికి సంబంధించి కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ చేస్తున్న కసరత్తు జరుగుతోంది. అలాగే వ్యవసాయ రంగానికి నిధుల కేటాయింపు పెరగనున్నాయి. మూలధన వ్యయానికి సంబంధించిన ఖర్చు పెరిగే అవకాశం ఉంది. ప్రధానంగా మహిళలు, పేదలు, యువత, రైతులు, గిరిజనుల సంక్షేమమే లక్ష్యంగా సమిళత వృద్ధికి దోహదపడే విధంగా ఈ ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌కు రూపకల్పన జరుగుతున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖకు చెందిన సీనియర్ కార్యదర్శి ఒకరు వెల్లడించారు. దీని ప్రకారం సమాజంలోని ఆయా వర్గాల అభ్యున్నతి కోసం ఇప్పటికే ఉన్న పథకాలకు కేటాయింపులు మరింత మెరుగుపడే అవకాశం ఉంది. ఇదే సమయంలో వారి కోసం కొత్త పథకాలను కూడా ప్రవేశపెట్టనుంది. సమాజంలోని ఈ వర్గాల కోసం ఉద్దేశించిన పథకాలకు ఈ మధ్యంతర బడ్జెట్‌లో ప్రధాన్యత ఇచ్చే దిశగా ప్రతిపాదను జరుగుతున్నాయి. యువత ఆకాంక్షలకు అనుగుణంగా విద్య, నైపుణాభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ ఉంటుందని తెలుస్తోంది. సాంఘిక సంక్షేమం, మౌలిక సదుపాయాలు, రక్షణకు సంబంధించిన కీలక ప్రభుత్వ కార్యక్రమాలకు నిధుల కేటాయింపులు పెరుగుతున్నాయి. ఆయుష్మాన్ భారత్, విద్య, ఆరోగ్య సంరక్షణ కార్యక్రమాలకు నిధులు కొనసాగనున్నాయి. ఇదే సమయంలో ప్రైవేట్ పెట్టుబడులను ప్రోత్సహించేందుకు కార్పొరేట్ సంస్థలు కొత్త తయారీ యూనిట్లను నెలకొల్పేందుకు ప్రభుత్వం రాయితీతో కూడిన 15 శాతం ఆదాయపు పన్ను రేటును 2025 మార్చి 31 వరకూ పొడిగించే వీలునట్లు ఆర్థిక శాఖ అధికారవర్గాలు వెల్లడించాయి.



# పీతంపురలో అగ్నిప్రమాదం

## మంటల్లో ఆరుగురు సజీవదహనం

**న్యూఢిల్లీ, జనవరి 19:** దేశరాజధానిలో ఘోర అగ్నిప్రమాదంజరిగింది. ఒక భవనంలో చెలరేగిన మంటల్లో రెండు కుటుంబాలు చిక్కుకున్నాయి. ఆరుగురు సజీవదహనం అయ్యారు. మృతుల్లో నలుగురు మహిళలు ఉన్నారు. ఢిల్లీలోని పీతంపురా ప్రాంతంలో రాత్రివేళల్లో ఈప్రమాదంజరిగినట్లు పోలీసులు తెలిపారు. అనుకోకుండా ఈ భవనంలో మంటలు చెలరేగాయని, దట్టమైన పొగలు కమ్ముకుని రెండు కుటుంబాలుమంటల్లో చిక్కుకుపోయాయయని పోలీసులు తెలిపారు. పొగలతోపాటు అగ్నికీలలు చుట్టుముట్టడంతో ఆరుగురు సజీవదహనం అయానయరని పోలీసులు తెలిపారు. ఇందులో నలుగురు మహిళలు ఉన్నారని అన్నారు. స్థానికుల సమాచారంతో రంగంలోకి దిగిన అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపుచేసేప్రయత్నంచేసారు. భవనంలోకి ప్రవేశించి మృతదేహాలను బయటకు తీసారు. అగ్నిప్రమాదానికి కల కారణాలు ఇంకా తెలియరాలేదు. విద్యుదాఘాతం వల్ల అగ్నిప్రమాదం జరిగి ఉంటుందని పోలీసులు అనుమానిస్తున్నారు. కేసునమోదుచేసి దర్యాప్తుచేస్తున్నారు.

# వ్యవసాయంలో యాంత్రీకరణ ముఖ్యం

## వ్యవసాయ మంత్రి తుమ్మల

**హైదరాబాద్, జనవరి 19, ప్రభాతవార్త :** కూలీల కొరత, వారి ఖర్చు పెరిగిన నేపథ్యంలో వ్యవసాయంలో యాంత్రీకరణ ముఖ్యమని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్నారు. చెన్నై, హైదరాబాద్‌లోని జర్మన్ కాన్సులేట్ జనరల్ మైఖేలా కుచ్లర్, అమిత్‌దేశాయ్‌లు శుక్రవారం మంత్రితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణలో ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమను బలోపేతం చేయడానికి సహకారం, మద్దతు ఇవ్వాలని కోరారు. అంతేకాకుండా వ్యవసాయంలో సాంకేతికతలకు, మార్కెట్ అభివృద్ధి, కోల్డ్ స్టోరేజీలలో మౌలిక సదుపాయాలను అందించాలన్నారు. రైతుల ప్రయోజనాల దృష్ట్యా తెలంగాణలో వ్యవసాయ మార్కెటింగ్‌ను బలోపేతం చేసేందుకు ఇండో జర్మన్ ప్రాజెక్టును అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా విత్తనోత్పత్తిదారులకు శిక్షణ కార్యక్రమాలు, గ్లోబల్ సీడ్ నాలెడ్జ్ సెంటర్ ఏర్పాటు, విత్తన రైతులకు లాభదాయక ధరల కోసం ఎగుమతులను వేగవంతం చేయడంలో సహకారాన్ని ఇవ్వాలన్నారు. వ్యవసాయ ఉత్పత్తులను మార్పి చేసుకునేందుకు ఎగ్జిబిషన్లు, ఫెయిర్లు నిర్వహించడం వంటి వాటిపై చర్చించారు. ఈ సమావేశంలో టర్కీ కాన్సులేట్ జనరల్ మిస్టర్ ఓర్హాన్‌యల్మాన్, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ విద్యార్థులు చదవలేకపోతున్నారు.. లెక్కలు కూడా చేయలేకపోతున్నారు!

## ఎఎస్ఇఆర్-2023 నివేదికలో వెల్లడి

**హైదరాబాద్, జనవరి 18, ప్రభాతవార్త:** తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు చదవలేకపోవడంతోపాటు.. గణితంలోనూ చాలా వెనుకబడి ఉన్నారు. యానువల్ స్టేటస్ ఆఫ్ ఎడ్యుకేషన్ రిపోర్ట్(ఏఎస్ఈఆర్)-2023 నివేదికను కేంద్రం బహిర్గతం చేసింది. దేశంలోని 26 రాష్ట్రాల్లోని 28 జిల్లాల్లో నిర్వహించారు. అందులో 14 నుంచి 18 సంవత్సరాల లోపు ఉన్న 34,745 మంది విద్యార్థుల నుంచి వివరాలను సేకరించారు.సర్వేలో భాగంగా ప్రధాన రాష్ట్రాల్లోని ఒక గ్రామీణ జిల్లాలో సర్వే నిర్వహించారు. అసర్ వార్షిక విద్యా నివేదిక బియాండ్ బేసిక్స్-2023 నివేదికను అధికారులు విడుదల చేశారు. 5 నుంచి 16 సంవత్సరాల విద్యార్థుల చదువు, అభ్యాస స్థితిపై ఈ సర్వే నిర్వహిస్తుండగా.. ఈసారి దేశంలోని గ్రామీణ ప్రాంతాల్లోని 14 నుంచి 18 సంవత్సరాల యువతపై ఈ సర్వే దృష్టి సారించింది. 2017లోనూ ఈ వయస్సు విద్యార్థులపై సర్వే నిర్వహించారు. 2005లో మొదటిసారిగా సర్వే నిర్వహించగా.. ఆ తరువాత 2014 వరకు ప్రతి ఏటా నిర్వహించారు. కానీ 2016 నుంచి ఒక ఏడాది మార్చి మరో ఏడాదిలో సర్వేను నిర్వహిస్తూ వస్తున్నారు.

ప్రస్తుతం దేశంలో కేవలం 5.6 శాతం మంది యువకులు మాత్రమే వృత్తి నైపుణ్య శిక్షణ పొందడం గానీ లేదా ఇతర సంబంధిత కోర్సుల్లో చేరారని అసర్ నివేదిక తెలిపింది. కోవిడ్ మహమ్మారి సమయంలో జీవనోపాధి కోల్పోవడం వల్ల చాలా మంది విద్యార్థులు పాఠశాలకు వెళ్లడం లేదన్నది నిరాధారమైందని నివేదికలో వెల్లడయింది. విద్యా నివేదిక ప్రకారం దేశంలోని 14 నుంచి 18 సంవత్సరాల వారిలో 86.8 శాతం కంటే ఎక్కువ మంది విద్యాసంస్థల్లో చేరుతున్నారు. 11వ , 12వ తరగతులకు చెందిన 55 శాతానికి పైగా విద్యార్థులు హ్యూమానిటీస్ లేదా ఆర్ట్స్ కోర్సులను ఎంచుకుంటున్నట్టు తెలిపింది.

మిగిలిన వారు సైన్స్, కామర్స్ ఎంచుకున్నారని అసర్ నివేదిక పేర్కొంది. సైన్స్ టెక్నాలజీ, ఇంజనీరింగ్ గణితం కోర్సుల్లో యువకుల కంటే యువతులు తక్కువగా చేరుతున్నట్టు తేలింది. 14 ఏళ్ల వయస్సు వారిలో 3.9 శాతం మంది విద్యా సంస్థల్లో చేరడం లేదని..18 అంతకంటే ఎక్కువ వయస్సు వారిలో 32.6 శాతం ఎక్కడ చేరడం లేదని నివేదికలో వెల్లడయింది.

# విద్యుత్ వాహన చార్జింగ్ స్టేషన్ల విస్తరణ

## విద్యుత్ శాఖ మంత్రి భట్టి

**హైదరాబాద్, జనవరి 18, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాంతాలకు విద్యుత్ వాహనాల చార్జింగ్ స్టేషన్లను విస్తరిప చేయాలని విద్యుత్ శాఖ మంత్రి మల్లుభట్టి విక్రమార్క ఆదేశించారు. సచివాలయంలో పునరుత్పాదక ఇంధన వనరుల అభివృద్ధిపై శుక్రవారం మంత్రి సమీక్షించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ పెట్రోల్, డీజిల్ వాహనాలతో పెరుగుతున్న కాలుష్యాన్ని అరికట్టడంతో పాటు, ఇంధన పొదుపుపై దృష్టిసారించాలన్నారు. ఇందుకు అందుబాటులోకి వస్తున్న విద్యుత్ వాహనాలకు చార్జింగ్‌కు ఇబ్బంది లేకుండా అన్ని ప్రాంతాల్లోనూ చార్జింగ్ స్టేషన్లను నెలకొల్పాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. ఇదే సమయంలో భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా విద్యుత్ కొరత రాకుండా ఉండేందుకు సోలార్ ప్రాజెక్టుల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని చెప్పారు. సోలార్, విండ్, హైడ్రోజన్, పంప్డ్ స్టోరేజ్ లాంటి పాలసీలను క్షుణ్ణంగా పరిశీలించి అవసరమైన చర్లఛ తీసుకోవాలని సూచించారు.

అలాగే మున్సిపల్ ప్రాంతాల్లో సేకరించిన చెత్త నుండి బయోగ్యాస్, విద్యుత్ ఉత్పత్తి, భవిష్యత్ కార్యాచరణలపై చర్చించారు. సోలార్ విద్యుత్ ఉత్పత్తి పెంచేందుకు గృహ వినియోగదారులకు అందిస్తున్న రాయితీలపై అవగాహన కల్పించాలన్నారు. ఒక కిలో వాట్ సామర్థ్యం కలిగిన యూనిట్‌కు 18 వేల రూపాయల చొప్పున 3 కిలో వాట్ల వరకూ రాయితీని ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్కో ఎండి జానయ్య తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలు సరఫరా చేసే అంతర్రాష్ట్ర ముఠా అరెస్టు

**హైదరాబాద్ (సరూర్‌నగర్), జనవరి 19, ప్రభాతవార్త:** మాదకద్రవ్యాలను రవాణా చేసే నలుగురితో కూడిన అంతర్ రాష్ట్ర ముఠాను పోలీసులు అరెస్టు చేసి 150.03 గ్రాముల హెరాయిన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటన హైదరాబాద్ నగర శివార్లలోని మీర్‌పేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. రాజస్థాన్ రాష్ట్రం బార్మెర్ జిల్లాకు చెందిన నరే ంద్ర బిష్ణోయ్, ప్రవీణ్ బిష్ణోయ్ అలియాస్ ప్రవీణ్‌కుమార్, హేమారామ్, పక్కరం దేవాసి అలియాస్ ప్రకాశరేలు మాదకద్రవ్యాలకు అలవాటు పడి తర్వాత వాటి ద్వారా సులభంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో వాటిని సేకరించడం అవసరమైన వారికి సరఫరా చేసే పనులు చేయడం ప్రారంభించారు. రాజస్థాన్‌కే చెందిన డ్రగ్ పెడ్లర్ నుండి తక్కువ ధరలకు వాటిని కొనుగోలు చేస్తూ హైదరాబాద్‌కు రహస్యంగా బుట్టల్లో పెట్టి బస్సుల్లో రవాణా చేసి తీసుకువస్తుంటారు. ఈ నేపథ్యంలో విశ్వసనీయ సమాచారం మేరకు మీర్‌పేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని అల్మాస్‌గూడ వర్షిణి ఫంక్షన్ హాల్ సమీపం నుండి వెళ్తున్న నలుగురు నిందితులను ఎల్‌బినగర్ ఎస్ఓటి బృందం మీర్‌పేట్ పోలీసులతో కలిసి అదుపులోకి తీసుకుంది. ఈ మేరకు వారి వద్ద నుండి 150.03 గ్రాముల హెరాయిన్, 32.1 గ్రామాలు హెచ్‌డిఎంఎ, రెండు ద్విచక్ర వాహనాలు, ఆరు మొబైల్ ఫోన్లు, రూ.2,500 నగదును స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వారిని పిఎస్‌కు తరలించి కేసులు నమోదు చేశారు.

# రామోజీ ఫిల్మ్‌సిటీలో క్రేన్‌వైర్లు తెగి ఒకరి మృతి

**హైదరాబాద్ అబ్దుల్లాపూర్‌మెట్, జనవరి 19, ప్రభాతవార్త :** ప్రమాదవశాత్తు క్రేన్ వైర్లు తెగి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం అమెరికా చికాగోలో నివసించే సంజయ్ షా (56) విస్టెక్స్ ఏసియా కంపెనీని నిర్వహిస్తున్నారు. కంపెనీ 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రామోజీ ఫిల్మ్ సిటీలో రెండు రోజులు తమ కంపెనీ వారోత్సవాలను జరుపుకునే సందర్భంలో గురువారం రాత్రి 10.30 ప్రాంతంలో స్టేజీపై ఏర్పాటు చేసిన క్రేన్ వైర్లు ఒక్కసారి తెగిపోవడంతో కంపెనీ సిఇఓ సంజయ్ షా, చైర్మన్ విశ్వనాధరాజ్ దట్లపై వైర్లు పడడంతో ఇద్దరు తీవ్రగాయాల పాలయ్యారు. వెంటనే వారిని స్థానిక ఆసుపత్రికి తీసుకెళ్లి అక్కడినుండి మెరుగైన చికిత్సకోసం నగరంలోని ప్రముఖ ఆసుపత్రికి తరలించారు. చికిత్స జరుగుతున్న సమయంలో సంజయ్‌షా మృతి చెందగా విశ్వనాధరాజ్ దట్ల పరిస్థితి విషమంగా ఉందని తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ఈవ్‌టీజర్లపై షి బృందాల పంజా

## 18 రోజుల్లో 39 మంది అరెస్టు..

## పది మందికి జైలు శిక్ష

**హైదరాబాద్, జనవరి 19, ప్రభాతవార్త :** జంట నగరాలలో మహిళలను, అమ్మాయిలను వేధిస్తున్న ఈవ్ టీజర్ల భరతం పట్టేందుకు షీ బృందాలు కొరడా ఝళిపించడం కొనసాగుతూనే వుంది. ఈ నెలలో ఇప్పటి వరకు గడచిన 18 రోజుల్లో పలుచోట్ల 39 మంది ఈవ్ టీజర్లను షీ బృందాలు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నాయి. నాంపల్లిలో జరుగుతున్న ఎగ్జిబిషన్ ప్రాంతంతో పాటు చార్మినార్, అఫ్జల్‌గంజ్ బస్ స్టాప్, పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగిన పతంగుల పండగ జరిగే చోట, పీపుల్స్ ప్లాజా వద్ద షీ బృందాల పోలీసులు పక్కాగా వ్యవహరిం చి పట్టుకున్నారు.

ఇందులో పది ఘటనల్లో నిందితులకు మూడు రోజుల జైలు శిక్షతో పాటు 250 రూపాయల జరిమానను విధిస్తూ కోర్టు తీర్పు వెలువరించింది. మూడు కేసుల్లో నిందితులకు తీవ్రమైన మందలింపుతో పాటు కుటుంబ స భ్యుల సమక్షంలో కౌన్సిలింగ్ ఇచ్చారు. మిగతా 26 కేసులు కోర్టుల్లో పెండింగ్ లో వున్నాయి.

# రెండు ఘటనలు.. మైనర్లే నేరగాళ్లు

**కొరవడిన పెద్దల అజమాయిషీ**

**దొంగలు, డ్రగ్స్ స్మగ్లర్లుగా మారుతున్న మైనర్ల చిట్టా పెద్దదే**

**హైదరాబాద్, జనవరి 19, ప్రభాతవార్త :** హైదరాబాద్‌లో శుక్రవారం నాడు వెలుగుచూసిన రెండు ఘటనల్లో కొందరు మైనర్ బాలురు నేరగాళ్లుగా మారగా ఇదే సమయ ంలో ఇద్దరు మైనర్లు మరణించారు. ఇందులో ఒక బాలుడు హత్యకు గురికాగా మరో బాలుడు రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మొదటి ఘటనల్లో మైనర్ల మ ధ్య జరిగిన ఘర్షణలో ఒక బాలుడు హత్యకు గురయ్యాడు. రెండవ ఘటనలో ఒక మైనర్ బాలుడు ప్రేమ కారణంగా మరో మైనర్ బాలికను కత్తితో పొడవడంతో పాటు అడ్డువచ్చిన ఆమె సోదరిని కూడా పొడిచాడు. దీని తరువాత ఆ బాలుడు తనను ఎవరైనా ఏమైనా చేస్తారేమోనన్న భయంతో రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ రెండు ఘటనలను పరిశీలిస్తే మైనర్లపై పెద్దల అజమాయిషీ పూర్తిగా కొరవడిందని తేలింది. ఈ ఘటనలే కాదు రాష్ట్ర వ్యాప్తంగా అనేకచోట్ల జరిగిన ఘటనల్లో మైనర్లు నేరగాళ్లుగానూ డ్రగ్స్ స్మగ్లర్లుగానూ మారుతుండడం ఎక్కువవుతుండడం గమనార్హం.

శివార్లలోని నార్సింగిలో గల మదర్సాలో కొందరు మైనర్లు చిన్న విషయమై గొడవపడ్డారు. ఈ సందర్భంగా ఒక మైనర్ బాలుడిని సహచర మైనర్లు దాడిచేసి కొట్టగా ఈ దెబ్బలకు తాళలేని బాలుడు మరణించాడు. రాష్ట్రంలో అనేకచోట్ల మదర్సాలు వుండగా వీటిలో ఈ తరహా ఘటన జరగడం ఇదే తొలిసారి కావడం విశేషం. మదరాస్లలపై సర్కారీ విభాగాల పర్యవేక్షణ వుండదు. వాటి నిర్వాహకులదే అజమాయిషీ వుంటుంది. ఒక వర్గానికి చెందిన పెద్దలు వీటికి పోషకులుగా వుంటారు. ఉర్దూ బాష తో పాటు ఆ వర్గానికి చెందిన సాంప్రదాయాలు, ఆచారాలను పాటించడం వంటివి మదర్సాలలో నేర్పుతుంటారు. దీంతో పాటు ఇక్కడ చదువు పూర్తి చేసుకున్న వారి లో కొందరిని మత పెద్దలకు సహాయకులుగా ఎంపిక చేస్తుంటారు. మదర్సాలలో చిన్న పిల్లల నుంచి యువకుల వరకు అన్ని వయస్సుల వారు వుంటారు. అయితే నార్సింగిలో గల మదర్సాలో చిన్నపాటి విషయానికే మైనర్ల మధ్య ఘర్షణ జరిగి గొడవకు దారితీయడంతో ఒక బాలుడు మరణించాడు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేబట్టారు. మదర్సాలో జరిగిన ఘటనకు అక్కడి నిర్వాహకుల వైఫల్యంగా పోలీసులు చెబుతున్నారు. దీనిపై నిర్వాహకుల తప్పిదంపైనా పోలీసులు విచారణ చేబట్టారు. ఇందులో వారి తప్పిదం వుంటే చర్యలు తీసుకునేందుకు సిద్ధమవుతున్నారు. మైనర్ బాలుడిపై దాడిచేసిన మైనర్లను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఇక విద్యానగర్‌లో జరిగిన రెండవ ఘటనలో ఓ బాలుడు మరో మైనర్ బాలికను ప్రేమ కారణంగా కత్తితో పొడిచాడు. ఈ సందర్భంగా అడ్డువచ్చిన ఆ బాలిక అక్క పైనా దాడిచేశాడు. అనంతరం పారిపోయి సమీపంలోని రైలు పట్టాలపై పడుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రెండవ ఘటనలో బాలుడి కుటుంబ సభ్యుల తప్పిదం వుందని పోలీసులు అంటున్నారు.

**మైనన్ స్మగ్లర్ల చిట్టా చాలా పెద్దదే...**

ఈ విషయం ఇలావుంచితే దొంగలు, డ్రగ్స్ స్మగ్లర్లుగా మారిన మైనర్ల చిట్టా చాలా పెద్దదిగానే వుండడం మరో విశేషం. హైదరాబాద్‌తో పాటు సైబరాబాద్, రాచకొండ పరిధుల్లో గడచిన కొన్నేళ్లలో పట్టుబడ్డ దొంగలు, డ్రగ్స్ స్మగ్లర్లలో పది శాతం వరకు మైనర్లు వున్నారంటే పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. నగరంలోని పలు పోలీ సు స్టేషన్లలో నిత్యం అనేక మంది మైనర్లను వివిధ కేసుల్లో అరెస్టు చేస్తున్న పోలీసులు వారిని జువనైల్ హోంకు తరలిస్తుండడం గమనార్హం. నేరగాళ్లుగా మారిన మైనర్లలో అనేక మంది అత్యాచార కేసుల్లోనూ నిందితులుగా వుండడం విశేషం.

# ఆర్టీసి కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

## మహాలక్ష్మి పథకంపై మంత్రి పొన్నం సమీక్ష

**హైదరాబాద్, జనవరి 19, ప్రభాతవార్త :** ఆర్టీసీ కార్మికులు ఎదుర్కొంటున్న పెండింగ్ సమస్యలను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. రాష్ట్రంలో మహాలక్ష్మి పథకం అమలవుతున్న తీరుపై మంత్రి శుక్రవారం తెలంగాణ సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా ప్రశాంత వాతావరణంలో మహాలక్ష్మి పథకాన్ని అమలు చేస్తున్న ఆర్టీసీ అధికారులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. సంక్రాంతి పర్వదినంలోనూ మహాలక్ష్మి పథకాన్ని అమలు చేసి క్షేమంగా ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చినట్లు కొనియాడారు.

వార్త

అవినీతికి పాల్పడే వారికి చివరకు మిగిలేది ఆవేదన, అవమానాలే.

-సి. సిమ్సన్

# ఆర్థిక విధానాలపై ఏదీ ఆత్మపరిశీలన?

శక్తికి మించిన సహకారం కానీ, సహాయం కానీ చేయడం సమంజసం కాదంటారు. మోయలేని భారం తలకెత్తుకుంటే మొదటికే మోసం వస్తుందనే విషయం అందరికి తెలిసిందే. ఏదో ఒకటి,రెండు సందర్భాల్లో అయితే అర్థం చేసుకోవచ్చు. సమర్థించవచ్చు. కానీ అదేపనిగా ఆర్థిక పరిస్థితి అర్థంచేసుకోకుండా అందినకాడికి అప్పులు తెచ్చి ఖర్చుపెడితే అది వ్యక్తికి కానీ, సంస్థకు కానీ, ప్రభుత్వానికి కానీ ఒకనాటికి చేతులెత్తక తప్పదు. దివాలావైపు అడుగులు వేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఇదేమీకొత్త విషయం కాదు. అందరికి తెలిసిందే. ఎన్నో సంస్థలు ఒకనాడు ఎంతో దేదీప్యమానంగా వెలుగొంది ఆ బాటలో నడిచి పతనావస్థకు చేరుకున్న ఉదాహరణలు కోకొల్లలు. అంతెందుకు మొన్న పొరుగునున్న శ్రీలంక పాలకులు తీసుకున్న ఆలోచనారహిత నిర్ణయాలతో ఆ దేశ పరిస్థితి ఏమైందో ఆ ప్రజలు ఎంతటి ఇబ్బందులకు గురయ్యారో అందరం చూశాం.ఇప్పటికీ ఆదేశం ఆర్థికసంక్షోభం నుంచి కోలుకోలేకపోతున్నది. దేశంలోనూ ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో చేపడుతున్న కార్యక్రమాలు వెచ్చిస్తున్న నిధులు, వస్తున్న ఆదాయం పరిగణనలోకి తీసుకొని లెక్కిస్తే ఆర్థిక నిపుణులే ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.రాబడి కన్నాఖర్చు పెరిగిపోతున్నది. ఆదాయవ్యయాల మధ్య అంతరాయం విపరీతంగా పెరిగిపోతున్నది. దాన్ని పూడ్చేందుకు మితిమీరిన అప్పులు చేస్తున్నారు. ఇష్టానుసారంగా ఖర్చులు పెడుతున్నారు. ఇలా ఎంతకాలం కొనసాగిస్తారు? అప్పుపుట్టని పరిస్థితే వస్తే ఏంచేస్తారు? అందులోనూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జిఎస్టీ విధానంతో రాష్ట్ర ఆదాయాలకు కొంతమేరకు గండిపడింది. తెలంగాణ రాష్ట్రంలో ఆదాయం కొంతమేరకు మెరుగైనా అప్పులు చేయక తప్పని పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఇక ఆంధ్రప్రదేశ్ పరిస్థితి మరింత అధ్వాన్నంగా ఉన్నది. ప్రతి అవసరానికి అప్పుల మీద ఆధారపడాల్సి వస్తున్నది. మనది సంక్షేమ ప్రభుత్వం కనుక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాల్సిందే. అందులో మరో అభిప్రాయానికి తావులేదు. ప్రజాస్వామ్యవాదులు ఎవరూ దీనిని వ్యతిరేకించరు. కానీ ఏమేరకు సహాయ సహకారాలు అందించగలుగుతాం?వస్తున్న ఆదాయాన్ని దృష్టిలో ఉంచుకొని హామీలు ఇవ్వాలి. ఇచ్చిన హామీలు అమలు చేసేందుకు త్రికరణశుద్ధిగా ప్రయత్నం చేయాలి. కానీ ప్రస్తుతం అలాంటి ప్రయత్నాలు కానీ, ఆలోచనలు కానీ చేస్తున్నట్లు కన్పించడంలేదు. తెలంగాణలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం దీనిపై కసరత్తు మొదలుపెట్టింది.తాము ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేసేందుకు నడుం కట్టింది. కానీ ఖజానా పరిస్థితి చూస్తే ఎలా పూర్తి చేయాలి? ఇచ్చిన హామీలన్నీ ఎలా అమలు చేయాలనే ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. గత ప్రభుత్వం తమకు ఖాళీ ఖజానాను అప్పగించడమేకాక లక్షలాది కోట్ల రూపాయల అప్పు మిగిల్చిందని విమర్శలు సంధించారు.తెలంగాణ ఏర్పాటు నుంచి తాము అధికారంలోకి వచ్చేవరకు తొమ్మిదిన్నరయేళ్లలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితికి సంబంధించి గణాంకాలతో కాంగ్రెస్ ప్రభుత్వం గత నెలలో శ్వేతపత్రం విడుదల చేసింది.వాస్తవంగా చూసినా పెరుగుతున్న ఖర్చులతోపోలిస్తే ఆదాయవనరుల్లో పెరుగుదల లేని కారణంగా ద్రవ్యలోటు పెరిగింది. ఆ లోటును పూడ్చడానికి అప్పులబాట పట్టారు.ఈరుణాలు గత పదేళ్లలో యేటా సగటున ఇరవైనాలుగున్నర శాతం పెరిగాయి. రాష్ట్రం మొత్తం అప్పులు అన్నికలిపి ఆరు లక్షల డెబ్బై ఒక్కవేల కోట్లకుపైగా చేరుకున్నది. ఈ అప్పులతో యేటా రుణాలు తిరిగి చెల్లించే భారం 2014-15లో ఆరువేల తొమ్మిదివందల యాభైనాలుగు కోట్లు కాగా 2023-24 నాటికి అది ముప్పైరెండువేల తొమ్మిదివందల ముప్పై తొమ్మిది కోట్లకు చేరింది. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రకటించిన హామీలు పూర్తిచేయడానికి మరెన్ని వేల కోట్ల రూపాయలు అవసరం అవుతుందో లెక్కలపై కసరత్తు చేస్తున్నారు.ఇందుకోసం కొత్తఅప్పులు చేయడమో లేక ఉన్న పథకాల్లో కోత విధించి, కుదించి హామీలను అమలు చేస్తారో వేచిచూడాల్సిందే. ఆంధ్రప్రదేశ్ పరిస్థితి కూడా ఇందుకు భిన్నంగాలేదు. ఎన్నికలు ముంచుకొచ్చేశాయి. మళ్లీ కొత్త పథకాల రూపకల్పనకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఓటర్లను ఆకర్షించేందుకు మరిన్ని పథకాలు ప్రవేశపెట్టడమేకాక ఎన్నికలు జరిగేంతవరకు ఉన్న పథకాలు కొనసాగించేందుకు అవసరమైన నిధుల వేటలో ఆ ప్రభుత్వం ఉన్నది.ఏదిఏమైనా రెండుప్రభుత్వాలు శక్తికి మించిన అప్పులే చేశాయి. ఇప్పటికే వేలాదికోట్ల రూపాయలు వడ్డీరూపంలో చెల్లిస్తున్నారు.అటు ప్రాజెక్టులు ఇటు పేదలకు ఇళ్లనిర్మాణంతోపాటు సంక్షేమ కార్యక్రమాలు, పథకాలు అమలు చేయాలంటే లక్షలాది కోట్లు అవసరం ఉంటుంది. ఆ స్థాయిలో నిధులు సమకూర్చడం ఇప్పటి పరిస్థితుల్లో సాధ్యమయ్యేపనికాదు.అప్పులు తేవడంపన్నులువేయడం తప్పమరో మార్గంలేదు. ఇప్పటికే అప్పులు తేవడంలో పరాకాష్ఠకు చేరుకున్నారు. ఆదాయంపెంచుకునేందుకు మిగిలింది ఇక పన్నులే.ఇప్పటికే పెంచిన పన్నులు ప్రజాజీవితాలను దుర్భరంచేస్తున్నాయి. ధరలు విపరీతంగా పెరిగాయి. ఏ రకంగా చూసినా తెలుగు రాష్ట్రాల్లో ఆర్థిక పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. ఇప్పటికైనా పాలకులు ఆర్థికవిధానాలపై ఆత్మపరిశీలన చేసుకోవాలి. ప్రభుత్వానికి ఆదాయం తెచ్చిపెట్టే ముఖ్యమైన ప్రభుత్వశాఖల్లో సమర్థులు, నిజాయితీపరులైన అధికారులను నియమించి కట్టుదిట్టంచేస్తే రెవెన్యూ రాబడిమరింత పెరిగే అవకాశం ఉందని ఆర్థికనిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. దీంతోపాటు పొదుపుగురించి అన్నిస్థాయిల్లో ఆలోచించాలి.అప్పులు చేయడంకంటే అనవసరపు ఖర్చులుతగ్గించుకొని నిర్మాణాత్మకమైన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలి.

జీవించడం వల్ల గొప్పగా ఏదీ గణనలోకి రాదు. కాని మన అల్పకాలపు జీవితంలో మనం ఏం చేశాం అన్నదే గణనలోకి వస్తుంది.



నెహ్రూ

మీలో మార్పు రావడం అన్నది ఎంత కఠినమైన విషయమో తెలుసుకోండి. అప్పుడు ఇతరుల్ని మార్చడం అన్నది ఎంత కష్టమైనదో తెలుస్తుంది.



జాకబ్ బ్రైట్

# ఉన్న ఉపాధిని ఉరితాడుగా మార్చొద్దు

**తలతాకట్టుపెట్టి అప్పోసొప్పో చేసి పెట్టుబడిపెట్టి ఫలితం పొందలేక రుణ భారంతో కృంగిపోతూ ఇల్లుగడవక,అప్పుపుట్టక దేశంలో ఎన్నికోట్ల కుటుంబాలు హృదయవేదనతో ఆత్మాభిమానం చంపుకొని అవమానాలు భరించి జీవచ్ఛవంలా బతుకువెళ్లదీస్తున్నాయో చెప్పలేం. పాలకులు రైతుల విషయంలో మనస్సు పెట్టి ఆలోచించాలి.ఇతరత్ర ఎంతటి అభివృద్ధి సాధించినా మనిషి జీవనానికి ఆహారం తప్పనిసరి అనే విషయాన్ని విస్మరించరాదు. ఇంతపెద్ద జనాభాకు కావాల్సిన పంటలు రైతుల 'చెమట' పుణ్యమేనని గుర్తుంచుకోవాలి. రైతులు ఆత్మవిశ్వాసం కోల్పోవడం ఏ కోణంలో చూసినా దేశానికి క్షేమంకాదు. వారికున్న ఏకైకఉపాధి వారిపాలిట మృత్యువుగా పరిణమించకుండా చూడాల్సిన బాధ్యత అందరి నాయకులపై ఉంది.**

దామెర్ల సాయిబాబ

విశ్వాసం వ్యక్తికి అద్భుతమైన ఉత్తేజాన్ని ఇస్తుంది. కార్యోన్ముఖున్ని చేస్తుంది.ఎన్ని అపజయాలు ఎదురైనా, మరెన్ని ఎదురుదెబ్బలు తగిలినా విశ్వాసం ఉన్నవ్యక్తి తొణకడు, బెనకడు, బెదరడు ముందుకు సాగిపోతూనే ఉంటాడు. అదే వ్యక్తి విశ్వాసనం సన్నగిల్లితే ఏ చిన్న ఎదురు దెబ్బతగిలినా తట్టుకోలేడు. తనుకుతానుగా సమిధైపోతాడు. అందుకే విశ్వాసం అనేది మానవజీవన పోరాటంలో ఎంతో ముఖ్యమైంది. ఆ విశ్వాసం దెబ్బతినే అన్నంపెట్టే అన్నదాతలే ఆత్మగౌరవం చంపుకోలేక తమను ఆదుకునేవారు మరెవరూ లేరనే నిరాశానిస్పృహలతో తమలోతాము కృంగికృశించి మరో గత్యంతరం లేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఒకరు కాదు, ఇద్దరు కాదు యేటా వేల సంఖ్యలో దేశవ్యాప్తంగా ఆత్మాహుతైపోతున్నారు. విత్తినప్పటి నుంచి విక్రయించేవరకు రైతులకు అన్నీ సమస్యలే, కష్టాలే. రైతు సంక్షేమమే తమ ధ్యేయమని పదేపదే చెప్పుకునే పార్టీలు, నాయకులు అధికారంలోకి రావడంతో వాటిని మరిచిపోవడం ఆనవాయితీ అయిపోయింది. ఎన్నికల ముందు చెప్పున్న మాటలు, చేస్తున్న వాగ్దానాలు పదవిలోకి వచ్చిన తర్వాత పట్టించుకోరనే విషయం రైతులకు కూడా తెలుసు. వేదిక లెక్కి తాము ఇస్తున్నహామీలు అధికారంలోకి వస్తే అందులో కొన్ని సంపూర్ణంగా అమలు చేయలేమనే విషయం కూడా నాయకులకు తెలియంది కాదు. గత ఏడున్నర దశాబ్దాల నుంచి ఈ తంతు జరుగుతూనే ఉంది. తమను ఇలా ఎంతకాలం మోసంచేసినా రైతులు తమలో తాము కుంగిపోవడం తప్ప నోరు విప్పరు. బాధ కలిగినప్పుడు ఏడిస్తే కొంత ఉపశమనం లభిస్తుందంటారు.అందుకే ఎవరైనా మృతిచెందినప్పుడు వారి ఆత్మీయులు ఏడుస్తుంటే ఆపకుండా ఏడ్వనిస్తారు. దీంతో వారికి కొంత బాధ, భారం తగ్గినట్లు భావం కలిగి ఊరట చెందుతారు. అలాగే మరికొన్ని సందర్భాల్లో బాధ, నష్టం కలిగించిన వారిపై ఆగ్రహం కట్టలు తెంచుకుంటుంది. వారిని తిట్టడమోలేక కొట్టడమో లేక వారికి రెట్టింపు నష్టం చేయడంతో కొందరు సంతృప్తి చెందుతారు. అలాంటి ప్రతీకార చర్యలు తీసుకోలేనివారు నిస్సహాయక స్థితిలోఉన్నప్పుడు మళ్లీ రోదనే శరణ్యం. ఈ ఏడుపుల ద్వారా తాత్కాలిక ఉపశమనం పొందినా సమస్య పరిష్కారం మాత్రం కనుచూపుమేరలో కన్పించని పరిస్థితి నెలకొంటే ఆత్మహత్యలవైపు మొగ్గుచూపుతుంటారు. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశవ్యాప్తంగా రైతుల పరిస్థితి అలాగే ఉంది. ప్రకృతి పెట్టే ఇక్కట్లు కొన్నిఅయితే తోటి మానవుడు పెడుతున్న బాధలు మరికొన్ని. ప్రకృతి సిద్ధంగా వస్తున్న ఇబ్బందులు ఎదుర్కొనేందుకు కొంతవరకు మానసికంగా సిద్ధపడుతున్నారు. అందులో భాగంగానే తుఫాను, వరదలు బీభత్సాలు కరవు, కాటకాలతో వచ్చే బాధలను కొంతవరకైనా మోయగలుగుతున్నారు.కానీ తమకు సేవ చేస్తామంటూ, తమ సేవకులమంటూ తోటి మనుషులు చేస్తున్న దగాను భరించలేకపోతున్నారు. అలాగని వారిని ఎదిరించి నిలదీయలేకపోతున్నారు. నకిలీ, నాసిరకం విత్తనాలతో మోసపోయి పెట్టిన పెట్టుబడి సర్వం కోల్పోయినప్పుడు ఆగ్రహావేశాలు ఆపుకోలేక బాధ్యులైన వారిని నిలదీస్తే దాడి చేయడానికి వచ్చారని కేసులు పెట్టి పోలీసులకు పట్టిస్తారనే భయంతో ఏమీ చేయలేని నిస్సహాయక స్థితిలో మౌనవేదనకు గురవుతున్నారు. రైతులను ఇలా నకిలీ,నాసిరకం విత్తనాలతో పూర్తిగా ముంచిన దళారులను పాలకులు చేతలతో కట్టడి చేయలేకపోతున్నారు.ఇక అమ్ముకోవడానికి మార్కెట్‌కు తీసుకుపోతే దళారులు ఒక రింగ్‌గా ఏర్పడి ధరలను నియంత్రిస్తున్నారు. మొన్న ఖమ్మం మార్కెట్లో మిర్చిధర క్వింటాలుకు ఇరవైమూడు వేల రూపాయల వరకు ఉన్నా పది, పదిహేను మంది రైతుల వద్ద ఆ ధరకు కొని మిగిలినవి అన్నీ పద్నాలుగు నుంచి పదిహేడు వేలకు తగ్గించారు.

ఒక్క మాట

అందుకు ఏవో కారణాలు చెప్తారు. రైతులు మోసపోకుండా కాపాడాల్సిన అధికారగణం అక్కడ మౌనప్రేక్షకులుగా ఉండిపోయారు. వ్యవసాయశాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు విషయం తెలుసుకొని అక్కడికి వచ్చి రైతులను దగా చేస్తే తాట తీస్తామని హెచ్చరించి మరీ వెళ్లారు. కానీ ఆయన వెళ్లిన తర్వాత అదేపరిస్థితి.అక్కడే కాదు మార్కెట్ మాయాజాలంలో తరుగు అని,కమిషన్‌లు అని రకరకాలుగా రైతుల దోపిడీకి గురవుతున్నా నిర్దిష్ట చర్యలు లేవనే చెప్పొచ్చు. కొన్ని సందర్భాల్లో కోసిన కూళ్లు, రవాణా ఖర్చులు కూడా రాని పరిస్థితులు ఎదురై, కళ్లముందు జరుగుతున్న దోపిడీ, అన్యాయాన్ని నిలదీసే క్రమంలో ఆగ్రహావేశాలు అదుపుతప్పి అన్నదాతలు రోడ్డెక్కితే బేడీలువేసి జైళ్లకు పంపేసందర్భాలు కూడా ఉన్నాయి. ఇక గ్రామీణ ఉపాధిహామీ పథకం ఏ మేరకు ఉపయోగపడిందో ఏమోకానీ వ్యవసాయాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టింది. కూలీల కొరత గతంలో ఎన్నడూ లేనంతగా తీవ్రరూపం దాల్చింది.ఇటీవల కాలంలో కోతులు, పందుల బెడద తీవ్రమైంది. వేలాది ఎకరాల్లోని పంటలు ధ్వంసం అయిపోతున్నాయి. రైతులకు ఏమిచేయాలో దిక్కుతోచడం లేదు. ఇలా ఒకటేమిటి అన్నికోణాల నుంచి రైతులకు అన్నిరకాల బాధలు ఎక్కువ కావడంతో రైతులు తమలో తాము కుమిలిపోతున్నారు. చివరకు ఆనాటి పెద్దలు చెప్పిన ఏడుపులు కూడా వారికి ఉపశమనం కలిగించలేకపోతున్నాయి. ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.దేశవ్యాప్తంగా జాతీయనేర రికార్డుల ప్రకారం 1995 నుంచి 2016 వరకు మూడు లక్షల ముప్పైమూడువేలకుపైగా అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకున్నారు. 2019లో 10వేల280 మందికిపైగా బలవన్మరణాలకు పాల్పడ్డారు. ఇవి కేవలం ప్రభుత్వ లెక్కలే.అనధికారికంగా చూస్తే మరెన్నో ఉన్నాయి.ఇక ప్రభుత్వపరంగా ఏమీ చేయడంలేదని చెప్పడంలేదు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల సంక్షేమం కోసం ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నారు. కానీ అవిఆశించిన మేరకు రైతులకు మేలు చేకూర్చలేకపోతున్నాయి. కొన్నిసందర్భాల్లో చెప్పేమాటలకు, చేతలకు పొంతన లేకుండాపోతున్నది. కేంద్ర ప్రభుత్వం ఆ మధ్య మూడు వ్యవసాయ చట్టాలను తీసుకు వచ్చింది. రైతుల్లో అనుమానాలు పొడచూపాయి. కొత్త చట్టాల వల్ల రైతుల ప్రాధాన్యత తగ్గిదళారుల ప్రాముఖ్యత పెరుగుతుందనేది వారివాదన.ఇది కేవలం కార్పొరేట్ సంస్థలకు అప్పచెప్పేందుకే ఒక వ్యూహంప్రకారం ఈ సంస్కరణలు తీసుకు వచ్చారని వారి ఆరోపణలు.అందుకే ఈ మూడు చట్టాలను రద్దు చేయమని కోరుతూ దాదాపు రెండులక్షల మందికిపైగా రైతులు యేడాదికిపైగా దేశరాజధాని ఢిల్లీకి మూడువైపులుగా నిరసనలు కొనసాగించారు. దేశవ్యాప్తంగా రైతులేకాక ఇతర సంఘటిత రంగాలు వారికి మద్దతు ప్రకటించాయి. ఈ నిరసనల్లో వందలాది మంది మరణించారు.ఒక దశలో నిరాశ చెందిన ఒక రైతు తనచావుతోనైనా పరిస్థితి మారు తుందనే ఆశతో ప్రాణాలు విడుస్తున్నట్లు ఒక లేఖరాసిపెట్టి ఉరివేసుకున్నాడు.ఇటీవల కాలంలో రైతులు అన్నిరోజులు అంత పట్టుదలగా ఉద్యమం చేయలేదనే చెప్పొచ్చు. బ్రిటీష్ పాలకుల చర్యలకు నిరసనగా 18వ శతాబ్దంలో మొట్టమొదటి సారిగా రైతు ఉద్యమించాడు. ఆనాడు బ్రిటీష్ ప్రభుత్వం మూడు చట్టాలు తీసుకువచ్చింది. ఆ చట్టాలకు వ్యతిరేకంగా 1907లో 'ఫంగ్ది సంబల్ జట్టా' పేరుతో పెద్ద ఉద్యమం జరిగింది. తలపాగ సిక్కుల ఆత్మగౌరవానికి గుర్తు. దానిని భద్రంగా కాపాడుకో వాలని నినాదంగా సాగిన ఆ ఉద్యమం బ్రిటీష్ ప్రభుత్వం చట్టాలను రద్దు చేసేవరకు చల్లారలేదు. ఆ తర్వాత 1930 ప్రాంతంలో కరెంటు, నీటి బిల్లులు మాఫీచేయాలని తదితర 35డిమాండ్లతో ఢిల్లీని చుట్టుముట్టిన రైతుల ఉద్యమానికి తలొగ్గిన ఆనాటి బ్రిటీష్ ప్రభుత్వం అధికశాతం డిమాండ్లను అంగీకరించింది. ఎట్టకేలకు మొన్న కేంద్ర ప్రభుత్వం కూడా తమ చట్టాలను రద్దు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇక ఐదేళ్లలో రైతుల ఆదాయాన్ని రెట్టింపుచేస్తామని కేంద్ర పెద్దలు ఇచ్చిన హామీలు కాగితాలకే పరిమితమైపోయాయి.ఆదాయం రెట్టింపు సంగతిదేవుడెరుగు పెట్టుబడి మాత్రం మూడునాల్గింతలు పెరిగిపోయింది. ఏదిఏమైనా తలతాకట్టుపెట్టి అప్పోసొప్పోచేసి పెట్టుబడిపెట్టి ఫలితం పొందలేక రుణభారంతో కృంగిపోతూ ఇల్లుగడవక, అప్పుపుట్టక దేశంలో ఎన్ని కోట్ల కుటుంబాలు హృదయవేదనతో ఆత్మాభిమానం చంపుకొని అవమానాలు భరించి జీవచ్ఛవంలా బతుకువెళ్లదీస్తున్నాయో చెప్పలేం. పాలకులు రైతుల విషయంలో మనస్సు పెట్టి ఆలోచించాలి. ఇతరత్ర ఎంతటి అభివృద్ధి సాధించినా మనిషి జీవనానికి ఆహారం తప్పనిసరిఅనే విషయాన్ని విస్మరించరాదు. ఇంతపెద్ద జనాభాకు కావాల్సిన పంటలు రైతుల 'చెమట' పుణ్యమేనని గుర్తుంచుకోవాలి. రైతులు ఆత్మవిశ్వాసం కోల్పోవడం ఏ కోణంలో చూసినా దేశానికి క్షేమంకాదు. వారికున్న ఏకైక ఉపాధి వారిపాలిట మృత్యువుగా పరిణమించకుండా చూడాల్సిన బాధ్యత అందరి నాయకులపై ఉంది.

# ఇంధన పొదుపుపై అవగాహన అవసరం

రామ కిష్టయ్య సంగనభట్ల

మండించినప్పుడు శక్తిని ఉత్పత్తి చేసే పదార్థాన్ని ఇంధనం అంటారు. ఇంధనం వాడకం నిత్యకృత్యం. వాహనాలు నడవడానికి విద్యుత్ ఉత్పత్తి చేయడానికి, వంట చేయడానికి ఇలా ఇంధనం ఎన్నో రకాలుగా ఉపయోగపడుతున్నది. ఇష్టారాజ్యంగా ఇబ్బడిముబ్బడిగా ఇంధన వనరుల వినియోగం భవిష్యత్ అవసరాలను ప్రశ్నార్థకంగా మారుస్తున్నది. ఈ నేపథ్యంలో ఇంధన వనరుల రక్షణ అనివార్యంగా ప్రతిఒక్కరి బాధ్యతగామారింది.అవసరాలకు మించి వినియోగంచేస్తూ, పొదుపుపై అదుపులేకుంటే భవిష్యత్తు అంధకారమే. అందుకే సంప్రదాయేతర ఇంధన వినియోగం ప్రత్యామ్నాయ మార్గంగా చేసుకోవాల్సిన సమయం ఆసన్నమైంది.శక్తిరహితంగా ఏపనీ సాధ్యం కాదు. అందుకు తగిన సాధనం ఇంధనమే. ఇంధనంలేకుండా ఒక్కక్షణం కూడా గడవదంటే అతిశయోక్తికాదు. నీరు,పెట్రోల్, డీజిల్,బొగ్గు, విద్యుత్, కట్టెపుల్లలు సహాఎన్నో రకాల ఘన, ద్రవ, వాయు ఇంధనాలు, యురేనియం, థోరియం వంటి అణురసాయన ఇంధనాలు మనకు నిత్యజీవితంలో ఇంధనాలుగా ఉపయోగపడుతున్నాయి. అలాంటి ఇంధనాలే లేకపోతే ముందు ముందు ఇబ్బందికర పరిస్థితులు నెలకొంటాయి. ఇబ్బడి ముబ్బడి ఇంధన వనరుల వినియోగం భవిష్య అవసరాలను ప్రశ్నార్థకం చేస్తోంది. ఈనేపథ్యంలో ఇంధన వనరుల రక్షణ ప్రతి ఒక్కరిబాధ్యతగా మారింది. జనాభా రోజురోజుకూ భారీగా అడ్డూ అదుపు లేకుండాపెరుగుతున్నది. జనాభా పెరుగుదలతోపాటే పెట్రోలు, డీజిల్, గ్యాస్ విద్యుత్ వంటి ఇంధన వనరుల వినియోగం విపరీతంగా పెరుగుతోంది. రానురాను ఇంధనాలు సరిపోవని క్లిష్టతర పరిస్థితులు రాబోతున్నాయి. ఒక రకంగా దేశ ఆర్థిక పరిస్థితులను ప్రభావితం చేసే పారిశ్రామిక రంగ ప్రగతిని నిర్దేశించేవే ఇంధన వన రులు. అందుకే అభివృద్ధి చెందుతున్న దేశంగా మనదేశంలో ఇంధన వనరుల వినియోగం ఇటీవల కాలంలో విపరీతంగా పెరిగింది.ఫలితంగా సంప్రదాయ ఇంధనవనరులు హరించుకుపోతున్నాయి. ఇలాంటి ఇంధన వనరులను రక్షించడమే నేడు ప్రధాన కర్తవ్యంగా మారింది. సాంప్రదాయ ఇంధన వనరులను విపరీతంగా వినియోగిస్తే ప్రమాదం తప్పదు. ప్రస్తు తం మన చేస్తున్న వృథా, భవిష్యత్తు తరాలకుఅంధకారాన్ని మిగులుస్తుంది.దీనికి మనమే బాధ్యత వహించాలి. అందు కోసం సాంప్రదాయేతర ఇంధన వనరులైన సౌర, పవన, టైడల్ విద్యుత్ వనరులపై ఆధారపడాలి. పెట్రోల్, డీజిల్ గ్యాస్‌లకు బదులుగా బయో ఇంధన వనరులను, బయోడీ జిల్, బయోగ్యాస్ వంటి ఇంధన వనరులపై ఆధారపడడం వల్ల భవిష్యత్తు తరాలకు మేలు చేసినవారం అవుతామని ఇకనైనా గ్రహించాలి.పునరుత్పాదక ఇంధన పథకాలకు కేంద్ర ప్రభుత్వం ఇటీవల కాలంలో విశేష కృషి చేస్తున్నది. స్వచ్ఛమైన శిలాజ ఇంధనాలను, పర్యావరణహితమైన ఇంధనాలను తగిన పరిమాణంలో అందుబాటు యోగ్యంగా ఉండేలా చూడటానికి ప్రాధాన్యం ఇస్తున్నది. దేశంలో సులభతర వాణిజ్య నిర్వహణకు ఎంతో చేయూత అందిస్తున్నది. స్వదేశీ, విదేశీ పెట్టుబడిదారులకు సదుపాయంగా ఉండేలా అన్ని మంత్రిత్వశాఖల్లో ప్రాజెక్టు అభివృద్ధి విభాగాలను విదేశీ ప్రత్యక్ష పెట్టు బడుల విభాగాలను ఏర్పాటు చేసింది. ఇంధన పేదరికాన్ని అంతం చేసే దిశగా, స్వచ్ఛమైన శిలాజ ఇంధనాలను, పర్యావరణ హితమైన ఇంధనాలను తగిన పరిమాణంలో అందుబాటులో ఉంచుకోవడానికి మార్గనిర్దేశనం చేస్తున్నది. అన్ని ఇంధన వ్యవస్థల్లో డిజిటల్ సృజనాత్మక పరిజ్ఞానాన్ని ప్రోత్సహిస్తుంది.

# ప్రజావాక్కు



## సెకండరీ గ్రేడ్ టీచర్లకు పదోన్నతులేవి?

రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, మండల పరిషత్తు ఎయిడెడ్ పాఠశాలలో పనిచేస్తున్న లక్షలాది సెకండరీ గ్రేడ్ టీచర్లు అనేకసంవత్సరాలుగా పలుసమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారు. ప్రమోషన్లు లేక సెకండరీ గ్రేడ్ టీచర్లు అదేగ్రేడ్‌లో పదవి విరమణ పొందుతున్నారు. ప్రతి పిఆర్‌సిలో కూడా వేతనస్థిరీకరణలో భారీవ్యత్యాసం వల్ల తీవ్రమైన నష్టం జరుగుతున్నది. ఎన్నికల విధులు, జనాభా లెక్కల విధులు నిర్వహించినా ప్రభుత్వం నుండి వచ్చే రెమ్యునరేషన్ తక్కువ, ప్రాథమిక స్థాయిలో చిన్న పిల్లలతో అక్షరాలు రాయించి, వల్లె వెయించి గొంతుపోయేలా అరచి రోగాలబారినపడుతున్నారు. ఏ టీచర్‌కి అయినా పదోన్నతి గుర్తింపు ఇస్తుంది. టెట్‌అనే నిబంధన పెట్టడం వల్ల వీరికిపదోన్నతి రావడంలేదు. టెట్ మాత్రమే అడ్డుగా మారింది.కొత్త ప్రభుత్వం తక్షణమేస్పందించి పరీక్ష లేకుండా నేరుగా అర్హతలున్న వారికి పదోన్నతులు కల్పించాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

## ఆరు గ్యారంటీలు

ఢిల్లీ నుంచి పెద్ద మొత్తంలో నిధులను తెప్పించి తెలంగాణను ఆర్థికంగా ఆదుకోవలసిన బాధ్యతరాష్ట్రానికి చెందిన బిజెపి నాయకులపై ఉంది. కాని వారు ఆ పని చేయడం లేదు.ఆరుగ్యారంటీల అమలుకు కావలసిన నిధులను కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కడి నుండి తెస్తుందని ప్రశ్నిస్తున్నారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని అదే పనిగా విమర్శిస్తున్నారు.వీరితీరు గర్హనీయం.ప్రజలకు ఉపయోగపడే పనులు ఎవరుచేస్తున్నా సమర్థించాలి.చేతనైన సాయం చేయాలి.

-ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

## ఇదంతా భక్తేనా?

ఉమ్మడి ఈ మధ్యకాలంలో దేవుళ్లు, ఆలయాల వంటి విషయాలలో రాజకీయ నాయకుల పెత్తనం ఎక్కువగా కనిపిస్తోంది. వాళ్లు లేకుండా ఏదీ జరగడం లేదు. దేవుడికి సంబంధించిన కార్యక్రమాలన్ని వాళ్ల చేతుల మీదుగానే జరుగుతున్నాయి. అర్చక స్వాములు, స్వామిజీలు, ఆధ్యాత్మికవేత్తలు చేయవలసిన పనులను కూడా రాజకీయ నాయకులే చేస్తున్నారు. అయితే దైవకార్యాల్లో రాజకీయనాయకులు జోక్యం చేసుకోవటమన్నది అంత మంచిదికాదు. ఎవరు చేసే పనులు వారే చేయాలి.

-మిథునం, హైదరాబాద్

## అప్పుల సవాల్

తినడానికి తిండి లేదు గాని మీసాలకు సెంటు అన్న చందంగా ఉండేది గత ప్రభుత్వం తీరు. నిబంధనలకు తిలోదకాలిచ్చి ఆదాయానికి మించి ఖర్చులు పెట్టి అప్పులు తెచ్చి ప్రజల తలపై మోయలేనంత బరువు పెట్టింది. ప్రభుత్వం ఖజానా ఖాళీచేసి కొత్తగాఏర్పడిన తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ మెడలో మోయలేని అప్పులమాల వేసింది. అప్పులఊబి నుండి బయటపడే మార్గాలు అన్వేషించాలి. ప్రభుత్వ యంత్రాంగాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థిక క్రమశిక్షణ పాటించాలి. అప్పుడే ఆరు గ్యారంటీలకు గ్యారంటీ ఉంటుంది. సంక్షేమ పథకాలు అర్హత ఉన్నవాళ్లే లబ్ధి పొందాలి. గతంలో ప్రభుత్వం చేసిన తప్పులు చేయకుండా నిర్దిష్ట నిర్మాణాత్మక ప్రణాళికతో ఆచితూచి అడుగులు వేస్తూ సుపరిపాలన సాగించాల్సిన బాధ్యత కొత్త ప్రభుత్వంపై ఉంది. ప్రతిపక్షాలు వేలెత్తి చూపే అవకాశం ఇవ్వకుండా అన్ని కోణాల్లో రాష్ట్ర అభివృద్ధి సాధించినప్పుడే తీసుకున్న బాధ్యతకు న్యాయం చేకూర్చినవారవుతారు.

-పూసాల సత్యనారాయణ, హైదరాబాద

## అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ఠ

ప్రపంచంలో ఏ జాతీయ,అంతర్జాతీయ రాజకీయ నాయకునికి, ఏ దేవునికి లేనన్ని లక్షలాది నిలువెత్తు శిలావిగ్రహాలు బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌వి దేశ, విదేశాల్లో ప్రతిష్ఠించారు. లక్షలాది సంఘాలు ఆయన పేరుతో వెలిశాయి. కొంత మంది సంఘసంస్కర్తలు మేధావులు బహుముఖ ప్రజ్ఞాశాలి విలువలు తదుపరి ప్రజలకు, పాలకులకు తెలిసి రావాలి. అంబేద్కర్ గారికి ప్రజాదరణ ప్రబలంగా ఉన్నదని చెప్పడానికి మనదేశంలో ఉన్న ఆయన విగ్రహాలే తార్కాణం. ఇప్పటికి అంబేద్కర్ విగ్రహం మీద దాడులు జరుగుతూనే ఉన్నాయి.

-పి. సిద్ధార్థ, విశాఖజిల్లా

## గ్రంథాలయాలపై దృష్టి పెట్టండి

రాష్ట్రంలో ఉన్న పలు జిల్లా కేంద్ర, శాఖా గ్రంథాలయాల పరిస్థితి పాఠకుల్లో గుబులు పుట్టిస్తోంది. శిథిలావస్థలో కొన్ని గ్రంథాలయాలు ఉన్నాయి. బోర్డు సీలింగ్ ఊడటంతో పాఠకులు భయాందోళనలకు గురవుతున్నారు. మరుగుదొడ్లు నిర్మించాలి. పోటీ పరీక్షలకు ఉపయోగపడే న్యూ సిలబస్ పుస్తకాలు అందుబాటులో ఉండేలా, సరిపడే సిబ్బంది ఉండేలా ప్రభుత్వ అధికారులు స్పందించి గ్రంథాలయాల అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలి.

-తూలుగు రమణారావు, అక్కరాపల్లి

# అంగన్‌వాడీల సమ్మెపై ఎస్మా ప్రయోగమా?

చిమ్మె.జాన్ బర్నబాస్

గత నలభై రోజుల నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అంగన్‌వాడీ కార్యకర్తల, సహాయకుల సమ్మె కొనసాగుతోంది. ప్రస్తుత పరిస్థితుల్లో ఇప్పుడు ఇస్తున్న జీతాలు తమకు సరిపోవడం లేదనీ, తమకు పనికి తగిన వేతనం చెల్లించాలనీ, కనీస వేతనం రూ. 26వేలు చెల్లించాలని అంగన్‌వాడీ టీచర్లు అన్ని జిల్లాల కేంద్రాల్లో,రాష్ట్ర రాజధాని ప్రాంతంలో శిబిరాలు వేసుకొని ధర్నాలు కొనసాగిస్తున్నారు. అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం వారి డిమాండ్ల పరిష్కారానికి మొగ్గుచూపకపోగా, వారి పట్ల క్రూరంగా వ్యవహరిస్తూ వారిపై 'ఎస్మా'ను ప్రయోగిస్తున్నట్లు జి.ఒ.నెం.2, 06.01.2024ను ప్రకటించింది. ఈ జి.ఓ పట్ల అంగనవాడీ కార్యకర్తల, సహాయకుల సంఘాలు ఏమాత్రం బెదరకుండా ప్రభుత్వానికి వ్యతిరేకంగా మరింత నిరసనను తెలియస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం ప్రకారం తెలంగాణ ప్రభుత్వం ఇచ్చే జీతం కన్నా రూ.1000 అదనంగా ఇస్తానని చెప్పినట్లు అంగన్ వాడీ సంఘాలు గుర్తు చేస్తున్నప్పటికినీ, ఇంతవరకూ రాష్ట్ర ప్రభుత్వ వైఖరిలో ఏ మాత్రం మార్పులేదు.ఈప్రభుత్వం అంగన్‌వాడీలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాయి. అంతేకాకుండా గతంలో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును కూడా ఈ సంఘాలు ఉటంకిస్తున్నాయి. 2022 సంవత్సరం ఏప్రిల్‌నెలలో భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు, అంగన్‌వాడీ కార్యకర్తలను ఉద్యోగులుగా పరిగణిస్తూ గ్రాట్యుటీ చెల్లింపు చట్టం 1972 ప్రకారం అర్హులని పేర్కొంది. సర్వీసులో ఉన్నప్పుడు మరణించిన కార్మికుల కుటుంబ సభ్యులకు కూడా అంగన్‌వాడీ సిబ్బంది 'ఉపాధి'ని కోరుకుంటున్నారు. వారికి ఆరోగ్యబీమా వర్తింప చేయాలని కోరుతున్నారు. పిల్లలు, గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులకు పౌష్టికాహారాన్ని అందించడానికి 'సమీకృత శిశు అభివృద్ధి సేవల సంస్థ' కింద సంక్షేమ కార్యక్రమం, వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ కోసం బడ్జెట్, రేషన్ మొత్తాన్ని కూడా పెంచాలని అంగన్‌వాడీ సంఘాలు కోరుతున్నాయి. అంగన్‌వాడీలకిచ్చే వంటగ్యాస్ ఖర్చును ప్రభుత్వమే భరించాలని,అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులకు ఏకరూప దుస్తులు ఇవ్వాలని కూడా కోరుతున్నారు. చాలా అంగన్ వాడీ కేంద్రాలకు ప్రభుత్వ భవనాలు లేవు. కొన్ని నిర్మాణంలో ఉన్నాయి. వాటన్నింటినీ వెంటనే పూర్తి చేసి, మౌలిక వసతులు కల్పించాలని అంగన్‌వాడీ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. అంగన్‌వాడీలపై 'ఎస్మా' చట్టాన్ని ప్రయోగించడం పిచ్చుకపై బ్రహ్మాస్త్రం ప్రయోగించినట్లయింది. వారి డిమాండ్లను పరిష్కరించే దిశగా ప్రభుత్వం ఆలోచించకుండా ఉద్యమకారులను అణచివేయడానికి 'అత్యవసర సేవల నిర్వహణ చట్టం -ఎస్మా'ను తీసుకొని వచ్చింది.అంటే అంగన్‌వాడీలను ఈ ప్రభుత్వం అత్యవసర సర్వీసులుగా భావిస్తున్నదని అర్థంచేసుకోవాలి. ప్రజల దైనందిన జీవితా



నికి అత్యవసరమని ప్రభుత్వం భావించే ఏ సేవ అయినా అత్యవసర సేవగా భావించి ఆయా సేవలకు సంబంధించి ఎస్మా వర్తిస్తుందని ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేయవచ్చు. ప్రధానంగా నీటి సరఫరా, ఆస్పత్రులు,పారిశుధ్యం,రవాణా, తంతి తపాలతోపాటు పెట్రోలు, బొగ్గు, విద్యుత్, ఉక్కు, ఎరువులు వంటి వనరుల ఉత్పత్తి,రవాణా పంపిణీ సేవలన్నింటికీ దీనిని వర్తింపచేయవచ్చు.బ్యాంకింగ్,ఆహార ధాన్యాలు, ఆహార పదార్థాల పంపిణీ వంటి వాటన్నింటికీ దీనిని వర్తింపచేయవచ్చు.2013 జాతీయ ఆహారభద్రతా చట్టంలోని సెక్షన్ 39కింద గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అనుబంధ పౌష్టికాహారం సంవత్సరంలో 300రోజులపాటు అంగన్‌వాడీ సెంటర్ల ద్వారా అందించాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని తెలిపింది. ఆ విభాగంలో పని చేస్తున్నారు కనుక అంగన్ వాడీలు, అత్యవసర సర్వీసుల కిందకు వస్తారని పేర్కొంది. ఎస్మా చట్టం ప్రకారం సమ్మెను నిషేధిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. ఈ ఆదేశాలను ఉల్లంఘిస్తూ సమ్మె చేసేవారిని ఉద్యోగాల నుంచి తొలగించే అధికారం ప్రభుత్వానికి ఉంటుంది. సమ్మెలో ఉన్నవారిపై ప్రాసిక్యూషన్‌కు అవకాశం ఉంటుంది. సమ్మె చేసిన వారికి, సమ్మెకు సహకరించిన వారికి జైలు శిక్ష ఉంటుంది.ఇటువంటి కఠిన నిబంధనలున్న చట్టాన్ని మహిళలపై ప్రయోగించడం విచారకరం. అంతేకాకుండా సమ్మె చేసిన కాలానికి అంగన్‌వాడీ కార్యకర్తల, సహాయకారుల వేతనంలో కోత విధించింది ఈ ప్రభుత్వం. నవంబర్ 21 నుండి డిసెంబరు 21 వరకు ఒక క్యాలెంటర్ నెలగా పరిగణిస్తారు.దాని ప్రకారం అంగన్‌వాడీలకు వేతనాలు చెల్లింపులుంటాయి.అంగన్‌వాడీలు నవంబర్ 21 నుండి డిసెంబర్ 21 వరకు విధులు నిర్వహించారు. డిసెంబరు 12 నుండి సమ్మెలో పాల్గొంటున్నారు. కాబట్టి దాదాపుగా ఒక్కొక్క అంగన్‌వాడీ కార్యకర్తకు రూ. 3,450 తగ్గించి రూ.8,050 వేతనాన్ని వారిఖాతాల్లో జమచేసింది. అదేవిధంగా ఆయాల జీతాల్లోనూ కోత విధించింది. అంగన్‌వాడీలు గతంలో ఎస్మా చట్టపరిధిలోలేరు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా లక్షమంది అంగన్‌వాడీలు 40 రోజులుగా సమ్మె చేస్తున్నారు. జిల్లా,మండల ఐసిడిఎస్ కేంద్రాల వద్ద పెద్ద ఎత్తున నిరసనలు కొనసాగిస్తున్నారు.దీంతోప్రభుత్వం ప్రజల దృష్టిలో పలుచన అయింది. అంతేకాకుండా మున్సిపల్ కార్మికులు, సర్వశిక్షా అభియాన్ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు కూడా తమ ఉద్యోగ భద్రత కోసం ఉద్యమ బాటపట్టారు. మున్సిపల్ కార్మికులను నయాన్నో,భయాన్నో ఒప్పించుకొని సమ్మెను విరమింపచేశారు. సర్వశిక్షా అభియాన్ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు కూడా ఉద్యమాన్ని ఇటీవలే విరమించారు. గత పది సంవత్సరాలలో ఎన్నడూ ఇంత ఉధృతంగా అంగన్‌వాడీలు ఉద్యమించలేదు. రాష్ట్రవ్యాప్తంగా ఒక లక్షా 8వేలమంది అంగన్‌వాడీ కార్యకర్తలున్నారు. మంత్రులతో నామమాత్రపు చర్చలు జరుగుతున్నాయి. కానీ ఫలవంతం అవడం లేదు.ప్రభుత్వంపై నిరసన వ్యక్తం చేసే వారిని ఏదోవిధంగా లొంగదీసుకునే ప్రయత్నం ఈప్రభుత్వం చేస్తున్నది తప్పసమస్యకు పరిష్కారాన్ని కనుగొనడం లేదు. అంగన్‌వాడీ మహిళలపై ఎస్మా ప్రయోగాన్ని ప్రభుత్వం వెంటనే ఎత్తివేయాలని రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలు డిమాండ్‌చేస్తున్నాయి.డిమాండ్‌లను పరిష్కరించడంలో ఈ ప్రభుత్వం చొరవచూపాలి తప్ప భేషజాలకు పోకూడదు. పరిస్థితులు చేయిదాటితే అది ప్రభుత్వ వైఫల్యం అవుతుంది తప్ప ఉద్యమకారులది కాదు.

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# రాహుల్ గాంధీపై మరో కేసు



**న్యూఢిల్లీ, జనవరి 19:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌పై మరో కేసు నమోదైంది. కాంగ్రెస్ తల పెట్టిన 'భారత్ జోడో న్యాయయాత్ర' మార్గంపై ఇచ్చిన మార్గదర్శకాలను ఉల్లంఘించారంటూ అస్సాం పోలీసులు ఈ కేసు నమోదు చేశారు. ఈశాన్య రాష్ట్రం మణిపూర్ నుంచి రాహుల్ నేతృత్వంలో మొదలుపెట్టిన ఈ యాత్ర గురువారం అస్సాంకు చేరుకుంది. గురువారం న్యాయ యాత్ర జోర్హాట్ పట్టణం చేసుకున్న సమయంలో కేటాయించిన మార్గం కాకుండా నిర్వాహకులు మరోవైపు వెళ్లారని అసోనసం పోలీసులు వెల్లడించారు. ఈ మారునప పట్టణంలో అంతరాయాలకు దారి తీసిందని తెలిపారు. ట్రాఫిక్ బారికేడ్లను తొలగించేలా, పోలీసులపై దాడి చేసేలా ప్రజలను నేతలు రెచ్చగొట్టారిన ఆ ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. రాహుల్‌తో పాటు యాత్ర నిర్వాహకులపై ఈ కేసు నమోదైంది. అయితే కాంగ్రెస్ నేతలు ఈ ఆరోపణలు తోసిపుచ్చారు. ఇదంతా యాత్రకు అడ్డంకులు సృష్టించే యత్నమని విమర్శించారు. 'మాకు కేటాయించినది ఇరుకైన మార్గం. మరోవైపు రద్దీ ఎక్కువగా ఉంది. దాంతో కొద్దిదూరం పక్కమార్గంలో ప్రయాణించాం. మొదటిరోజు అస్సాంలో యాత్ర విజయవంతంగా సాగడంతో ఆందోళనలో ఉన్న ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ, దానిని దారి మళ్లించే ప్రయత్నాలు చేస్తున్నారు' అని ఆగ్రహం వ్యక్తం చేసింది. మణిపూర్ నుంచి మహారాష్ట్ర వరకు 67రోజుల కొనసాగు 'భారత్ జోడో న్యాయయాత్ర' 15 రాష్ట్రాలు 100 లోక్‌సభ నియోజకవర్గాల పరిధిలో కొనసాగనుంది. జనవరి 14న మణిపూర్‌లోని థౌబల్ పట్టణంలో మొదలైన ఈ యాత్ర, దాదాపు 6,713 కిలో మీటర్ల మేర జరగనుంది. ఇది శుక్రవారంతో ఆరో రోజుకు చేరుకుంది. రాహుల్, ఇతర నేతలు యాత్రను అతిపెద్ద నదీదీవి అయిన మజులీలో పడవ ప్రయాణంతో మొదలుపెట్టారు.

## మణిపూర్‌లో మళ్లీ హింస.. ఐదుగురు మృతి

**ఇంఫాల్, జనవరి 19:** మొయితీ, కుకీ తెగల మధ్య వైరంతో గతేడాది ఈశాన్య రాష్ట్రం మణిపూర్ అట్టుడికిపోయింది. హింసాత్మక ఘటనలు, కాల్పులతో నిత్యం దద్దరిల్లిపోయింది. కేంద్ర బలగాలు రంగంలోకి దిగినా పరిస్థితి మారలేదు. అయితే గత కొన్ని రోజులుగా ఆ రాష్ట్రంలో హింస తగ్గి కొద్దిగా శాంతియుత పరిస్థితులు నెలకొంటున్నవేళ తాజాగా మరోసారి హింస చెలరేగింది. కాల్పుల మోతతో మళ్లీ మణిపూర్ వణికిపోయింది. మణిపూర్‌లో జరిగిన వేర్వేరు ఘటనల్లో దుండగులు జరిపిన కాల్పుల్లో అయిదుగురు పౌరులు చనిపోయారు. బిష్ణుపూర్ జిల్లాలో నలుగురు పౌరులు చనిపోగా, కాంగ్‌పోక్సి జిల్లాలో ఒక వ్యక్తి హత్యకు గురయ్యారు. ఈ ఘటనలతో రంగంలోకి దిగిన పోలీసులు నిందితుల కోసం గాలిస్తున్నారు. అయితే బిష్ణుపూర్‌లో చనిపోయిన వారిని ఓనామ్ బమోంజావో సింగ్, ఆయన కుమారుడు ఓనామ్ మణితోంబసింగ్, తియం సోమేంద్ర సింగ్, నింగ్‌థౌజంనబద్వీప్ సింగ్‌గా పోలీసులు గుర్తించారు. ఇక కాంగ్‌పోక్సిలో మరణించిన వ్యక్తిని తఖెల్లంబమ్ మనోరంజన్ అని తెలిపారు. అయితే అర్ధరాత్రి జరిగిన ఎదురు కాల్పుల్లోనే మనోరంజణ్ మృతి చెందినట్లు పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. స్థానికంగా ఉన్న ఓ బంకర్ నుంచి మనోరంజన్ మృతదేహాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మరోవైపు తౌబల్ జిల్లాలో జరిగిన కాల్పుల్లో ముగ్గురు బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ సిబ్బందికి గాయాలయ్యాయి. అర్ధరాత్రి సమయంలో నిద్రిస్తున్న బిఎస్‌ఎఫ్ సిబ్బందిపై దుండగులు విచక్షణా రహితంగా కాల్పులకు తెగబడ్డారు. అంతకుముందు జరిగిన ఎదురుకాల్పుల్లో ఓ భద్రతా అధికారి మృతి చెందడం సంచలనంగా మారింది. గత యేడాది మే2న మణిపూర్‌లో మొయితీ, కుకీ తెగల మధ్య ఘర్షణ ప్రారంభమయింది. అప్పటి నుంచి రెండు తెగలప్రజలు ఒకరిపై ఒకరు హింసకు దిగుతున్నారు. ఈ హింసాత్మక ఘటనల్లో 200మందికిపైగా ప్రజలు చనిపోగా వేలాది మంది గాయాలపాలయ్యారు. అయితే కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ఎన్నిచర్యలు తీసుకున్నా మణిపూర్‌లో హింసాత్మక ఘటనలు తగ్గడంలేదు.



అయోధ్య విశేషాలు

# భవ్య మందిరం నుంచే దివ్యరాముడి తొలిదర్శనం

### శిల్పి రూపొందించిన విగ్రహం తొలిచిత్రాలు విడుదల



**అయోధ్య, జనవరి 19:** ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో రామమందిరం ప్రారంభోత్సవ గడువు సమీపిస్తున్న కొద్దీ వేడుకలు మరింత అట్టహాసంగా జరుగుతున్నాయి. 22వ తేదీకి మూడు రోజులు మాత్రమే మిగిలి ఉండటంతో భక్తుల తాకిడికూడా పెరిగింది. కోట్లాది మంది హిందువుల ఆరాధ్య దైవమైన శ్రీరాముడి జన్మస్థలంలో అత్యంత సుందర ఆలయం అందు బాటులోకి వస్తోంది. 15వ తేదీనుంచే ప్రారంభోత్సవ కార్యక్రమాలు మొదలయ్యాయి. ఆగమోక్తంగా పూజాదికాలు నిర్వహిస్తున్నారు. అయోధ్యనగరం మొత్తం ఆధ్యాత్మిక వాతావర ణం నెలకొన్నది. సరయూ నదీతీరం మొత్తం రామభక్తులతో నిండిపోయింది. ఘాట్లవద్ద భక్తులు రామనామ జపంతో తరించిపోతున్నారు. బాలరాముడు అయోధ్య ఆలయం ప్రవేశం చేసిన సంగతి తెలిసిందే. గర్భగుడిలో ప్రతిష్టించిన అనంతరం చిత్రాలను కూడా విడుదలచేసారు. ఈ విగ్రహం ముఖం పైభాగం మొత్తం వస్త్రాలతో కప్పి ఉంచారు. శుక్రవారం మధ్యాహ్నం ప్రత్యేక పూజలుచేసిన తర్వాత చిత్రాలను విడుదల చేసారు. మైసూరుకు చెందిన ప్రఖ్యాత శిల్పి అరుణ్ యోగిరాజ్ తీర్చిదిద్దిన విగ్రహం ఇది. ఎత్తు 51 అంగుళాలు, కృష్ణశిల శ్రీరామచంద్రడి నిలువెత్తు విగ్రహాన్ని ఆయన చెక్కారు. 150 నుంచి 170 కిలోల బరువు ఉంది. 70 సంవత్సరాలుగా రామజన్మభూమిలో పూజలందుకుంటున్న రామ్‌లల్లా విగ్రహం కూడా గర్భాలయం లోనే ఉంచారు. అత్యంత సుందరంగా చెక్కిన కొత్త విగ్రహం ప్రాణప్రతిష్టకంటే ముందే రామయ్య దివ్యరూపం భక్తులకు దర్శనమిచ్చింది. భవ్యమందిరంలోని గర్భగుడిలో ప్రతిష్టించనున్న విగ్రహం ఫోటోలు బయటకు వచానచయి. కృష్ణ శిలతో 51 అంగుళాలతో తీర్చిదిద్దిన ఈ విగ్రహం అందరినీ ఆకట్టుకుంది. ఐదేళ్ల బాలునిరూపంలో రామ్‌లల్లాను శిల్పి చెక్కారు. కాశీకి చెందిన జ్ఞానేశ్వర్‌శాస్త్రి ఆధ్వర్యంలో ప్రాణప్రతిష్ట ప్రత్యేకపూజలు జరుగుతాయి. గర్భాలయంలో నిలుచున్న రూపంలోనే రామ్‌లల్లా దర్శనం ఇస్తాడు. విగ్రహ ప్రణాప్రతిష్ట ఈనెల 22వ తేదీ సోమవారం మధ్యాహ్నం 12.20 గంటలనుంచి ఒంటిగంట మధ్య అభిజిత్ ముహూర్తంలో జరుగుతుంది. శ్రీరామనవమి రోజున గర్భగుడిలోకి సూర్యకిరణాలు పడేలా ఏర్పాట్లు చేసారు. శ్రీరాముడికి సూర్యతిలకంలో కిరణాలు పడేటట్లు కూడా నిర్మాణం జరిగింది. ప్రాణప్రతిష్ట సందర్భంగా గర్భగుడిలోకి కొందరికే ప్రవేశం ఉంటుంది. ప్రధాని మోడీ, యుపి గవర్నర్ ఆనందిబెన్ పటేల్, ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, ఆర్‌ఎస్‌ఎస్ ఛీఫ్ మోహన్ భగవత్, అయోధ్య రామజన్మభూమి తీర్థక్షేత్రట్రస్టు వమంత్ నృత్య గోపాల్ మహారాజ్ మాత్రమే గర్భాలయంలోకి ప్రవేశిస్తారు. ఆలయ ట్రస్టీలు గర్భగృహం అని పిలిచే పవిత్రప్రాంతంలో ఆసీనులవుతారు. ఆలయ ప్రాణప్రతిష్టకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రధాన యజమానిగా వ్యవహరిస్తారు. 23వ తేదీనుంచి గర్భాలయంలో బాలరాముడిని సామాన్య భక్తులు దర్శించుకోవచ్చు.

# 'భారత్‌కు మోడీయే అత్యుత్తమ నాయకుడు'.. అమెరికన్ సింగర్



**న్యూఢిల్లీ, జనవరి 19:** భారత్‌కు ప్రధాని మోడీ అత్యుత్తమ నాయకుడని, తమ దేశంతో సంబంధాలు బలపడడానికి ఆయనే ప్రధాన కారణమని ప్రముఖ అమెరికన్ గాయని మేరీ మిల్బెన్ అన్నారు. ప్రధానిగా మోడీ మరోసారి ఎన్నికవ్వాలని చాలా మంది అమెరికన్లు కోరుకుంటున్నారని తెలిపారు. ఆయన ఎన్నికతో ఇరు దేశాల సంబంధాలు మరింత బలపడతాయన్నారు. 'ప్రధాని మోడీకి అమెరికాలో మద్దతు ఎక్కువ. 2024 ఎన్నికలు ఇరు దేశాలకూ కీలకం. వీటిఫలితాలు భారత్-అమెరికా సంబంధాలపై ప్రభావం చూపిస్తాయి. ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చే నాయకులను ఎన్నుకునే బాధ్యత మనదే. భారత్‌ను ప్రపంచంలోనే గొప్ప ఆర్థిక వ్యవస్థగా నిలిపేందుకు మోడీ కృషి చేశారు. ఆయన ప్రభుత్వం ఆధ్వర్యంలో టెక్నాలజీ సహా వివిధ రంగాల్లో భారత్ పురోగతి సాధించింది. దేశాధ్యక్షురాలిగా, కేంద్ర మంత్రి వర్గంలో మహిళలకు అవకాశమిచ్చి వారి నాయకత్వాన్ని ప్రోత్సహించారు. అమెరికాకు సంబంధించినంత వరకు ఆయన గొప్ప నాయకుడు. భారత్‌లో మోడీకి పోటీ లేదు. ఇరు దేశాల మధ్య సంబంధాలను ఉన్నతస్థాయికి తీసుకెళ్లేందుకు ఆయన మరోసారి ప్రధానిగా ఎన్నికవుతారన్న నమ్మకం ఉంది' అని మేరీ మిల్బెన్ తెలిపారు. గతేడాది జూన్‌లో ప్రధాని మోడీ అమెరికా పర్యటన సందర్భంగా మిల్బెన్ భారత జాతీయ గీతం 'జనగణమన' ఆలపించారు. అనంతరం మన ప్రధాని మోడీ పాదాలను తాకి ఆశీర్వాదం తీసుకున్నారు. మరోసారి ఆగస్టులో మణిపూర్ అంశంపై ప్రధానికి మద్దతు పలికారు. అమెరికాలో ఈ యేడాది నవంబరులో అధ్యక్ష ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ఆమె మద్దతు ప్రకటించారు.

# రష్యా, చైనా నౌకలపై దాడులు చేయం: ప్రకటించిన హౌతీ రెబల్స్




**చైనా, జనవరి 19:** ఎర్ర సముద్రంలో ఉద్రిక్తతల వేళ హౌతీ రెబల్స్ కీలక ప్రకటన చేశారు. చైనా, రష్యాకు చెందిన వాణిజ్య నౌకలపై దాడులు చేయబోమని, అవి సురక్షితంగా ప్రయాణించేందుకు సహకరిస్తామని వెల్లడించారు. గాజాపై ఇజ్రాయెల్ దాడులను వ్యతిరేకిస్తూ కొద్ది రోజులుగా ఎర్ర సముద్రంలో నౌకలపై హౌతీ రెబల్స్ దాడులు చేస్తున్నారు. వీటికి ప్రతిగా అమెరికా, బ్రిటన్ దళాలు యెమెన్‌లోని హౌతీల స్థావరాలపై విరుచుకుపడ్డాయి. 'రష్యా, చైనా సహా ఇజ్రాయెల్‌తో సంబంధం లేని వాణిజ్య నౌకలపై దాడులు చేయం. ఎర్ర సముద్రంలో వారి నౌకలు సురక్షితంగా ప్రయాణించవచ్చు. మా ఆదేశాలను నిర్లక్ష్యం చేసిన వారినే టార్గెట్ చేస్తాం. సాధారణ నౌకలను దెబ్బతీయాలన్నది మా ఉద్దేశం కాదు. గాజాలో మారణహోమాన్ని ఆపేందుకు ఆర్థికంగా ఇజ్రాయెల్‌ను కుంగదీయడమే మా అంతియ లక్ష్యం'అని హౌతీ సీనియర్ నాయకుడు మహమ్మద్ అల్-బుఖైతీ వెల్లడించారు. గతేడాది నవంబరులో ఇజ్రయెల్ వ్యాపారవేత్తకు చెందిన రవాణా నౌక 'గెలాక్సీ లీడర్'ను హైజాక్ చేయడాన్ని ఆయన సమర్థించుకున్నారు. ప్రస్తుతం బందీలు సురక్షితంగానే ఉన్నట్లు వెల్లడించారు. గురువారం హౌతీ స్థావరాలే లక్ష్యంగా అమెరికా వరుసగా ఐదోసారి దాడులు చేసినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ స్పందిస్తూ హౌతీలు మారకపోతే ప్రతీకార దాడులు కొనసాగుతాయని స్పష్టం చేశారు.



## వన్ నేషన్-వన్ ఎలక్షన్ రాజ్యాంగ విరుద్ధం

### కమిటీకి లేఖ రాసిన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఖర్గే

**న్యూఢిల్లీ, జనవరి 19:** ఒకే దేశం – ఒకే ఎన్నిక పేరుతో బిజెపి రాజ్యాంగ ప్రాథమిక హక్కులను కాలరాస్తోందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శించారు. వన్ నేషన్ – వన్ ఎలక్షన్ ఆలోచనను విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ ఆయన అత్యున్నత స్థాయి కమిటీ కార్యదర్శి నితేన్‌చంద్రకు శుక్రవారం లేఖ రాశారు. రాజ్యాంగ స్ఫూర్తికి, సమాఖ్య తత్వానికి విరుద్ధంగా ఈ విధానం ఉందని.. దీనిని కాంగ్రెస్ పూర్తిగా వ్యతిరేకిస్తుందని లేఖలో పేర్కొన్నారు. కమిటీలో వివిధ రాష్ట్రాల్లోని ప్రధాన ప్రతిపక్ష పార్టీలకు చోటు కల్పించలేదని, ఈ విషయంలో పక్షపాత ధోరణి అవలంబించారని ఆరోపించారు. వన్ ఎలక్షన్ అనే ఆలోచనను ఉన్నతస్థాయి కమిటీ ఇప్పటికైనా విరమించుకోవాలని.. దీనిని సంబంధించి ఏర్పాటైన హైపవర్ కమిటీని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఒకే ఎన్నిక విధానం గొడ్డలిపెట్టులా మారుతుందని అభిప్రాయపడ్డారు. బిజెపి అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని విమర్శించారు. ఒకే ఎన్నికలంటూ బిజెపి సమస్యల నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకు ప్రయత్నిస్తోందని ఖర్గే ఆరోపించారు.



## ఢిల్లీలోని డిఆర్‌డిఒ ఆఫీస్‌లో అగ్నిప్రమాదం

**న్యూఢిల్లీ, జనవరి 19:** ఉత్తర ఢిల్లీలోని డిఫెన్స్ రిసెర్చ్ అండ్ డెవలప్ మెంట్ ఆర్గనైజేషన్ (డిఆర్‌డిఒ) కార్యాలయంలో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది.దాంతో ఒక్క సారిగా తీవ్ర కలకలం చెలరేగింది. శుక్రవారం ఉదయం ఆఫీస్ ఆరో అంతస్తులోని ఓ గదిలో మంటలు ఎగిసిపడ్డాయి. వెంటనే సిబ్బంది పోలీసులకు సమాచారం ఇవ్వడంతో అగ్నిమాపక సిబ్బందితో కలిసి హుటాహుటిన ఘటనా ప్రాంతానికి చేరుకున్నారు. ఫైరింజన్‌ల సాయంతో మంటలను ఆర్పేశారు. తర్వాత కూలింగ్ ప్రాసెస్ నిర్వహించారు.అయితే ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉందని అధికారులు తెలిపారు.

## వైమానిక రంగంలో మహిళా శక్తి పెరగాలి: సిద్ద రామయ్య

**బెంగళూరు,జనవరి 19,ప్రభాతవార్త ప్రతినిధి:** వైమానిక రంగంలోను మహిళా శక్తిను బలోపేతం చేసేందుకు కర్ణాటక సర్కారు అన్ని రకాల సాయాన్ని అందిస్తుందని ముఖ్యమంత్రి సిద్దరామయ్య చెప్పారు.ఆయన శుక్రవారం ఇక్కడి దేవ అభివృద్ధిలో కర్ణాటక ప్రపంచంలోనే నాలుగో స్థానంలో క్లస్టర్‌గా ఉందని చెప్పారు.వైమానిక క్లస్టర్‌ను అభివృద్ధి చేసేందుకు అన్నిరకాల సాయం ఇస్తా మన్నారు.ఫార్చున్ 500 ప్రముఖ కంపెనీల్లో 400పైచిలుకు సంస్థలు బెంగ




బెంగళూరు శివారులో బోయింగ్ సంస్థ ఏర్పాటుచేసిన బోయింగ్ సుకన్యా కార్యక్రమంలో పాల్గొన్న యువతులకు విమాననమూనాలను అందచేస్తున్న ప్రధాని మోడీ,సిఎం సిద్దరామయ్య తదితరులు

నహళ్లి అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలో బోయింగ్ వైమానిక సంస్థ 64ఎకరాల్లో అభివృద్ధి చేసిన ఏరో టెక్నాలజీ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ప్రారంభించి కార్యక్రమంలో మాట్లాడారు. వైమానిక రంగంలో అద్భుత విజయాలను సాధించిన బోయింగ్ సంస్థ దేశవ్యాప్తంగా వైమానిక రంగంలో యువతులకు శిక్షణ ఇచ్చే బోయింగ్ సుకన్యా ప్రాజెక్టును ప్రారంభించింది. టెక్నాలజీ ళూరులో ఉన్నాయని చెప్పారు.ట్రైనింగ్ పొందిన లేబర్ కర్ణాటకలో విపులంగా అందుబాటులో ఉన్నారు.

ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కంపెనీ ల ప్రారంభానికి కర్ణాటక అత్యుత్తమ పెట్టుబడుల వేదికనే కల్పిస్తోందన్నారు. ఏరోస్పేస్ డిఫెన్సు ఎగుమతుల్లో దేశంలోనే కర్ణాటక 65శాతం వాటాను కలిగిందని చెప్పారు.

## ఆదివారం నాటికల్లా లొంగిపోండి

### బిల్కిస్‌బానో కేసులో దోషులకు సుప్రీం ఆదేశాలు



**న్యూఢిల్లీ, జనవరి 19:** బిల్కిస్‌బానో కేసులో దోషులకు సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. లొంగిపోవడానికి మరింత సమయం కావాలంటూ వారు వేసిన పిటిషన్లను కోర్టు తోసిపుచ్చింది. వాటికి విచారణార్హత లేదని, ఆదివారం నాటికి వారంతా జైలు అధికారుల ముందు లొంగిపోవాలని సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. 2002 లో గోధ్రా రైలు దహనకాండ అనంతరం గుజరాత్‌లో అల్లర్లు జరిగినప్పుడు బిల్కిస్ బానో కుటుంబానికి చెందిన ఏడుగురిని దుండగులు హత్య చేశారు. ఐదు నెలల గర్భిణిగా ఉన్న బానోపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఈ కేసులో 11మంది దోషులు 15న వీరంతా జైలు నుంచి విడుదలయ్యారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై విచారణ జరిపిన సుప్రీం, వారి విడుదల చెల్లదని జనవరి 8న తీర్పు వెలువరించింది. వారంతా రెండు వారాల్లోగా జైలు అధికారుల వద్ద లొంగిపోవాలని ఆదేశించింది. అయితే తమకు కొన్ని కుటుండబ బాధ్యతలున్నాయని, లొంగిపోయేందుకు మరింత సమయం ఇవ్వాలంటూ వారు అత్యున్నత న్యాయస్థానంలో పిటిషన్లు వేశారు. ఈ క్రమంలోనే తాజా ఆదేశాలు వచ్చాయి.

## బంగ్లా ఖాళీచేసిన మహువా

**న్యూఢిల్లీ, జనవరి 19:** లోక్‌సభ నుంచి బహిష్కరణకు గురైన తృణమూల్ కాంగ్రెస్ మాజీ ఎంపి మహువా మొయిత్రా ప్రభుత్వ బంగ్లాను ఖాళీ చేయక తప్పలేదు. ఎంపీగా ఉన్నప్పుడు ఢిల్లీలో



ఆమెకు కేటాయించిన ప్రభుత్వ భవనాన్ని ఖాళీ చేయాలంటూ అధికారులు జారీచేసిన నోటీసుపై స్టే ఇచ్చేందుకు ఢిల్లీ హైకోర్టు గురువారం నిరాకరించింది. ఈ క్రమంలోనే శుక్రవారం బంగ్లా ఖాళీ చేయించేందుకు డైరెక్టరేట్ ఆఫ్ ఎస్టేట్స్ విభాగ అధికారులు ఆమె ఇంటికి వెళ్లారు. డిసెంబరు 8న మొయిత్రా లోక్‌సభ సభ్యత్వాన్ని రద్దు చేసిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో ఈ నెల 7వ తేదీలోగా ఆమెకు కేటాయించిన అధికార నివాసాన్ని ఖాళీ చేయాలంటూ గతంలో నోటీసులు ఇచ్చారు. దీనిపై ఆమె ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. కానీ ఈ పిటిషన్‌ను కోర్టు తిరస్కరించడంతో డైరెక్టరేట్ ఆఫ్ ఎస్టేట్స్ చర్యలు చేపట్టింది. లోక్‌సభలో ప్రశ్నలు అడిగేందుకు పారిశ్రామికవేత్త హీరానందాని నుంచి మొయిత్రా డబ్బులు, ఖరీదైన కానుకలు తీసుకున్నారని, పార్లమెంట్ లాగిన్‌ను దుబాయ్ నుంచి యాక్సెస్ చేశారని ఆరోపణలు వచ్చిన విషయం విదితమే. దీనిపై దర్యాప్తు చేపట్టిన ఎథిక్స్ కమిటీ, మహువా అనైతిక ప్రవర్తన, సభా ధిక్కరణకు పాల్పడ్డారని పేర్కొంది. నిబంధనలకు విరుద్ధంగా తన పార్లమెంట్ లాగిన వివరాలను బయటి వ్యక్తులకు ఇచ్చినట్లు తేల్చింది. ఈ నివేదికకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. దాంతో ఆమె లోక్‌సభ సభ్యత్వాన్ని రద్దుచేసి, సభ నుంచి బహిష్కరించింది.

## ప్రాణప్రతిష్ఠకుముందే బాలరాముని దర్శనం

### సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న కృష్ణశిల విగ్రహం

**అయోధ్య,జనవరి 19:**ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య రామమందిరంలో ప్రాణప్రతిష్టకు ముందే బాలరాముడి విగ్రహం చిత్రాలు బయటకువచ్చాయి. గురువారం శ్రీరాముని విగ్రహాన్ని వేదమంత్రాల నడుమ ఆలయ గర్భగుడిలోకి చేర్చారు. ఇప్పటికే కళ్లకు గంతలుకట్టి ఉన్న రాముడి విగ్రహ ఫోటోలు సామాజికమాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. బాలరాముడు చేతిలో బంగారు విల్లు, బాణం ఉన్నట్లు ఈఫోటోలు చూడవచ్చు. మైసూరు శిల్పి అరుణ్‌యోగిరాజ్ రూపొందించిన 51 అంగుళాల పొడవు ఉన్న రామ్‌లల్లా విగ్రహం భక్తుల్ని మంత్రముగ్ధుల్ని చేస్తోంది. అయితే ఈఫోటోలు ఆలయట్రస్ట్‌కానీ, ప్రభుత్వం కానీ అధికారికంగా విడుదలచేయనప్పటికీ సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నాయి. అయోధ్యలో తొలుత శ్రీరాముని విగ్రహం కళ్లకు ఉన్న గంతలు విప్పి భగవంతుని దర్శనం చేసుకున్నాక మోడీ హారతి ఇవ్వనున్నట్లు ట్రస్టు కోశాధికారి గోవింద్ దేవగిరి మహరాజ్ తెలిపారు. కాగాప్రాణప్రతిష్ట కార్యక్రమం ఆట్టహాసంగా జరగనున్నది. దేశంలోని వివిధరంగాలకు చెందినప్రముఖులం దరినీ ఇప్పటికే ట్రస్టు ఆహ్వానించింది. ప్రధాని మోడీ, కాశీ ప్రధాన అర్చకుడు జ్ఞానేశ్వర శాస్త్రి ఆధ్వర్యంలో ఈవిగ్రహ ప్రతిష్టాపన జరుగుతుంది.

## 22న ప్రజలంతా దీపాలు వెలిగించండి: ప్రధాని మోడీ పిలుపు

**అయోధ్య, జనవరి 19:** అయోధ్యరామమందిర నిర్మాణంతో దశాబ్దాల కలనెరవేరుతోందని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. ఇన్నాళ్లుగా భక్తులు రాముడిని చిన్న గుడారంలోనే దర్శించుకున్నారని ఇకపై అధునాతన సుందర రామ మందిరంలో రామయ్య దర్శన మిస్తారన్నారు. రాముని ప్రాణప్రతిష్ట జరగనున్న 22వ తేదీ దేశవ్యాప్తంగా ప్రజలంతా దీపాలు వెలిగించాలని కోరారు. ప్రజలు తమ జీవితాలనుంచి పేదరికాన్ని తొలగించుకోడానికి రామజ్యోతి స్ఫూర్తినిస్తుందని మోడీ చెప్పారు. మూడోసారి బిజెపి పాలనలో భారత్‌ను ప్రపంచంలోనే మూడో ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతామన్నారు. రామభజనలో నిమగ్నమైన దృశ్యాలను మోడీ తన యాప్‌లో పోస్టు చేసారు. అయోధ్య రామమందిర ప్రతిష్టాపన వేడుకకు ముందు దేశం మొత్తం శ్రీరాముని పట్ల భక్తితో తడిసి ముద్దయింది. నేపథ్య గాయకులు సురేష్ వాడ్కర్, ఆర్య అంబేకర్ తమ మధురమైన పాటలద్వారా భక్తుల భావాలను చిత్రీకరించారని ప్రధానిమోడీ ట్వీట్ చేసారు. రామవిగ్రహ ప్రాణప్రతిష్టకోసం ప్రధాని మోడీ 11 రోజుల అనుష్ఠానం నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే.

సాత్వికాహారం, సమయం చిక్కితేచాలు రామనామజపంతోనే ఉంటున్నారు. తన నివాసంలో రాముడికి నిత్యపూజలు చేస్తున్నారు.ప్రాణప్రతిష్టతో ప్రధాని మోడీ అనుష్ఠానం ముగుస్తుంది.

## ప్రాణప్రతిష్ఠ వేడుకకు ప్రభుత్వ అతిథులుగా ఐదుగురు న్యాయమూర్తులు



**న్యూఢిల్లీ, జనవరి 19:** అయోధ్య రామమందిర వివాదంపై నాలుగేళ్లకిందట చరిత్రాత్మక తీర్పునిచ్చిన ఐదుగురు న్యాయమూర్తులకు సైతం అయోధ్య రామ మందిరట్రస్టు ఆహ్వానాలు పంపించింది. ఈనెల 22న అయోధ్యలో జరిగే ఈ ప్రాణప్రతిష్ట కార్యక్రమానికి హాజరుకావాలని వారిని ప్రభుత్వ అతిథులుగా ట్రస్టు కమిటీ ఆహ్వా నాలు పంపించింది. మాజీ చీఫ్‌జస్టిస్ రంజన్ గగోయ్, మాజీ చీఫ్ జస్టిస్ ఎస్ఎ బోబ్డే, ప్రస్తుత చీఫ్‌జస్టిస్ డివై చంద్రచూడ్, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తులు జస్టిస్ అశోక్‌భూషణ్, జస్టిస్ ఎస్ అబ్దుల్ నజీర్‌లతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం 2019లో చరిత్రాత్మక తీర్పునిచ్చారు. వారి లో జస్టిస్ ఎస్ అబ్దుల్ నజీర్ ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌గా కొనసాగుతున్నారు. జనవరి 22వ తేదీ అయోధ్య రామమందిర ప్రాణప్రతిష్ట జరుగుతుండగా 16వ తేదీనుంచే ఏడురోజుల క్రతువులు కొనసాగుతున్నాయి. సుమారు ఏడువేల మందికి పైగా అతిథులను ఆహ్వానించారు. వారిలో రాజకీయ ప్రముఖులు, సెలబ్రిటీలు, పారిశ్రామికవేత్తలు, సాధువులు, విభిన్నరంగాల ప్రముఖులున్నారు.

## రిపబ్లిక్ డే వేడుకలకు ఢిల్లీ ఎయిర్‌పోర్టులో విమానరాకపోకలపై ఆంక్షలు



**న్యూఢిల్లీ, జనవరి 19:** జనవరి 26 గణతంత్ర దినోత్సవ వేడుకల నేపథ్యంలో కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. దేశ రాజధాని ఢిల్లీలోని ఇందిరాగాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో విమానాల రాకపోకలపై పలు ఆంక్షలు విధించింది. రిపబ్లిక్ డే సన్నాహాల కారణంగా జనవరి 19 నుంచి 26 వరకు ఉదయం 10.20 గంటల నుంచి 12.45 వరకు విమానాల టేకాఫ్స్, ల్యాండింగ్‌లను నిషేధిస్తున్నట్లు తెలిపింది. ఈ మేరకు పౌరవిమానయాన శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేసింది. కాగా ప్రపంచంలోనే అత్యంత రద్దీగా ఉండే విమానాశ్రయాల్లో ఢిల్లీ ఎయిర్‌పోర్టు ఒకటి. రిపబ్లిక్ డే వేడుకల కోసం రాజధానిలో భద్రతను కట్టుదిట్టం చేసేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆ సారి వేడుకలోలన తొలిసారి సరిహద్దు భద్రతా దళానికి (బిఎస్‌ఎఫ్) చెందిన మహిళా అధికారులతో మార్చ్ నిర్వహించనున్నారు. అసిస్టెంట్ కమాండెంట్ ర్యాంకు మహిళా అధికారితో పాటు ఇద్దరు సబార్డినేట్ ఆఫీసర్లు, మొత్తం 144 మంది మహిళా బిఎస్‌ఎఫ్ కానిస్టేబుళ్లకు నాయకత్వం వహించనున్నారు. గణతంత్ర దినోత్సవం నేపథ్యంలో ఢిల్లీ పోలీసులు దేశ రాజధానిలో నిఘా పెంచారు. కాగా భాతర 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు దేశ రాజధాని ముస్తాబవుతోంది. జనవరి 26న ఢిల్లీలోని కర్తవ్య పథ్‌లో నిర్వహించే ఈ భారీ పరేడ్‌కు ఫ్రాన్స్ దేశాధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ ముఖ్య అతిథిగా హాజరుకాబోతున్న విషయం విదితమే. ఈ మేరకు ఫ్రాన్స్ అధ్యక్షుడిని ప్రధాని మోడీ ఆహ్వానించగా, ఇందుకు మెక్రాన్ కూడా అంగీకరించారు. దీనిపై ఫ్రాన్స్ అధ్యక్షుడు ఎక్స్‌లో స్పందించారు. 'నా ప్రియమైన మిత్రుడు మోడీ, మీ ఆహ్వానానికి ధన్యవాదాలు. మీ గణతంత్ర దినోత్సవ సందర్భంగా మీతో వేడుకలను జరుపుకోవడానికి నేనువస్తున్నాను' అని పేర్కొన్నారు.

# కన్‌స్ట్రక్షన్ వర్సిటీని ఏర్పాటు చేస్తాం



## ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో యువతకు నైపుణ్యశిక్షణ

## క్రమం తప్పకుండా గవర్నింగ్‌బాడీ సమావేశాలు

### రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**హైదరాబాద్, జనవరి 19,ప్రభాతవార్త:** నిర్మాణ రంగంలో శాస్త్రీయ పరిశోధన, అభివృద్ధి, అధ్యయనం కోసం ప్రత్యేకంగా కన్‌స్ట్రక్షన్ యూని వర్సిటీని ఏర్పాటు చేస్తామని రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫి మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రకటించారు. శుక్రవారం న్యాక్ లో కార్యనిర్వహక బాడీ మీటింగ్‌లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారితో కలిసి మంత్రి వెంకటరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్బంగా వెంకటరెడ్డి మాటా దుతూ రాబోయే రోజుల్లో తొమ్మిది పాతజిల్లా కేంద్రాల్లో స్కిల్‌డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేసి మండలాల వారిగా నిరుద్యోగులకి శిక్షణ ఇచ్చి ఉపాధి మార్గాలు అభివృద్ధి చేస్తామని అన్నారు. న్యాక్‌కు సంబంధించిన కొన్ని భూములను అక్రమంగా కొన్ని సంస్థలు వాణిజ్య కార్య కలాపాలకు వినియోగించి న్యాక్ ఆదాయంకు గండి కొడుతున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. న్యాక్ భూమలును సంరక్షించుకోవాలని నిరుద్యోగులకు ఉపాధిం పపెంచాలని ఆయన తెలిపారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పనకు అనుగుణంగా రూపొందిచాల్సి న కోర్సు లు గుర్తింపు చేపట్టాలని మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశించారు. దుబాయ్ కు చెందిన నాఫ్కో కంపెనీ న్యాక్‌తో ఒప్పందం చేసుకొందని ఫైర్ సేఫ్టీ ట్రైనింగ్ అకాడమి ఏర్పాటుచేస్తామని గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రచారం చేసినప్పటికి ఆచరణలో దాని ఊసే ఎత్తలేదని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వం యువతను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని నిరుద్యోగుల జీవితాలతో ఆడుకొందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి సంవత్సరం నాలుగుసార్లు గవర్నింగ్ బాడీ సమావేశాలు జరుపాల్సి వుండగా పది సంవత్సరాలలో ఒకసారి మాత్రమే గవర్నింగ్ బాడీ సమావేశం జరిపారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం న్యాక్ ఆర్అండ్‌బి అసోసియేషన్ డైరీ క్యాలెండర్‌లను ఆయన ఆవిష్కరించారు.

**బిల్డర్స్ డైరీ ఆవిష్కరణ**

న్యాక్ సముదాయంలో బిల్డర్స్ అసోసియేషన్ కార్యాలయంలో ఆర్అండ్ బి మంత్రి వెంకటరెడ్డికి అభినందనసభ జరిపారు. బిల్డర్స్ అసోసియేషన్ అధ్యక్షు డు దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ పది సంవత్సరాలుగా పోరాడినా ఫలించని బిల్డర్‌ల సమస్యను జివో ఆర్టీ నెంబర్ 25 జారీ చేసి48 గంటలోనే పరిష్కరిం చారని ఆయన అన్నారు. అనంతరం బిల్డర్స్ అసోసియేషన్ డైరీని మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డి ఆవిష్కరించారు.

# రిజర్వాయర్లు, వరద కాలువలకు నిధులు మంజూరు చేయండి

### నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కు చాడ వినతి

**హుస్నాబాద్, జనవరి 19, ప్రభాతవార్త :** శ్రీరాంసాగర్ వరద కాలువతోపాటు గౌరవెల్లి రిజర్వా యర్, కెనాల్స్ నిలిచిపోయిన నేపథ్యంలో వాటికి వెంటనే నిధులు మంజూరు చేసి యుద్ధప్రాతికన పూర్తిచేయాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి శుక్రవారం నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. హుస్నాబాద్, భీమ దేవరపల్లి, గంగధార, సిరిసిల్ల మెట్ట ప్రాంతాలకు ఎత్తిపోతల పథకం ద్వారా సాగు, తాగునీరు అందిం చాలని 1980లో ఉద్య మాలు చేపట్టగా గుర్తించిన ఇందిరాగాంధీ జనగామలో జరిగిన బహిరంగ సభలో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు బ్యాక్‌వాటర్ నుండి సాగునీరు అందిస్తామని హామీ ఇచ్చి శ్రీరాం సాగర్ వరద కాలువకు శంకుస్థాపన చేశారని, 2004లో అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి జలయజ్ఞం చేపట్టి వరద కాలువలకు ఇందిరా కాలువలుగా నామకరణంచేసి గౌరవెల్లి, గండిపల్లి, తోటపల్లి లిఫ్ట్ కెనాల్స్‌కు 2007లో తాను శాసనసభ్యుడిగా ఉన్న సమయంలో శంకుస్థాపన చేసారని గుర్తుచేశారు. అయితే అనివార్యకారణాల వల్ల గత ప్రభుత్వం తోటపల్లి రిజర్వాయర్ రద్దు చేసిందని, ఆ రిజర్వాయర్ నుండి లిఫ్ట్‌కెనాల్ పనులు 90శాతం వరకు పూర్తి అయి మిగతా పనులు పెండింగ్‌లో ఉన్నా యన్నా రు. గత ముఖ్యమంత్రి కెసిఆర్ పూర్తి చేస్తా నని హామీ ఇచ్చి విస్మరించారన్నారు. నిధుల కొరతతోనే ఈ పనులన్ని ఆగిపోయాయని, వెం టనే విటన్నీటికి నిధులు మంజూరుచేసి యుద్ధ ప్రాతి పదికన పనులు నిర్వహించి ఈ ప్రాంత రైతాంగానికి సాగు, తాగునీరు అందించాలన్నారు.



మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి వినతిపత్రం ఇస్తున్న సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి

# తెలంగాణకు పెట్టుబడులు తేవడానికే దావోస్‌కు..

### మాజీ రాజ్యసభ సభ్యుడు వి.హానుమంతరావు

**హైదరాబాద్, జనవరి 19, ప్రభాతవార్త:** బిజెపి ఆదేశాలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని ఆదానీతో ఢిల్లీలో కుస్తి రాష్ట్రంలో దోస్తి అంటూ మాజీ మంత్రి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అవాకులు చవాకులు విసరడం బాధ్యతారాహిత్యమని మాజీ ఎంపి, పిసిసి మాజీ అధ్యక్షుడు వి.హానుమంతరావు అన్నారు .శుక్రవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి దావోస్ పోవడం తెలంగాణకు పెట్టుబడులు తేవడానికే అని అన్నారు. బిఆర్ఎస్ హయాంలో ఏ అభివృద్ధి చేయకపోవడంతో ఇప్పుడు కాలికి బలపం కట్టుకొని తిరుగాల్సి వస్తున్నది. బిఆర్ఎస్ పాలన కారణంగా వందేళ్ళ వెనకబడినాం ఏడువేల కోట్ల రూపాయలు అప్పులు నెత్తిమీద పడ్డాయని ఆయన ఆవేదన చెందారు. తొందరిపడి మాట్లాడితే మీరే నష్టపోతారు అని ఇంకా దిగజారుడు మాటాలు కెటిఆర్ మానుకోవాలని హితవు చెప్పారు.

**సిఎం దావోస్ పర్యటనతో**

**రూ. 40 వేల కోట్ల పెట్టుబడులు**

సిఎం దావోస్ పర్యటన వల్ల తెలంగాణకు 40 వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయని ఇంటెలెక్చువల్ ఫోరం చైర్మన్ అనంతుల శ్యామ్ తెలిపారు. ఉద్యోగకల్పనలో పారిశ్రామిక విస్తరణలో బిఆర్ఎస్ ఘోరంగా విఫలమైందని ఆయన ఆరోపించారు.

**వ్యక్తిగత ప్రయోజనానికి దావోస్ వెళ్లలేదు:**

**టిసిసిసి అధికారప్రతినిధి భవానిరెడ్డి**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యక్తిగత ప్రయోజనం కోసం దావోస్ వెళ్లలేదు, ఆదానిని కలువలేదు ఈ తెలంగాణ యువత భవిష్యత్ కోసం ఆయన ఇరువై నాలుగు గంటలు కష్టపడుతున్నారని టిపిసిసి అధికార ప్రతినిధి భవానిరెడ్డి అన్నారు. బిఆర్ఎస్ సాంకేతిక విద్యా వ్యవస్థను పూర్తిగా భ్రష్టుపట్టించారని దానిని చక్కబరిచేందుకురేవంత్ కృషి చేస్తున్నారని అన్నారు.

# జానపద, గిరిజన కళలు-సంస్కృతి పరిరక్షణ మనందరి బాధ్యత

### పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క

**హైదరాబాద్ (నాంపల్లి), జనవరి 19, ప్రభాతవార్త :** తెలంగాణ జానపద, గిరిజన కళలు సంస్కృతి వారసత్వ కళలు రాష్ట్ర సందపని, వాటి పరిరక్షణ ప్రభుత్వ, పరిశోధకుల, మనందరి బాధ్యతని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క అన్నారు. ఆద్యకళ మ్యూజియం ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్ ఎం.కోదండరాం అధ్యక్షతన జానపద, గిరిజన కళలు – సంస్కృతి; అధ్యయనం-పరిరక్షణ అనే సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి సీతక్క, విశిష్ట అతిథిగా డా. కె.శ్రీనివాస్, ప్రొఫెసర్ జయధీర్ తిరుమలరావు తదితరులతో కలిసి జానపద, గిరిజన కళలు, గిరిజనుల జీవన విధానంలో సేకరించిన వివిధ వస్తువులు, పనిముట్లు, సాంస్కృతిక సంపదలతో ఏర్పాటు ప్రదర్శనను ఆద్యంతం తిలకించి ప్రసంగించారు. తెలంగాణ ఉద్యమం అందరం పాల్గొని విజయం సాధించి రాష్ట్రాన్ని సాధించుకొన్నామని, కానీ పదేళ్లుగా జానపద, గిరిజన కళలను పరిరక్షించుకొనేందుకు మ్యూజియాన్ని కూడా ఏర్పాటు చేసుకోలేక పోవడం చాలా బాధాకరమని వాపోయారు. ఈ వారసత్వ సంపద రాష్ట్ర ఆస్తి అని, దీన్ని రానున్న తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వం, పరిశోధకులు, మనందరిపై ఉందన్నారు. రాష్ట్ర గౌరవానికి సంబంధించిన ఈ అంశాన్ని సిఎం రేవంత్‌రెడ్డితో చర్చించి మ్యూజియాన్ని కోసం తనవంతు కృషి చేస్తాన్నారు. అధ్యక్షోపన్యాసంలో ఎం.కోదండ రాం, తిరుమలరావు మన వారసత్వ సంపదను ఎన్నో కష్టనష్టాలకోర్చి సేకరించడం హర్షదాయకమని, అయితే వీటిని పరిరక్షించి భద్రపరిచి రానున్న తరాలకు అందించడం సమస్యగా పరిగణించడం దురదుష్టకరమన్నారు.

# స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీల ఎన్నికకు నేడు నోటిఫికేషన్

**అర్హులైన వారి తల్లిదండ్రుల పేర్లు ప్రకటన**

**22న అభ్యంతరాలు స్వీకరణ.. 24న ఫైనల్ లిస్టు ప్రకటన**

**29న ఎన్నిక.. అనంతరం మొదటి సమావేశం**

**షెడ్యూల్ జారీ చేసిన పాఠశాల విద్య కమిషనర్**

**హైదరాబాద్, జనవరి 19, ప్రభాతవార్త:** రాష్ట్రం లోని ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ(ఎస్ఎంసీ)ల ఎన్నికకు పాఠశాల విద్య శాఖ షెడ్యూల్‌ను జారీ చేసింది. ఇందుకు సంబంధించిన నోటిఫి కేషన్‌ను నేడు(శనివారం) జారీ చేయనున్నారు. 1వ తరగతి నుంచి 8వ తరగతి వరకు చదివే విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి ఎస్ఎంసీలను ఎన్నుకుంటారు. ప్రతి క్లాస్ నుంచి ముగ్గురు సభ్యులను ఎన్నుకోవాలి. వారిలో ఒకరు ప్రత్యేక అవసరాలున్న వారు ఉండాలి.. ముగ్గురిలో ఇద్దరు మహిళలు ఉండాలి. పాఠశాలలో ఉన్న విద్యార్థులకు సంబంధించిన తల్లితండ్రుల వివరాలతో కూడిన అర్హులైన వారి వివరాలను నేడు ప్రకటిస్తారు. వాటిపై అభ్యంతరాలను ఈనెల 22, 23 తేదిల్లో స్వీకరిస్తారు. ఫైనల్ లిస్టును ఈ నెల 24న ప్రకటిస్తారు. ఈ నెల 29న కొత్త ఎస్ఎంసీని ఎన్నుకుంటారు. ఉదయం 7 గంటల నుంచి 10 గంటల వరకు ఎస్ఎంసీ మెంబర్స్ ఎన్నిక ప్రతి క్లాస్‌కి 1 నుంచి 8వ తరగతి వరకు ఉంటుంది. తరువాత మధ్యాహ్నం 1.30 గంటలకు ఛైర్మన్, వైస్ ఛైర్మన్‌తోపాటు సభ్యుల ఎన్నిక ఉంటుంది. మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల వరకు మొదటి ఎస్ఎంసీ మీటింగ్ జరపాలని షెడ్యూల్‌ను పాఠశాల విద్య కమిషనర్ గురువారం జిల్లా విద్యాశాఖాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలను డీఈవోలు 30 సాయంత్రంలోగా కమిషనర్ ఆఫీస్‌కి పంపించాలని పేర్కొన్నారు. ఒకటి నుంచి 5వ తరతి వరకు 15 మందితో.. ఒకటి నుంచి 7వ తరగతి వరకు అయితే 21 మంది.. ఒకటి నుంచి 8వ తరగతి వరకు అయితే 24 మందితో ఎస్ఎంసీని ఎన్నుకోవాలి. అందులో ఒకరు ఛైర్మన్‌గా, ఒకరు వైస్ ఛైర్మన్‌గానూ ఎన్నుకోవాలి. ఎస్ఎంసీలో 33 శాతం మహిళలను ఎన్నుకోవాలి. కొత్తగా ఎన్నికైన ఎస్ఎంసీ పదవీ కాలం 2 సంవత్సరాలు ఉంటుంది.

# మేడిగడ్డ బ్యారేజి పరిశీలించిన బ్యాంకు కన్సార్టియం

**హైదరాబాద్, జనవరి 19, ప్రభాతవార్త:** కాళేశ్వరం ఎత్తిపోతల పథకానికి రుణాలు ఇచ్చిన బ్యాంకుల కన్సార్షియం మేడిగడ్డ అన్నారం బ్యారేజిలను శుక్రవారం సందర్శించి పరిశీలించింది. మేడిగడ్డ కుంగడం, అన్నారం బ్యారేజికి బుంగపడటంతో విజిలెన్స్ అధికారులు దర్యాప్తు చేస్తున్న నేపథ్యంలో బ్యాంకు అధికా రులు సందర్శించడం ప్రాధాన్యత సంతరించుకుంది. కాళేశ్వరం నీటిపారుదల అభివృద్ధి సంస్థ ఆధ్వ ర్యంలో 10 మంది అధికారుల బృందం మేడిగడ్డ అన్నారంతో పాటు కన్నెపల్లి పంపుహౌజ్‌లను పరిశీలించింది. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నేతృత్వంలోని కన్సారియంలో పంజాబ్ నేషనల్, కెనరా, ఇండియన్,పంజాబ్ అండ్ సింద్,బరోడా బ్యాంకులకు చెందిన అధికారులు పర్యటించారు.

# ప్రజలు తిరస్కరించినా అహంకారం తగ్గలే..

### ఆర్టీసి ఉచిత ప్రయాణం ఇష్టం లేకుంటే టికెట్ కొనొచ్చు.. : మంత్రి పొన్నం

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 19, ప్రభాతవార్త :** పదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ఖజానాను ఎలా కొల్లగొట్టిందో శాసన సభ వేదికగా చెబుతుంటే అది తట్టుకోలేని కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా హామీలను అమలు చేయడం లేదని, కక్ష రాజకీయాలు చేస్తుందని చెప్పడం విడ్డూరంగా ఉందని, తాము అధికారంలోకి వచ్చి 45రోజులు కూడా గడవలేదని ఇచ్చిన ప్రతి హామీని తప్పక అమలు చేస్తామని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లా నవాబుపేట మండలంలోని కొల్లూరులోని చింతలపురి చిన్మయ స్వామి మఠం ఆలయ ముఖద్వారాన్ని ప్రారంభించారు. పదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఆటో కార్మికులకు ఒక్క పథకం తీసుకురాలేదని, కానీ హరీశ్‌రావు ప్రస్తుతం ఆటో కార్మికులను రెచ్చగొడుతున్నాడని ఆరోపించారు. శ్వేతపత్రాన్ని స్వేద పత్రం పేరున విడుదల చేశారని, వాళ్లేమన్న చమటోడ్చి కట్టారా తెలంగాణ ప్రజల సొమ్మే కదా, ప్రభుత్వ సొమ్మే కదా స్పష్టం చేశారు. కేంద్రం నుంచి ఎన్ని నిధులు తెచ్చారో, ఏం ప్రాజెక్టులు పూర్తి చేశారో ప్రజలకు చెప్పాలన్నారు. ప్రజలతోని తిరస్కరించబడ్డ తర్వాత కూడా ఇంకా అహంకారంగా మాట్లాడడం బీఆర్ఎస్ నాయకులకే చెల్లుతుందన్నారు. బీఆర్ఎస్ హయాంలో సాండ్, ల్యాండ్, మైనింగ్ మాఫియా పేరుతో కోట్లు సంపాదించారని బాధితులు ఎవరైనా ఫిర్యాదు చేయాలని ప్రతి సొమ్మును కక్కిస్తామన్నారు. ప్రతిపక్షాలు ఓపిక పట్టాలని చెప్పారు. కొందరు మహిళల ఉచిత ప్రయాణం వొద్దని కోర్టును ఆశ్రయించారని ఉచిత ప్రయాణం ఇష్టంలేని వారు టికెట్ తీసుకొని ప్రయాణం కొనసాగించవచ్చని స్పష్టం చేశారు. ఇప్పటికే 9కోట్ల మంది మహిళలు జీరో టికెట్ ద్వారా ఉచిత ప్రయాణం చేశారని వెల్లడించారు.

# ప్రాణం తీసిన వివాహేతర సంబంధం

### గుర్తుతెలియని మహిళ హత్య కేసును ఛేదించిన పోలీసులు

### వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ కోటిరెడ్డి

**వికారాబాద్, జనవరి 19, ప్రభాతవార్త:** వివాహేతర సంబంధం ఓ మహిళ ప్రాణం బలిగొంది. ఆ సంబంధం పెట్టుకున్న వాడే మహిళ పాలిట కాలయముడయ్యాడు.




మీడియా సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డి

వికారాబాద్ జిల్లా వికారాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గుర్తుతెలియని మహిళ దారుణ హత్య జరిగిన విషయం తెలిసిందే. ఈ కేసును వికారాబాద్ పోలీసులు కేవలం రెండురోజుల్లో ఛేదించారు. శుక్రవారం ఈ కేసు విషయమై జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డి వికారాబాద్ పోలీస్‌స్టేషన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. చేవెళ్ల మండలకేంద్రానికి చెందిన ఎర్రొల్ల అనుసూయ(35) భర్త నర్సిములు కొన్నేళ్ల క్రితం చనిపోయాడు. ఆమెకు సంతానం లేదు. ఇదిలా ఉండగా.. ధారూరు మండలం రాజాపూర్‌కు చెందిన అవుసుపల్లి బాబుతో ఆమెకు పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం వివాహేతర సంబంధానికి దారితీసింది. మృతు రాలు అనుసూజకు అవుసుపల్లి బాబు అడిగినప్పుడల్లా డబ్బులు ఇచ్చేవాడు. అయితే తాను ఇచ్చిన డబ్బు తిరిగి ఇవ్వాలని అనుసూయను బాబు అడగ టంతో అప్పటి నుంచి బాబును దూరంపెట్టింది. దాంతో ఆమెను చంపాలని భావించి ఈ నెల 15న వికారాబాద్‌కు రప్పించి పులిమద్ది అటవీప్రాంతానికి తీసుకెళ్లాడు. అక్కడ ఇద్దరు కలిసి మద్యం తగాక గొడవపడ్డారు. దాంతో ఆగ్రహించిన బాబు, అనుసూజను కొట్టిచంపాడు. తర్వాత మృతురాలు ఒంటిపై ఉన్న వెండికడియాలు, చెవులకున్న కమ్మలు, సెల్‌ఫోన్ తీసుకుని పరారయ్యాడు. గుర్తుతెలియని మహిళ దారుణ హత్యగా కేసు నమోదు చేసుకున్న వికారాబాద్ పోలీసులు, డిఎస్పీ నర్సిములు ఆధ్వర్యంలో దర్యాప్తు చేపట్టి నిందితుడిని పట్టుకుని విచారించగా నేరాన్ని ఒప్పుకున్నట్లు ఎస్పీ తెలిపారు.

# కొత్త మొక్కను కనుగొన్న వనపర్తి విద్యార్థి భరత్‌సింహా

### ఆండ్రోగ్రాఫిస్ థేనియెన్సిస్‌గా నామకరణం



ఆండ్రోగ్రాఫిస్ థేనియెన్సిస్ మొక్క, ఇన్‌సెట్‌లో భరత్

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 19, ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా వీపనగండ్ల మండలం కల్వరాల గ్రామానికి చెందిన పి.భరత్ సింహ యాదవ్ ఒక కొత్త మొక్కను కనుగొన్నాడు. తమిళనాడు రాష్ట్రంలో మధురైలోని మధుర కాలేజ్‌లో ప్రొఫెసర్ కరుప్పుసామి ఆధ్వర్యంలో వృక్షశాస్త్రంలో పరిశోధనలు చేస్తున్న భరత్ యూనివర్సిటీ సమీపంలోని అటవీ ప్రాంతంలో దాదాపు 1600మొక్కలపై రీసెర్చ్ చేసినట్లు తెలిపారు. అందులో ఒక నూతన మొక్కను కనుగొని ఆండ్రో గ్రాఫిస్ థేనియన్సిస్ అని పేరు పెట్టారు. దాంతో పాటు ఇంకో మొక్కను కూడా పరిశీలన చేసినట్లు చెప్పారు. అయితే దానికి ఇంకా పేరు నామకరణం కాలేదని తెలిపారు. ఇదే కాక మొట్టమొదట తెలంగాణలో పాముల మీద కూడా రీసెర్చ్ చేసినట్లు తెలిపారు. పాములను పట్టుకునే విధానం ఎన్ని రకాల పాములు ఉన్నవి వాటి యొక్క పూర్తి విశేషాలు ఏమిటి అనే దాని పైన కూడా మొదటగా రీసెర్చ్ చేసినట్లు తెలిపారు. భరత్ పశ్చిమ కనుమల్లోని అంతరించిపోతున్న మొక్కల జీవిత చక్రం అనే అంశంపై పరిశోధనలు చేస్తున్నారు. సాధారణంగా ఆండ్రోగ్రాఫిస్ జాతికి చెందిన మొక్కలు బంగ్లాదేశ్, భారతదేశం, మయాన్మార్, నేపాల్, శ్రీలంక, పశ్చిమ హిమలయాలలో విస్తరించి ఉంటాయని తెలిపారు.

# పుప్పాలగూడ మదర్సాలో దారుణం

### సహవిద్యార్థి చేతిలో రఖీమ్ హతం

**హైదరాబాద్ (నార్సింగి), జనవరి 19, ప్రభాతవార్త :** మణికొండ మున్సిపల్ పరిధిలోని పుప్పాలగూడ మదర్సాలో దారుణం జరిగింది. తోటి విద్యార్థి దాడిలో రఖీమ్ (17) తీవ్ర గాయాల పాలై దుర్మణం చెందాడు. నార్సింగి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బిహార్ ఇస్లాంపూర్‌కు చెందిన రఖీమ్(17) తనతోపాటు మదర్సాలో చదువుతున్న మరో విద్యార్థితో ఫేస్‌బుక్ స్టేటస్ ఫొటోల విషయమై గొడవ పడ్డాడు. పరస్పరం దాడి చేసుకున్నారు. ఈ ఘటనలో రఖీమ్ తీవ్రంగా గాయపడగా సిబ్బంది గమనించి గోల్కొండ ఆసుపత్రికి తరలించగా అప్పటికే చనిపోయాడని వైద్యులు ధృవీకరించారు. నార్సింగి పోలీసులు బాలుడి మృతదేహాన్ని ఉస్మానియా మార్చురీకి తరలించారు. ఈ మేరకు దాడికి పాల్పడిన విద్యార్థిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# బాలికపై కత్తితో దాడిచేసిన బాలుడు ఆత్మహత్య



రమణ (ఫైల్)

**హైదరాబాద్, జనవరి 19, ప్రభాతవార్త :** పుట్టినరోజు నాడే తీవ్రవిషాదం. ప్రేమించలేదన్న కోపంతో బాలికపై కత్తితో దాడి చేసిన బాలుడు శవమై తేలాడు. శుక్రవారం అతని పుట్టినరోజు కావడంతో ఒకరోజు ముందుగానే ఆమె సమక్షంలో కేక్ కట్‌చేయాలని ఆశ పడ్డాడు. అయితే అందుకు ఆమె నిరాకరించింది. దీంతో కోపంతో గురువారం సాయంత్రం ఆమెపై కత్తితో దాడిచేశారు. దీంతో విషయం పోలీసులకు తెలియడంతో పోలీసులు తనను కొడుతారని, చంపేస్తారేమోననే భయంతో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విద్యానగర్ రైల్వే పట్టాలపై తలలేకుండా మొండంతో ఉన్న అతని మృత దేహాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటన అంబర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో జరగడంతో ఈస్ట్ జోన్ డిసిపి సాయిశ్రీ కీలక అంశాలను వెల్లడించారు. బాగ్అంబర్‌పేట, తురాబ్‌నగర్‌కు చెందిన అంజయ్య కుమారుడు రమణ (16) అదే ప్రాంతానికి చెందిన ఓ బాలికతో ప్రేమను పెంచుకున్నాడు. వీరిద్దరు ఒకే పాఠశాలలో పదో తరగతి చదువుకున్నారు. ప్రస్తుతం వీరిద్దరు వేరువేరు కళాశాలల్లో ఇంటర్మీడియట్ చదువుతున్నారు. కాగా రమణ తన ప్రేమను బాలిక తిరస్కరిం చింది. ఈక్రమంలోనే గురు వారం రాత్రి బాలిక నివాసానికి వెళ్లి ట్యూషన్‌లో ఉన్న బాలికపై కత్తితో పొడిచాడు. అడ్డొచ్చిన ఆమె పెద్దమ్మ కూతురును కూడా పొడిచి గాయ పర్చాడు. కత్తిని అక్కడే పడేసి పారిపోయాడు. గాయపడ్డ వారిని చికిత్స నిమిత్తం హుటాహుటిన విద్యానగర్‌లోని ఆంధ్రమహిళా సభ ఆసుపత్రికి తరలించారు.ప్రస్తుతం కత్తిపోట్లకు గురైన ఇద్దరు బాలికలు ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటు న్నారు.అయితే బాలికలపై దాడికి పాల్పటడంతో అంబర్‌పేట పోలీసులు కేసు నమోదు చేశారు. దీంతో పోలీసులు ఎక్కడ తీసుకెళ్లి కొడుతారో.. చంపేస్తారేమోననే భయంతో రమణ రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నట్లు భావిస్తున్నారు పోలీసులు. ఈ ఘటనపై కాచిగూడ రైల్వే ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. గురువారం అర్ధరాత్రి విద్యానగర్–జామై ఉస్మానియా రైల్వే స్టేషన్ల మధ్య బలవన్మరణానికి పాల్పడినట్లు వెల్లడించారు.

# బిసిల బడ్జెట్‌ను రూ. 20 వేల కోట్లకు పెంచండి

### డిప్యూటీ సిఎం భట్టివిక్రమార్కకు ఎంపి.ఆర్.కృష్ణయ్య వినతి



భట్టివిక్రమార్కకు వినతిపత్రం ఇస్తున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జ కృష్ణ తదితరులు

**హైదరాబాద్, జనవరి 19, ప్రభాతవార్త:** వచ్చే ఆర్థిసంవత్సరంలో బిసిల బడ్జెట్‌ను 20వేలకోట్లకు పెంచాలని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య డిప్యూటీ సిఎం, ఆర్థికశాఖ మంత్రి మల్లు బట్టివిక్రమార్కను కోరారు. ఈమేరకు శుక్రవారం తన ప్రతినిధి బృందంతో సచివాలయంలోని మంత్రి ఛాంబర్‌లో మార్యదపూర్వకంగా కలిసి రాష్ట్రంలోని 14ప్రధాన డిమాండ్లపై చర్చించారు. ఈసందర్భంగా కృష్ణయ్య కాంగ్రెస్ ప్రభుత్వం బిసిలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని కోరినట్లు తెలిపారు.

ముఖ్యంగా బిసి కార్పొరేషన్ సబ్సిడీ రుణాలకు 4వేలకోట్లు బడ్జెట్ కేటాయించాలని బిసి బంధు పథకం పెట్టాలన్నారు. అలాగే ఎంబిసి కార్పొరేషన్ ఏర్పాటు చేసి బిసి కులాల నిష్పత్తిలో బడ్జెట్ కేటాయించాలని కోరామన్నారు. అలాగే ఇంజనీరింగ్, డిగ్రీ,ఇంటరన తదితర కాలేజీ కోర్సులు చదివే బిసివిద్యార్థులకు మొత్తం ఫీజుల స్కీంను పునరుద్దరించాలని పెరిగిన ధరల ప్రకారం మెస్‌ఛార్జీలు, స్కాలర్‌షిప్‌ను పెంచాలని కోరామన్నారు. అలాగే విదేశీ విద్యస్టైఫండ్ స్కీంకు దరఖాస్తు చేసుకున్న వారందరికీ చెల్లించేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. కావున డిప్యూటీ సిఎం చొరవ తీసుకుని బిసిల బడ్జెట్‌ను పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, నీల వెంకటేష్, కోట్ల శ్రీనివాస్, పి.సుధాకర్, రేగుల మధుసూధన్, టి.రాజ్‌కుమార్, రాజేందర్, పృథ్వీగౌడ్, మోడీరాందేవ్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ వర్సిటీ భూములను హైకోర్టు నిర్మాణానికి ఇవ్వొద్దు

### సిపిఎం రాష్ట్ర కమిటీ

**హైదరాబాద్, జనవరి 19, ప్రభాతవార్త:** హైకోర్టు నిర్మాణానికి వ్యవసాయ విశ్వవిద్యాలయం భూములను ఉపయోగించవద్దని సీపీఐఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఇతర భూముల్లో హైకోర్టు నిర్మాణం చేపట్టాలని రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని కోరింది. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాల యం, కొండా లక్ష్మణ్ బాపూజీ హార్టీకల్చర్ విశ్వవిద్యాలయానికి చెందిన 100 ఎకరాల భూమిని హైకోర్టు నిర్మాణానికి కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో నంబర్ 55ను గత నెల 21న జారీ చేసిందని పేర్కొంది.

ఈ జీవోను తక్షణమే రద్దు చేయాలని, వ్యవసాయ విశ్వవిద్యాలయం భూముల్లో కాకుండా ఇతర భూముల్లో హైకోర్టు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేసింది.

# వడ్డీ చెల్లింపులకే రూ. 40 వేల కోట్లు!

## రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారు

## ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం

## టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు




శుక్రవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

**హైదరాబాద్, జనవరి 19, ప్రభాతవార్త:** ఏడు లక్షల కోట్ల రూపాయల అప్పులు చేసి తెలంగాణను అప్పులకుప్పగా మార్చి బడ్జెట్‌లో 40వేల కోట్ల రూపాయలు వడ్డీలు కట్టడానికి పోతుందని మీరు బంగారు పళ్ళెం ఏం అప్పగించలేదు అందుకే తెలంగాణకు పెట్టుబడి తీసుకురావడంలో భాగంగానే పారిశ్రామికవేత్త ఆదానితో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కలిశారని ఎక్సైజ్,ప్రోహిబిషన్, పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శుక్రవారం గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్‌లో ప్రతి బిల్లుకు మద్దతు ఇచ్చిందని ఇరుపార్టీల స్నేహాన్ని ప్రజలు అర్థం చేసుకోవడం వల్లే వేల కోట్ల రూపాయలు కుమ్మరించినా శాసనసభ ఎన్నికలలో గులాబి పార్టీ గెలవలేదని కృష్ణారావు ఎద్దేవా చేశారు. 2018 ఎన్నికలపుడు బిఆర్ఎస్ చాలా హామీలు ఇచ్చి అమలు చేయలేదని, అప్పుడు విపక్షాలు రెండేళ్ళ తరువాత టిఆర్ఎస్‌ను విమర్శిస్తే పసికందును విమర్శిస్తున్నారని వాపోయారని జూపల్లి గుర్తుచేశారు. ఎన్నికల్లో ఓడినా బిఆర్ఎస్ నాయకులకు ఇంకా జ్ఞానోదయం అవడంలేదని ఆయన విమర్శించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం హామిలు ఇచ్చి మోసం చేయడం వల్ల కర్రుకాల్చి వాత పెట్టారని ఆయన తెలిపారు. బిఆర్ఎస్ నాయకుల అహంకారం, కుటుంబపాలనతో ప్రజలు విసిగి వేసారి పోయారని అందుకే కాంగ్రెస్‌కు పట్టం కట్టారు. బిఆర్ఎస్ పదేళ్ళు అధికారంలో వుండి దళితులకు మూడెకరాల భూమి, ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్, కెజిటు పిజి ఉచిత విద్య డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు వంటి హామిలు అమలు చేయలేదని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామి నెరవేర్చుతుంది,ఆరుగ్యారెంటీలు అమలు చేసి తీరుతామని జూపల్లి ఖరాఖండిగా తెలిపారు.కాంగ్రెస్ పార్టీ ట్రాక్‌రికార్డు ప్రజలకు తెలుసు, మిగితా రాష్ట్రాలలో ఇచ్చిన హామిలు కూడా ఇక్కడ అమలు చేస్తున్నాం అని ఆయన తెలిపారు. ప్రజాపాలనకు అనూహ్య స్పందన వచ్చింది ప్రజలు ఇచ్చిన ప్రతి విన్నపం డిజిటలైజేషన్ చేస్తున్నాం ఈ ప్రక్రియ తరువాత ఆరుగ్యారెంటీలు అమలు చేస్తాం అని అన్నారు. ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టిన వెంటనే రేవంత్‌రెడ్డి రెండు హామీలు నెరవేర్చారు.మహిళలకు ఫ్రీబస్సు సౌకర్యం తో అనూహ్యస్పందన లభించింది అని ఆయన తెలిపారు. రెండు పథకాలు అమలు చేస్తేనే బిఆర్ఎస్ ఇంతగా భయపడుతోందని మిగితా హామిలు అమలు పరిస్తే తెలంగాణలో బిఆర్ఎస్ ఉనికి లేకుండా పోతుందనే భయంలో ఉన్నారని ఆయన అన్నారు. బిఆర్ఎస్ నాయకులు హరీశ్‌రావు, కెటిఆర్‌లు పగటి కలులు కంటున్నట్లు కాంగ్రెస్ పార్టీ పై ప్రజలు తిరుగుబాటు చేయరని మంత్రి జూపల్లి ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ హామీలు అమలు చేయదని ప్రజలు తిరుగబడితే కాంగ్రెస్ పార్టీ గల్లంతు అవుతుందని ఆరునెలలో తిరుగుబాటు వస్తుందని కెటిఆర్,హరీశ్‌రావు ఏదో ఏదో మాట్లాడుతున్నారని ఎవరి పార్టీ భవిష్యత్‌లో గల్లంతు అవుతుందో చూద్దామని ఆయన సవాల్ విసిరారు. ఇప్పటికే ఆ పార్టీ ఖాళీ అవుతుంది.స్థానికసంస్థలల్లో ఆ పార్టీ ప్రతినిధులే అవిశ్వాసలు పెడుతున్నారు. పార్లమెంట్ ఎన్నికల తరువాత ఆపార్టీ కనుమరుగు అవడం ఖాయం అని ఆయన అన్నారు.పదేళ్ళ బిఆర్ఎస్ పాలనలో అవినీతి అక్రమాలు కాళేశ్వరం తో పాటు ఇతర సాగునీటి పేరుతో కమీషన్ల కోసం ప్రజాధనాన్ని దోచుకున్నారు,నిధులు దుర్వినియోగం చేశారు అని ఆయన ఆరోపించారు. మిషన్ భగీరథలో పెద్ద కుంభకోణం జరిగింది. పదేళ్ళ బిఆర్ఎస్ పాలన అక్రమాలపై విచారణ చేయిస్తాం. కృష్ణానదిలో నిండుగా నీరు ఉన్నప్పుడు సాగునీరు ఇవ్వని మీరు ఈ యేడాది వర్షాలు లేకపోయినా నాగార్జునసాగర్,శ్రీశైలంలో నీరు అడుగంటినా రెండో పంటకు నీరు ఇవ్వాలని అనడం తగదని అన్నారు.

## హైకోర్టుల్లో కోర్టు ప్రొసీడింగ్స్‌ను వర్చువల్‌గా అందరూ చూసే అవకాశం కల్పించాలి

### హైకోర్టులకు సిజెఐ డివై చంద్రచూడ్ సూచన

**హైదరాబాద్, జనవరి 19, ప్రభాతవార్త:** హైకోర్టు ప్రొసీడింగ్స్‌ను కేసుకు సంబంధించిన న్యాయవాదులే కాకుండా అందరూ న్యాయవాదులు కూడా వర్చువల్‌గా పరిశీలించే అవకాశం కల్పించాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ సూచించారు. ఈ మేరకు శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు. హైకోర్టులే గాక ట్రిబ్యునల్స్‌లో జరిగే విచార ణలను వర్చువల్‌గా అందరు న్యాయవాదులు చూసే అవకాశం కల్పించాలని దాఖలైన బ్యాచ్ పిటిషన్లను సిజేఈ ధర్మాసనం విచారించింది.

వర్చువల్‌గా కేసుల విచారణను పరిశీలించడాన్ని హక్కుగా పరిగణించాలని అభ్యర్తిస్తూ ఈ పిటిషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా గతంలో జరిగిన విచారణ సందర్భంగా నియమించిన అమికస్ క్యూరీ న్యాయవాదుల అభిప్రాయాలపై ధర్మాసనానికి నివేదిక సమర్పించారు. ఈ సందర్భంగా సిజేఐ మాట్లాడుతూ, వర్చువల్‌గా కేసుల విచారణకు సంబంధించి మౌలిక సదుపాయాలు సమకూర్చుకోవాలని ఆదేశిస్తామని హామీ ఇచ్చారు.

అదే విధంగా ఈశాన్య భారత్‌లో ఉన్న కోర్టులకు ఇంటర్నెట్ సదుపాయం కల్పించాలని కేంద్ర సమాచార, సాంకేతిక మంత్రిత్వ శాఖను ఆదేశించింది. తదుపరి విచారణను వాయిదా వేసింది.

## కొనసాగుతున్న డ్రగ్స్ కంట్రోల్ దాడులు

### అంబర్‌పేట్‌లో లైసెన్స్, అమ్మకాల అనుమతులు లేని ఔషధాల పట్టివేత

**హైదరాబాద్, జనవరి 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలో నకిలీ ఔషధాలు, లైసెన్స్ లేకుండా అమ్ముతున్న ఔషధాలపై డ్రగ్స్ కంట్రోల్ విభాగం దాడుల పరంపర కొనసాగుతూ నే వుంది. ఈ క్రమంలో నగరంలోని అంబర్‌పేట్‌లో గల ఆజాద్‌నగర్‌లో ఎటువంటి అనుమలులు, లైసెన్స్ లేకుండా కొనసాగుతున్న గోదాముపై డ్రగ్స్ కంట్రోల్ విభాగ ం అధికారులు దాడులు నిర్వహించారు. రెండు రోజుల పాటు కొనసాగిన ఈ దాడుల్లో తెలంగాణలో ప్రభుత్వ విభాగాలకు సరఫరా చేయాల్సిన ఔషధాలతో పాటు, ఇతర రాష్ట్రాలకు పంపాల్సిన ఔషధాలు కూడా వున్నాయి. వీటిలో యాంటి బయోటిక్స్‌తో పాటు అనేక రకాల సిరప్‌లు, గ్యాస్ట్రిక్ ఔషధాలు, ఇతర మందులు వున్నాయి. ఈ ఔషధాలు ఢిల్లీ, హిమాచల్ ప్రదేశ్‌లలో గల పార్మా కంపెనీల్లో తయారైనట్లుగా వుంది. ఈ గోదాము నిర్వాహకుడు మహమ్మద్ బషీర్‌ను వీటిపై ప్రశ్నించగా అతగాడు ఎలాంటి వివరాలు తెలపకపోగా నీళ్ల నమిలాడు. ఔషధాలు నిలువ వుంచేందుకు అతని గోదాముకు ఎలాంటి లైసెన్స్ లేదు. ఇదే సమయంలో అతని గోదాముల్లో వున్న ఔషధాలకు సంబంధించిన ఎలాంటి పత్రాలు కూడా లేవు.

దీంతో ఈ గోదాములో లభించిన ఔషధాలన్నీ నకిలీవి, లేదా తప్పుడువిగా డ్రగ్స్ కంట్రోల్ భావిస్తోంది. వీటిని జప్తు చేయడంతో పాటు గోదాము యజమాని బషీర్‌ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. వీటి విలువ 20.52 లక్షల రూపాయలుగా తేలింది. డ్రగ్స్ కంట్రో ల్ బోర్డు ఐజి కమలాసన్ రెడ్డి నేతృత్వంలో ఈ దాడులు జరిగాయి.

## మార్కెట్‌లోకి ఎల్ఐసీ కొత్త ప్లాన్ జీవన్‌ధార




**హైదరాబాద్, జనవరి 19, ప్రభాతవార్త:** ఎల్ఐసి కొత్త ప్లాన్ జీవన్ ధార 11ను మార్కెట్‌లోకి ప్రవేశపెట్టింది. ఎల్ఐసీ చైర్‌పర్సన్ సిద్దార్థ మొహంతి ఈ పథకాన్ని శుక్రవారం ముంబాయిలో ప్రారంభించారు. ఈ పథకం ఈ నెల 22 నుండి అమ్మకానికి అందుబాటులో ఉంటుందని ఒక ప్రకటనలో తెలిపింది. వ్యక్తిగత పొదుపు, యాన్యుటీ ప్లాన్‌తో కనీసం 20 సంవత్సరాలు కనీస వయస్సు ఉండాలి. 11 యాన్యుటీ ఎంపికలు అందుబాటులో ఉన్నాయని, యాన్యుటీ ప్రారంభం నుండి హామీ ఇవ్వబడుతుందని తెలిపింది. అధిక వయసుస్లఓ అధిక వార్షిక వడ్డీ రేట్లు, వాయిదా వ్యవధిలో లైఫ్ కవర్ అందుబాటులో ఉంటుంది. రెగ్యులర్ లేదా సింగిల్ ప్రీమియం, సింగిల్ లైఫ్ యాన్యుటీ, జాయింట్ లైఫ్ యాన్యుటీ, అందుబాటులో ఉన్న వాయిదా కాలం 5 నుండి 15 సంవత్సరాల వరకూ రెగ్యులర్, సింగిల్ ప్రీమియంలో అవసరాలకు అనుగుణంగా యాన్యుటీ చెల్లింపులు ఉంటాయని వివరించింది.

## ఎస్సీ వర్గీకరణకు కమిటీ ఏర్పాటు

### ఉత్తర్వులు జారీ చేసిన కేంద్రం

**హైదరాబాద్, జనవరి 19, ప్రభాతవార్త:** కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం సందర్భంగా తెలంగాణ వేదికగా ఇచ్చిన హామీ మేరకు ఎస్సీ వర్గీకరణకు కమిటీని ఏర్పాటు చేస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. కేంద్ర కేబినెట్ సెక్రటరీ రాజీవ్ గౌబా నేతృత్వంలో కమిటీని ఏర్పాటు చేసింది.

ఈ కమిటీలో ఐదుగురు ప్రముఖులు సభ్యులుగా ఉంటారు. కేంద్ర హోం శాఖ, న్యాయ శాఖ, గిరిజన, సామాజిక, న్యాయ శాఖల కార్యదర్శులు ఈ కమిటీలో సభ్యులుగా ఉంటారు. కాగా తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన దళిత దండోర సభకు ప్రధానమంత్రి మోదీ ముఖ్య అతిధిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఎస్సీ వర్గీకరణకు కమిటీని ఏర్పాటు చేస్తానని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) చీఫ్ మందా కృష్ణమాదిగకు అదే సభలో ప్రధాని హామీ ఇచ్చారు. దీంతో ఇచ్చిన హామీ మేరకు కమిటీని ఏర్పాటు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు.

## బిసి గురుకులాల్లోని అగ్రికల్చర్ డిగ్రీ కోర్సుల్లో ప్రవేశానికి 24న కౌన్సెలింగ్

**హైదరాబాద్, జనవరి 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని బీసీ గురుకుల విద్యాసంస్థల సొసైటీలోని వనపర్తి, కరీంనగర్ అగ్రికల్చర్ మహిళా కాలేజీల్లో బీఎస్సీ(ఆనర్స్) అగ్రికల్చర్ కోర్సులో ప్రవేశానికి ఈ నెల 24న రాజేంద్రనగర్‌లోని అగ్రికల్చర్ యూనివర్సిటీలో కౌన్సెలింగ్‌ను నిర్వహించనున్నట్టు బీసీ గురుకుల సొసైటీ కార్యదర్శి డాక్టర్ మల్లయ్య బట్టు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంసెట్-2023లో ఉత్తీర్ణత సాధించిన వారు కౌన్సెలింగ్‌కు హాజరుకావాలని సూచించారు. ఎంసెట్‌లో వచ్చిన ర్యాంక్‌తోపాటు గురుకుల అగ్రికల్చర్ డిగ్రీ కాలేజ్ సీట్ కోసం దరఖాస్తు చేసుకున్న వారే ఈ కౌన్సెలింగ్‌కు హాజరు కావాలని సూచించారు.

## కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి సెర్బియా ఆహ్వానం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 19:** భారత పర్యాటక శాఖ మంత్రి కిషన్‌రెడ్డికి సెర్బియా పర్యటనకు రావాల్సిందిగా ఆహ్వానం అందింది. ఈ ఏడాది ఫిబ్రవరి 22 నుంచి 25 వరకు బెల్‌గ్రేడ్‌లో జరిగే 45వ ఇంటర్నేషనల్ టూరిజం ఫెయిర్‌కు హాజరు కావాలని ఆ దేశ పర్యాటక శాఖ మంత్రి హుసేన్ మెమిక్ ఆహ్వానం పంపించారు. యూరప్,సెర్బియా ప్రాంతంలో పర్యాటక రంగాభివృద్ధికి జరిగే అతి పెద్ద ఈవెంట్ ఇది. గత 30 ఏళ్లుగా ఈ కార్యక్రమం జరుగుతోండగా ఈసారి 'అడ్వెంచర్ బిగిన్స్ హియర్' అనే థీమ్‌తో జరగనుంది. వివిధ దేశాల నుంచి పర్యాటక శాఖల మంత్రులు,ఈ రంగానికి సంబంధించిన భాగస్వామ్య పక్షాలు,పెట్టుబడిదారులు ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొననున్నారు.

## జెన్కో అధికారుల మెడకు యాదాద్రి పవర్

### అనుకూలమైన వారికే రూ.20 వేల కోట్ల పనులు

### రూ.28 వేల నుండి 55 వేల కోట్లకు చేరిన వ్యయం

### భూముల పరిహారం చెల్లింపులోనూ భారీ అక్రమాలు

### నిర్మాణ అనుమతులకై ఫిబ్రవరి 20న మళ్లీ ప్రజాభిప్రాయం

**హైదరాబాద్, జనవరి 19, ప్రభాతవార్త:** యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టు నిర్మాణం విషయంలో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలకు సంబంధించి తెలంగాణ విద్యుత్ ఉత్పత్తి సంస్థ జెన్‌కోలోని పలువురు అధికారుల పీకకు చుట్టు కుంటోంది. థర్మల్ ప్లాంట్ నిర్మాణ అంచానా వ్యయం 28 వేల కోట్ల రూపాయల నుండి 55 వేల కోట్ల రూపాయలకు పెంచడం వెనక అవినీతి ఆరోపణలు వచ్చాయి. ఇందులో భాగంగా విద్యుత్ బాయిలర్ల నిర్మాణం, ఇతర పనుల కోసం దాదాపు 20 వేల కోట్ల రూపాయల విలువైన టెండర్లను తమకు కావాల్సిన సంస్థలకు దక్కే విధంగా జెన్కోలోని కొందరు అధికారులు కీలక పాత్ర వహించారనేదానిపై విజిలెన్స్ అధికారులు దృష్టి సారించడం సంచలనంగా మారింది. అలాగే భూ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లింపులోనూ మరికొందరు అధికారుల పాత్ర ఉన్నట్లు తెలుస్తోంది. పట్టా భూములు కోల్పోతున్న నిర్వాసితులకు పరిహారం చెల్లింపులో బినామీల వ్యవహారం చోటు చేసుకుంది. ఇందులో కొందరు రెవెన్యూ, ప్రజా ప్రతినిధుల ప్రమేయం కూడా ఉందని ఇప్పటికే ఆరోపణలు ఉన్నాయి. కాగా తెలంగాణ విద్యుత్ ఉత్పత్తి సంస్థ (టిఎస్ జెన్కో) ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా దామరచర్ల మండలంలోని కృష్ణా నదీ పరీవాహక ప్రాంతమైన వీర్లపాలెం వద్ద 4000 మెగావాట్ల సామర్థ్యం కలిగిన యాదాద్రి థర్మల్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్‌ను ఏర్పాటు చేయతలపెట్టారు. ఒక్కొక్కటి 800 మెగావాట్ల సామర్థ్యంతో 5 విద్యుత్ కేంద్రాల నిర్మాణం, బొగ్గు, రిజర్వాయర్, ఇతర ప్లాంట్ అవసరాలు, బూడిద నిల్వలు తదితర వాటి నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం యాదాద్రి పవర్ ప్లాంట్‌కు 4,200 ఎకరాలను కేటాయింపు చేసింది. ప్రాజెక్టు నిర్మాణాం పనులకు 2015 జూన్ 8న అప్పటి సిఎం కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు భూమి పూజ చేశారు. ఈ ప్లాంట్ నిర్మాణానికి గాను మొత్తం 28 వేల కోట్ల రూపాయల మేర వ్యయం అవుతుందని జెన్కో అధికారులు అంచనా వేసి 2017లో పనులు ప్రారంభించారు. ప్లాంట్ ప్రధాన పనులను బీహెచ్ఈఎల్‌కు అప్పగించారు. కాని అనుకున్న సమయానికి ప్లాంట్ల నిర్మాణం పనులు ముందుకు సాగ లేదు. అంచనా వ్యయంతో దాదాపు 80 శాతం మేర నిధులు ఖర్చు చేసినా, నిర్మాణం పనులు 50 శాతం వరకూ జరిగినట్లు సమాచారం. నిర్మాణం పనుల విషయంలో ప్రభుత్వం నుండి నిధులు రాకుండా నిలిచిపోవడతో ప్రాజెక్టును అనుకున్న సమయానికి పూర్తి కాలేదని ఇటీవల డిప్యూటీ సీఎం జరిపిన సమీక్షలో బీహెచ్ఈఎల్ అధికారులు స్పష్టం చేయడం విశేషం. అంతే కాకుండా అనుమతులు రాకపోవడం కూడా మరో కారణంగా తెలిపారు. మరోపక్క ప్రాజెక్టు నిర్మాణం పనులు జాప్యం కావడంతో దీని వ్యయం 55 వేల కోట్ల రూపాయలు పెరిగింది. ఇంత భారీగ స్థాయిలో అంచనా వ్యయం పెంచడం వెనుక పలువురి రాజకీయ నేతలు, జెన్కో అధికారుల ప్రమేయం ఉన్నట్లు విమర్శలు ఉన్నాయి. అలాగే ఈ ప్రాజెక్టు నిర్మాణంలో భూములు కోల్పోతున్న పట్టా కలిగిన నిర్వాసితులకు గరిష్టంగా ఎకరానికి 6.5 లక్షల రూపాయలను పరిహారంగా ఇవ్వాలని నిర్ణయించారు. కాగా పర్యావరణ అనుమతుల కోసం మరోసారి ఫిబ్రవరి 20న ప్రజాభిప్రాయ సేకరణ చేయనుంది. నిర్ణీత గడువులోగా కేంద్రం అనుమతులు ఇవ్వకపోవడంతో తెలంగాణ జెన్కో మళ్లీ ట్రిబ్యునల్‌ను ఆశ్రయించింది. దీంతో నెల రోజుల్లో నిర్ణయం తీసుకోవాలంటూ కేంద్రాన్ని ఆదేశించింది.

## గవర్నర్ తమిళిపై ఎక్స్ ఖాతా హ్యాక్..

### ఐపి అడ్రస్‌ల గుర్తింపు

**హైదరాబాద్, జనవరి 19, ప్రభాతవార్త:** రాష్ట్ర గవర్నర్ తమిళిసై ట్విటర్ ఖాతా ఎక్స్‌ను హ్యాక్ చేసిన నిందితులు వాడిన అడ్రస్‌లను సైబర్ పోలీసులు గుర్తించారు. భారత్‌లోని మూడు వేరు వేరు ప్రాంతాల గల చిరునామాలను వాడి గవర్నర్ ఖాతా ఎక్స్‌ను నిందితులు హ్యాక్ చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఈ వివరాలను పంపాలని ఆయా సర్వీస్ ప్రొవైడర్లను కోరినట్లు సైబర్ పోలీసులు తెలిపారు.

## మాజీ ఎమ్మెల్యే శోభ భర్త గాలన్న కన్నుమూత

**హైదరాబాద్, జనవరి 19, ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బొడిగేశోభ కుటుంబంలో విషాదం నెలకొంది. మాజీ ఎమ్మెల్యే భర్త పీపుల్స్‌వార్ మాజీ నేత గాలన్న శుక్రవారం మృతి చెందారు. కరీంనగర్ లైఫ్‌లైన్ ఆసుపత్రిలో తుదిశ్వాస విడిచారు. ఆయన మృతదేహం స్వగ్రామమైన సైదాపూర్ మండంలోని వెంకటేశ్వరుల పల్లెకు బంధువులు తరలించారు. గత కొంత కాలంగా ఆయన అనారోగ్యంతో బాధపడుతున్నారు.

### రామాలయ ప్రారంభోత్సవ వేళ..

## కెసిఆర్‌కు శ్రీరామ జన్మభూమి ట్రస్ట్ ఆహ్వానం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 19:** ఈనెల 22వ తేదీన అయోధ్యలో జరిగే రామ మందిరం ప్రారంభోత్సవానికి రావాల్సిందిగా బిఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకు శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ తరఫున ఆహ్వానం పంపించారు. దేశ వ్యాప్తంగా అన్ని రాజకీయ పార్టీలకు, ముఖ్యమంత్రులు, మాజీ ముఖ్యమంత్రులు సహా ప్రముఖులందరినీ ట్రస్ట్ ఆలయ ప్రారంభోత్సవానికి ఆహ్వానిస్తున్న విషయం తెలిసిందే. దీంట్లో భాగంగా మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కెసిఆర్‌కు కూడా ఆహ్వానపత్రం పంపించారు. అయితే,ఆయనకు ఇటీవలే తుంటి ఎముక ఆపరేషన్ జరిగినందున కార్యక్రమానికి హాజరయ్యే అవకాశం లేదని పార్టీ వర్గాలు వెల్లడించాయి.

## కాంగ్రెస్ 420 హామీలను అమలు చేసేదాకా విడిచిపెట్టం: మాజీ మంత్రి కెటిఆర్



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 19:** కాంగ్రెస్ పార్టీపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ ఇచ్చింది ఆరు గ్యారంటీలు కాదని, 420 హామీలని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ నోటీకి ఎంత వస్తే అంత అనుకుంటూ హామీలు ఇచ్చారని, అందుకే 420 హామీలను అమలు చేసేదాకా విడిచి పెట్టబోమని తెలిపారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో మెదక్ పార్లమెంటరీ నియోజకవర్గ సన్నాహక సమావేశంలో కెటిఆర్‌తో పాటు మాజీ మంత్రి హరీశ్‌రావు పాల్గొని పార్టీ నేతలతో చర్చించారు. ప్రధాని మోదీ, అదానీ ఒక్కటని విమర్శలు చేసిన రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డి నేడు ఆయనతోనే ఒప్పందాలు కుదుర్చుకున్నారని మండిపడ్డారు. రాహుల్‌గాంధీని నిన్ననే ఆదానీని తిడితే, రేవంత్‌రెడ్డి అదే సమయంలో దావోస్‌లో ఒప్పందం చేసుకున్నారని వ్యంగ్యస్త్రాలు సంధించారు. కెసిఆర్ సిఎంగా ఉన్నంతకాలం అదానీ తెలంగాణలో అడుగు పెట్టలేదని, కానీ కాంగ్రెస్ రాగానే ఎలా అడుగు పెడతున్నాడని కెటిఆర్ ప్రశ్నించారు. నోటికి వచ్చినట్లు మాట్లాడిన కాంగ్రెస్, బిజెపి నాయకుల అసలు రంగు బయటపడుతుందన్నారు. తుమ్మల నాగేశ్వర్‌రావు రుణాలు వసూలు చేయాలని ఆదేశాలు జారీ చేశారు, లేకుంటే కేసులు పెట్టండి అని అంటున్నాడన్నారు. ప్రియాంకగాంధీ నిరుద్యోగ భృతి ఇస్తానని చెబితే, భట్టి విక్రమార్క భృతి ఇస్తామని చెప్పలేదని హరీశ్‌రావు అడిగిన ప్రశ్నకు అసెంబ్లీ సాక్షిగా అబద్ధం చెప్పారన్నారు. ఈ సమావేశంలో సునీతా లక్ష్మారెడ్డి,కడియం శ్రీహరి, మాజీ స్పీకర్లు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, మధుసూదనాచారి,మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు, జెడ్పి చైర్మన్లు, మాజీ చైర్మన్లు,మున్సిపల్ చైర్మన్లు,మాజీ మున్సిపల్ చైర్మన్లు, వివిధ కార్పొరేషన్ల మాజీ చైర్మన్లు పార్టీ ప్రతినిధులు,ఇతర ముఖ్యనేతలు పాల్గొన్నారు.

## శాసనమండలి చైర్మన్‌తో రాష్ట్ర లెజిస్లేచర్ సలహాదారు భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 19:** రాష్ట్ర లెజిస్లేచర్ సలహాదారులుగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ప్రసన్నకుమార్ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డిని శాసనమండలి ప్రాంగణంలోని ఛాంబర్‌లో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డికి ప్రసన్నకుమార్ భారత రాజ్యాంగాన్ని బహూకరించారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్, తెలంగాణ లెజిస్లేచర్ సెక్రటరీ డాక్టర్ వేదాంతం నరసింహాచార్యులు తదితరులు పాల్గొన్నారు.



భార్యను చంపిన భర్తకు ఉరిశిక్ష పడ్డ కేసులో పోలీసులను అభినందిస్తున్న కొత్వాల్ శ్రీనివాస్ రెడ్డి. ఫొటోలో దక్షిణ మండల డిసిపి సాయి చైతన్య తదితరులు

## భార్యను చంపిన భర్తకు ఉరిశిక్ష కేసులో పోలీసులకు కొత్వాల్ అభినందన

**హైదరాబాద్, జనవరి 19, ప్రభాతవార్త:** పాతబస్తీలోని భవానినగర్ పోలీసు స్టేషన్ పరిధిలో భార్యను దారుణంగా హత్య చేసిన ఇమ్రాన్ హుల్ హక్ అనే నిందితుడికి నాంపల్లి కోర్టు ఉరిశిక్ష వేయడం తెలిసిందే. ఈ కేసులో కీలకంగా వ్యవహరించిన భవానినగర్, గోల్కొండ పోలీసులను కొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం బం జారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్‌లో గల తన కార్యాలయంలో అభినందించారు. ఈ కార్యక్రమంలో దక్షిణ మండల డిసిపి సాయి చైతన్యతో పాటు నాలుగవ ఎంఎంసెజె కోర్టు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రావణి, భవాని నగర్ ఇన్‌స్పెక్టర్ రవీందర్, గోల్కొండ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్వాల్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ భార్యను హత్యచేసిన నేరగాడికి కోర్టు ఉరిశిక్ష వేయడం వెనుక పోలీసులతో పాటు న్యాయ విభాగం కృషి ఎంతో వుందని కొనియా డారు. భవిష్యత్తులో కూడా నేరగాళ్లకు కఠిన శిక్షలు పడేలా చూడాలని ఆయన వారిని కోరారు.

# అద్దె బస్సుల యజమానుల సమస్యలు పరిష్కరిస్తాం

## మహాలక్ష్మి పథకానికి సహకరించండి : మంత్రి పొన్నం

**హైదరాబాద్, జనవరి 19, ప్రభాతవార్త :** మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం విజయవంతంగా కొనసాగుతోందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నదని చెప్పారు. శుక్రవారం తెలంగాణ సచివాలయంలో ఆర్టీసీ అద్దె బస్సుల యజమానులు మంత్రి పొన్నంతో సమావేశమయ్యారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని అద్దె బస్సుల యజమానులు స్వాగతించారు. కానీ, తమ బస్సులపై పడుతున్న భారాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రయాణికులు అధికంగా ప్రయాణించడం వల్ల కేఎంపిఎల్‌పై ప్రభావం పడుతున్నదన్నారు. ఆర్టీసీ సంస్థకు చెందిన ప్రయాణికులతో వెళితే 60 రూపాలయ ఖర్చయితే తమ బస్సు 35 రూపాయలు మాత్రమే అవుతుందని తెలిపారు. గతంలో ఉన్న దానికి ప్రస్తుతానికి 2.75 నుంచి 3.00 వ్యత్యాసం కలిగి ఉన్నదనీ, ప్రస్తుతం కిలోమీటర్‌కు ఇస్తున్న 35 రూపాయలకు అదనంగా 2 రూపాయలు పెంచాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహిళలకు అందిస్తున్న ఉచిత ప్రయాణంపై అద్దె బస్సుల యజమానులు సహకారం ఉండాలన్నారు. అద్దె బస్సుల యజమానులతో పదేళ్ల క్రితం చేసుకున్న అగ్రిమెంట్ ప్రకారమే ముందుకు వెళుతున్నామనీ, కొత్త అగ్రిమెంట్ వస్తే కొత్త ప్రతిపాదనలు వస్తాయని చెప్పారు. కేఎంపీఎల్ విషయంపై ఆర్టీసీ కమిటీలో చర్చిస్తామనీ, ఇన్సూరెన్స్ ఒపీనియన్ కూడా తీసుకుంటామన్నారు. అద్దె బస్సుల యజమానులు ఎప్పుడైనా తనను కలవొచ్చని చెప్పారు. ప్రభుత్వంలో మీరంతా భాధ్యతగా ఉండాలనీ, అద్దె బస్సుల యజమానుల సమస్యలపై 4 లేదా 5 రోజుల్లో కలిసి మరోసారి సమావేశానికి పిలుస్తామని తెలిపారు. సమావేశంలో అద్దె బస్సుల యజమానుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు మధుకర్ రెడ్డి, మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు. కాగా, జాతీయ స్థాయి ఫెన్సింగ్ పోటీలో బీసీ గురుకుల విద్యార్థులు బంగారు పతకం సాధించడం పట్ల మంత్రి పొన్నం హర్షం వ్యక్తం చేశారు.

# ఇది నా అదృష్టంగా భావిస్తున్నా....

**నటుడిగా ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని 50 ఏళ్లు సినీప్రయాణం పూర్తిచేసుకోవటం అదృష్టంగా భావిస్తున్నానని ప్రముఖ నటుడు నరేష్ అన్నారు.. ఇదంతా ప్రేక్షకుల ప్రేమాభిమానాల వలనే సాధ్యమవుతుందన్నారు. నా జీవితకాలం సినీ పరిశ్రమకు సేవ చేస్తానని అన్నారు. నటుడిగా ఆయన సినీ ప్రయాణం 50 ఏళ్లు పూర్తవుతోంది. ఈనేపథ్యంలో ఆయన మీడియాతో మాట్లాడారు.**



**ఈ గోల్డెన్ జూబ్లీ జర్నీ ఎలా అన్పిస్తోంది?**

ఊహ తెలిసినప్పటి నుంచి నాకు తెలిసిందల్లా కృష్ణగారు, అమ్మ విజయనిర్మలగారి మేకప్‌రూమ్, పొద్దున్నే మద్రాసులో వచ్చి కలిసే ప్రజలు, స్టూడియో వాతావరణం, ఇలా వీటి చుట్టూనే పెరిగాను... ఇదే నా జీవితం కావాలని కోరుకున్నాను.. 9వ ఏట పండంటికాపురం.. లాంటి అద్భుతమైన చిత్రంలో అరంగేట్రం చేశాను.. అయితేబాల నటులుగా వచ్చినవాల్లు హీరోలుగా సక్సెస్‌కారని చెబుతుంటారు.. ఈ భయం ఉండేది. అయితే, దాని గురించి పెద్దగా ఆలోచించలేదు.. ఒక్క సినిమా హీరోగా నటిస్తూ చాలని అనుకున్నాను... అనుకోకుండా అమ్మగారి ప్రేమ సంకెళ్లు, జంధ్యాల గారి నాలుగుస్తంభాలాట..ఇలా రెండు సినిమాలు వచ్చాయి.. నాలుగు స్తంభాలతో నాకు అద్భుతమైన కెరీర్ స్టార్ట్ అయ్యింది.. నా ఫస్ట్ ఇన్నింగ్స్‌లో జంధ్యాలగారు, అమ్మ , విశ్వనాధ్, బాపు, రమణ, ఈవివి సత్యనారాయణ, వంశీ, రేలంగి నరసింహారావు వంటివార్లతో కలిసి పనిచేసే అదృష్టం దొరికింది... వీరందరూ నా విజయానికి పునాది వేశారు.. ఈసందర్భంగా అందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ఒక మంచి యాక్టర్ కావాలని పరిశ్రమలోకి వచ్చాను.. ప్రతిసినిమాలో ఏదో ఒక కొత్తదనం ప్రయత్నించాను.. ఎన్నో విజయవంతమైన చిత్రాలు చేశాను. అయితే రాజీపడి సినిమాలు చేయటం నాకు ఇష్టం లేదు.. అద్భు తమైన విజయాలు వచ్చినప్పటికీ నేను అనుకున్న సినిమాలు చేయలేకపోతున్నానే ఒక చిన్న నిరాశతోనే తొలి ఇన్నింగ్స్ ఎండ్ అయ్యింది.. నేను రీల్, రియల్ లైఫ్‌లో కొంచెం అడ్వెంచరస్ పర్సన్‌ను. రిస్కులు తీసుకుంటాను... నా మనసుకి నచ్చింది చేస్తాను. కొంతకాలం రాజకీయాల్లో పనిచేశాను.. తర్వాత సోషల్ సర్వీస్ లోకి వచ్చాను..

ఈ క్రమలో దాదాపు పదేళ్లపాటు పరిశ్రమకు దూరమయ్యాను.. సెకండ్ ఇన్నింగ్స్ పలు వైవిధ్యమైన పాత్రలు వచ్చినపుడు నటుడు ఎస్వీ రంగారావుగారిని స్ఫూర్తిగా తీసుకుని చేశాను.. పరిశ్రమలో ఓర్పు, క్రమశిక్షణ చాలా అవ సరం... ఇవి మా అమ్మగారి నుంచి నేర్చుకున్నాను.. సెకండ్ ఇన్నింగ్స్‌లో మీ శ్రేయోభిలాషి, గుంటూరు టాకీస్, అఆ., దృశ్యం చిత్రాల్లో వైవిధ్యమైన పాత్రలు రావటంతో నాకు పరిశ్రమలో కొత్త మెరుగు వచ్చింది.. సెకండ్ ఇన్నింగ్స్‌లో కొత్త, వైవిధ్యమైన పాత్రలు రావటం ఆనందంగా ఉంది.. ఈ సందర్భంగా, దర్శక, నిర్మాతలకు ధన్యవాదాలు.. ఒక నటుడు పదేళ్లు ఉండటమే గొప్ప.. ఇంతమందికి ధన్యవాదాలు చెబుతూ, 50 ఏళ్లు గడపటం ఆనం దంగా ఉంది... గత ఏడాది సామజవరగన నాకు చాలా మంచి బూస్ట్ ఇచ్చింది.. లీడ్‌రోల్‌లో చేసిన మళ్లీపెళ్లితో పాటు ఓటిటిలో చేసిన ఇంటింటి రామాయణం, మాయాబజార్ మంచి విజయాలు సాధించాయి... ఇన్ని అవకశాలను సద్వినియోగం చేసుకుని విజయవతంగా 50ఏళ్లపూర్తి చేసుకోవటం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాను. ఒక నటుడిగా, ఎలాంటి పాత్రలు చేయాలని అనుకున్నానో దానికి మించిన పాత్రలు వస్తున్నాయి.. కోవిడ్ తర్వాత పెద్ద మార్పు వచ్చింది... తరం మారుతోంది.. నేను అన్నితరాలతో కలసిరాటం అనేది నా అదృష్టం.. ఈ 50వ ఏట నాకు చాలా అరుదైన గౌరవాలు వచ్చాయి. యునైటెడ్ నేషన్స్ 'సర్' నైట్ వుడ్‌తో సత్కరించటం ఒక అరుదైన గౌరవం.. ఇన్ని విజయాలతో పాటు ఇన్ని గౌరవాలు దక్కటం ఒక నటుడికి అరుదుగా జరుగుతుంది.. ఇదంతా ప్రేక్షకుల ప్రేమాభిమానాల వలనే సాధ్యపడింది.

**కృష్ణ, విజయనిర్మల లేని లోటుని ఎలా భర్తీచేస్తున్నారు?**

ఇల్లు ఒక పండగలా ఉండేది... కృష్ణగారు, అమ్మ ఇందిరమ్మగారు రమేష్, ఇంతమంది వెళ్లిపోవటం అనేది దాదాపుగా ఒక డిప్రెషన్‌కు తీసుకెళ్లింది.. ఏదేమైనా వాళ్ల ఆశీస్సులు ఉంటాయని ఎపుడూ నమ్ముతాను. వాళ్ల ఆశయాలను ముందుకు తీసుకెళతామన్నారు. అయితే ఈసక్సెస్‌ను వాళ్లు చూడలేకపోతున్నారనే బాధ మాత్రం మనసులో ఉంటుంది.. వాళ్లని చలా మిస్ అవుతున్నాం..వారు లేని లోటు ఎప్పటికీ ఉంటుంది.

**మళ్లీ రాజకీయాల్లోకి వచ్చే ఆలోయన ఉందా?**

రాజకీయాల్లోకి ఒక సేవాభావంతోవెళ్లాను.. అప్పటికీ ఇప్పటికీ రాజకీయాల్లో చాలా మార్పులు వచ్చాయి. ఇపుడున్న పరిస్థితిలో అటు డైవర్ట్ కావటం కరెక్ట్‌కాదు.. ఏ ప్రభుత్వమనా సినీ పరిశ్రమకు తగిన గౌరవం, ప్రాధాన్యత ఇవ్వాలని కోరుకుంటాను.. నంది అవార్డులను పరిశ్రమ చాలా గౌరవంగా చూస్తుంది. కానీ ఇపుడా అవార్డులను ప్రదానం చేయటం లేదు. ఒకతరం నటులు ఆ అవార్డులను చూడలేదు.. నంది అవార్డు వేడుకని మళ్లీ పునర్నిర్మించాలని కోరుకుంటున్నాను.

**మీ అబ్బాయి నవీన్ కె సలహాలు ఇస్తుంటారా?**

పరిశ్రమలో సక్సెస్, ప్రతిభను బట్టి వస్తుంది.. నవీన్ పరిశ్రమలోకి తనకు తానై వచ్చాడు.. హీరోగా సినిమా చేశాడు.నవీన్‌కు దర్శకుడిగా మంచి భవిష్యత్ ఉంటుందని నమ్ముతున్నాను.

**మీరు ఇంకా చేయాలనుకునే డ్రీమ్ రోల్స్ ఉన్నాయా?**

చాలా ఉన్నాయి. అలాంటివి వస్తున్నాయి కూడా.. ఇపుడునన సామాజిక పరిస్థితుల్లో కొత్తకొత్త పాత్రలు వస్తున్నాయి.. మంచి నెగటివ్ రోల్స్ చేయాలని ఉంది.. అలాంటివి కూడ వస్తున్నాయి.. నేను చేయదగ్గ లీడ్‌రోల్స్‌లో కూడ సినిమాలు చేస్తున్నాను.. మంచి బ్యానర్‌తోపాటు కొత్తవాళ్లతో వస్తున్న ప్రిఫరెన్స్ ఇస్తున్నాను.. కథ, పాత్ర నచ్చితే రెమ్యూనరేషన్ గురించి ఎపుడూ ఆలోచిం చను..

**విజయకృష్ణ గ్రీన్ స్టూడియోస్ గురించి చెప్పండి?**

విజయకృష్ణ గ్రీన్ స్టూడియోను కంప్లీట్ మోడరన్ స్టూడియోగా చేస్తున్నాం.. వర్చువల్ ఫ్లోర్స్ రూపొందించాలనే ఆలోచన కూడ ఉంది. అలాగే త్వరలో మా బ్యానర్‌లో ఒక ప్రొడక్షన్‌ను అనౌన్స్ చేస్తాం.. ఎంతకాలం నటుడిగా ఉంటానో అంతకాల పరిశ్రమకు సేవ చేస్తాను.

**మహేష్‌బాబు,, రాజమౌళి గురించి?**

మహేష్‌కు మాస్, క్లాస్, అన్నివర్గాల్లో ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది., రాజమౌళిగారు ప్రపంచానికి ఇండియన్ సినిమాను పరిచయం చేసిన ఐకాన్... వాళ్ల ఇద్దరి కాంబినేషన్‌లో వచ్చేసినిమా తెలుగు సినీ పరిశ్రమను నెక్ట్స్ లెవల్‌కు తీసుకెళ్తుందని నమ్ముతున్నాను..

**మీ సినిమాల్లో టాప్ 5 అటే ఏం చెబుతారు?**

అలా చెప్పటం కష్టం.. లిస్టు చాలా పెద్దదగా ఉంటుంది (నవ్వుతే), నాలుగుస్తంభాలాట, శ్రీవారికి ప్రేమలేఖ, చిత్రం భళారే విచిత్రం, జంబలకిడి పంభ,, పోలీసు భార్య ఇలా చెబితే చాలా ఉంటాయి.. సెకండ్ ఇన్నింగ్స్‌లో గుంటూరు టాకీస్, సామజవరగమనా. మళ్లీ పెళ్లి, ఇంటింటి రామాయణం,..ఇలా చాలా మంచి చిత్రాలు ఉన్నాయి..



న్యూ ఫొటో షూట్ సీరత్ కపూర్

# వరుణ్‌తేజ్ 'మట్కా' విశేషాలు

మెగా ప్రిన్స్ వరుణ్‌తేజ్, పలాస 1978, శ్రీదేవి సోడా సెంటర్‌ఫేమ్ కరుణకుమార్ దర్శకత్వం వహిస్తున్న మట్కా చిత్రంతో పాన్‌ఇండియన్ అరంగేట్రం చేస్తున్నారు. వైర ఎంటర్‌టైన్ మెంట్స్‌పై నిర్మాత విజయేందర్‌రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి ఎస్‌ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో కలిసి ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో వేసిన భారీసెట్‌లో షూటింగ్ జరుగుతోంది... మట్కా హై బడ్జెట్, అత్యుత్తమ సాంకేతిక ప్రమాణాలతో బిగ్ కాన్వాస్‌పై రూపొందుతోంది.. వరుణ్‌తేజ్‌కి పుట్టినరోజు శుభాకాంక్షలు చెబుతూ, మట్కా ప్రిమైజ్‌ను చూపించటానికి ఓపెనింగ్ బ్రాకెట్ వీడియోను మేకర్స్ విడుదల చేశారు.. కథానాయకుడు గ్రామఫోన్‌లో మ్యూజిక్‌ని ప్లే చేయటంతో ఇది ఓపెన్ అవుతుంది.. ఇది రెండు వేర్వేరు టైమ్‌లైన్‌లలో పాత్రలను ప్రజెంట్ చేస్తుంది.. నవీన్‌చంద్ర గ్యాంగ్‌స్టర్‌గా కన్పించకారు.. పి.రవిశంకర్ పోలీసు ఆఫీసర్‌గా నటించారు.. కథానాయకుడు చైల్డ్‌వుడ్ పోర్షన్‌లోకబడ్డీ ఆడుతూ కన్పించాడు.. అతను గ్యాంబ్లింగ్ మాఫియాకు అధిపతిగా ఎదుగుతాడు.. సిగార్ తాగుతూ ఎవరికో ఫోన్‌లో ప్రామిస్ అనటం ఆసక్తికరంగా ఉంది.. క్లిప్‌లో వరుణ్‌ను పూర్తిగా చూపించనప్పటికీ చాలా పవర్‌ఫుల్ క్యారెక్టర్‌ను పోషించటానికి అతను పూర్తిగా మేకోవర్



అయినట్టు తెలుస్తోంది.. అతని డ్రెస్సింగ్ 80ల నాటి ఫ్యాషన్ స్టయిల్‌ను పోలి ఉంది.. వరుణ్ హావభావాలు, పవర్‌ఫుల్ స్క్రీన్ ప్రజెన్స్‌తో ఇంటెన్స్‌ను తీసుకొచ్చారు. ప్రామిస్ అనే డైలాగ్ బలమైన ప్రభావాన్ని చూపుతోంది.. యావత్ దేశాన్ని కదిలించిన యదార్థ సంఘటనల ఆధారంగా మట్కా కథను రూపొందించారు. 24ఏళ్లుగా సాగే కథతో వరుణ్‌తేజ్ నాలుగు విభిన్నమైన గెటప్‌ల్లో కన్పించనున్నారు. ఈచిత్రంలో నోరాఫతేహి, మీనాక్షి చౌదరి హీరోయిన్లుగా నటించారు.. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో విడుదల కానుంది.

# '90'ఎస్ నా కెరీర్‌లో మరపురానిదిగా నిలిచిపోతుంది: శివాజీ

హీరో శివాజీ, వాసుకి ఆనంద్ సాయి ప్రధాన పాత్రల్లో ఆదిత్య హాసన్ దర్శకత్వంలో రూపొందిన వెబ్‌సిరీస్ 90స్... ప్రతి మధ్యతరగతి కుటుంబాన్ని ప్రతిభింబించే ఈ వెబ్‌సిరీస్‌ను ఎంఎన్‌ఓపీ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రాజశేఖర్ మేడారం, నవీన్ మేడారం నిర్మిస్తున్నారు. ఈటీవి విన్ వేదికగా జనవరి 5 నుంచి స్ట్రీమింగ్ అవుతున్న ఈ వెబ్‌సిరీస్ అన్నివర్గాల ప్రేక్షకుల్ని అలరించి ఘనవిజయాన్ని సాధించింది. ఈనేపథ్యలో యూనిట్‌గ్రాండ్ సక్సెస్‌మీట్ నిర్వహించింది... సక్సెస్‌మీట్‌లో హీరో శివాజీ మాట్లాడుతూ, 90స్.. ఒక్క ఎపిసోడ్ విన్నా ఓకే చేసే కథ ఇది. అంత బావుందన్నారు.. నేను చేసిన



మిస్సమ్మ అప్పటికి ఇండియన్ టాప్ 50 సినిమాల్లో ఒకటిగా నిలిచిందన్నారు.. ఇవాళ ఇండియన్ ఓటిటిలో టాప్5లో ఉండటానికి అన్ని క్వాలిటీస్ ఉన్న వెబ్‌సిరీస్ 90స్ అన్నారు. మంచి యంగ్ టీంత కలిసి ఈసిరీస్ చేశామన్నారు.. ఈ ఒక్క సిరీస్‌తో ఐదు లక్షల సబ్‌స్క్రైబర్స్ రావటం మామూలు విషయం కాదన్నారు.. ఆదిత్య అద్భుతంగా రాశారన్నారు. ఈ సక్సెస్ క్రెడిట్ తదే అన్నారు. 90స్ నా కెరీర్‌లో మొమరబుల్‌గా నిలిచిపోతుందన్నారు. ఇది ఫిలింలా కూడ విడుదల చేస్తారని అనుకుంటున్నానని అన్నారు. మంచి కంటెంట్‌ను ప్రోత్సహించటానికి ఈ వేడుకకు విచ్చేసిన ఆర్పీ పట్నాయక్ గారికి ధన్యవాదాలు అన్నారు. సురేష్‌గారు చక్కని మ్యూజిక్ అందించారన్నారు.. టీం అంతా బాగా పనిచేసిందన్నారు.. ప్రొడక్షన్ చాలా మంచిగాజరిగిందన్నారు.. ప్రతి క్యారెక్టర్‌ను అదు భతంగా దర్శకుడు తీర్చిదిద్దారన్నారు..మౌళి, రోహన్, వాసంతిక అందరూ చక్కగా చేశారన్నారు. అన్ని పాత్రలకు మంచి పేరు వచ్చిందన్నారు. వాసుకి గారు చాలా అద్భుతంగా నటించారన్నారు.. కార్య క్రమంలో ఆర్పీ పట్నాయక్, వాసుకి, దర్శకుడు ఆదత్య హాసన్, సాయికృష్ణ మాట్లాడారు.

# 'గుంటూరు కారం' వసూళ్ల పట్ల చాలా సంతోషంగా ఉన్నాం: నాగవంశీ

అతడు, ఖలేజా వంటి కల్ట్ క్లాసిక్ సినిమాల తర్వాత సూపర్‌స్టార్ మహేష్‌బాబు, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కలయికలో వచ్చిన మూడో సినిమా గుంటూరు కారం.. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్.రాధాకృష్ణ ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. శ్రీలీల, మీనాచౌదరి హీరోయిన్లుగా నటించారు.. థమన్ సంగీతం అందించారు.. భారీ అంచనాల మధ్య సంక్రాంతి కానుకగా ఈనెల 12న విడుదలైంది.. మొదటివారంలోనే ఈసినిమా రూ.212 కోట్లకు పైగా గ్రాఫ్ రాబట్టి సంచలనం సృష్టించింది.. ఈనేపథ్యంలో తాజాగా నిర్మాత ఎస్.నాగవంశీ మీడియాతో మాట్లాడారు.మా గుంటూరు కాం సినిమా విడుదలై వారం రోజులైందని, కొందరి అంచనాలను తప్పని నిరూపిస్తూ ఈసినిమా భారీ వసూళ్లను రబట్టిందని తెలుపుతున్నామన్నారు. ఈసినిమా చాలా పెర్ఫార్మ్ చేసిందని, బయ్యర్లు అందరూ బ్రేక్ ఈవెన్‌కు చేరువయ్యారన్నారు. సినిమాకు ఇంత మంచి ఆదరణ లభిస్తుందని అన్నారు. రివ్యూలు సినిమాపై ఎలాంటి ప్రభావం చూపలేదని, విడుదలైన రోజు ఉదయం కొందరు సోషల్‌మీడియా ద్వారా ప్రేక్షకులను గందరగోళానికి గురిచేసే ప్రయత్నం చేశార న్నారు. కానీ కుటుంబ ప్రేక్షకులు సాధారణ ప్రేక్షకులు ఎప్పుడైతే సినిమాకు రావటం మొదలుపట్టారో సాయంత్రానికి ఒక్కసారిగా టాక్‌మారిపోయిందన్నారు.. ఇది నేను చెప్పటం కాదని, ఇప్పటిదాకా సాధించిన వసూళ్లే చెబుతున్నాయని తెలిపారు. కుటుంబ ప్రేక్షకులు సినిమాను బాగా ఎంజాయ్ చేస్తున్నారని అన్నారు. తల్లీకొడుకుల సెంటిమెంట్ బాగా వర్కౌట్ అయ్యిందన్నారు. అందుకే ఈస్థాయి వసూళ్లు వస్తున్నాయన్నారు. కొందరు కావాలని టార్గెట్ చేశారనే అభిప్రాయాలున్నాయని, అర్థరాత్రి ఒంటిగంట షోలు చేయటం వల్ల కూడ కాస్త మిస్ లీడ్ అయ్యారని, అన్పించిందన్నారు. దీన్ని ఫ్యామిలీ సినిమాగా ముందు మేం ప్రేక్షకుల్లోకి బలంగా తీసుకెళ్లలేదన్నారు.. గుంటూరు కారం ను పక్కా మాస్ ఫిల్మ్ అనుకుని, అభిమానులు ఏమైనా కాస్త నిరాశ చెందారేమో అన్పించిందన్నారు. ఇపుడు9 సినిమా పట్ల మేం చాలా సంతోషంగా ఉన్నామన్నారు. మాసినిమాను ఈస్థాయి వసూళ్లతో ఆదరిస్తూ, బయ ర్లను నిలబెట్టిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు అని అన్నారు. గతంలో మా బ్యానర్ నుంచి పండక్కి ఒక సినిమా వచ్చిందని, సినిమా బాలేదని రివ్యూలు వచ్చాయని, వసూళ్లు కూడా ఆశించిన స్థాయిలో రాలేదన్నారు.. కానీ ఇపుడు గుంటూరు కారం చిత్రం రివ్యూలతో సంబంధం లేకుండా భారీ వసూళ్లు రాబడుతోందన్నారు. పండగ కారణమైతే అన్ని సినిమాలు హిట్ కావాలి కదా.. పండక్కి వచ్చి ఫ్లాప్ అయిన సినిమాలు కూడ ఎన్నో ఉన్నాయన్నారు. మహేష్‌బాబుగారు ఈసినిమాపట్ల మొదటినుంచి చాల నమ్మకంగా ఉన్నారని, మొదటి రోజుకొందరి నుంచి నెగటివ్ రివ్యూలు వచ్చినా మహేష్‌బాబుగారు ఏమాత్రం ఆందోళన చెందలేదన్నారు. రేపటి నుంచి ఈసినిమా వసూళ్లు ఎలా ఉంటాయో చూడండి అని అంటూ మాకు భరోసా ఇచ్చారన్నారు. ఆయన అంచాయే నిజమైందన్నారు. ఆయన ధైర్యమే ఈసినిమాకి ఈస్థాయి వసూళ్లు రావటానికి కారణమైందని అన్పించిందన్నారు. ఇది మాస్ సినిమా అని అందరూ భావించారని, త్రివిక్రమ్‌గారి శైలిలో ఉండేఫ్యామిలీ సినిమా అని ముందుగా ప్రేక్షకులకు తెలిసేలా చేయలేకపోయామన్నారు. అయినా జానర్‌ను బట్టి ఒక్కో సినిమా ఒక్కో ప్రాంతంలో ఎక్కువ వసూళ్లు రాబడుతుందన్నారు. కేవలం ఒక ఏరియా వసూళ్లను చూసి సినిమా ఫలితాన్ని నిర్ణయించలేమన్నారు. సినిమా విజయం అనేది మొత్తం వసూళ్లపై ఆధారపడి ఉంటుందన్నారు.



# 'సగిలేటి కథ' సెన్సార్ కంప్లీట్

రవి మహాదాస్యం, విషిక లక్ష్మణ్ జంటగా నటిస్తున్న చిత్రం సగిలేటి కథ... రాయలసీమ పల్లెటూరి నేపథ్యంలో సాగే ఈచిత్రానికి రాజశేఖర్ సుద్మూన్ దర్శకత్వం వహించారు.. హీరో నవదీప్ సిస్పేస్ సమర్పణలో , షేడ్ ఎంటర్‌టైన్‌మెంట్, అశోక్ ఆర్ట్స్ బ్యానర్‌లో దేవీఎశ్రీ ప్రసాద్ బలివాడ, అశోక్ మిట్టపల్లి సంయుక్తంగా నిర్మించారు.. ఇప్పటికే రిలీజ్ అయిన ట్రైలర్ ప్రేక్షకులను ఆకట్టుకుంది... విడుదలైన సాంగ్స్‌కు కూడ మంచి అప్లాజ్ రావటం విశేషం.ఈ సినిమా సెన్సార్ కార్యక్రమాలు దిగ్విజయంగా పూర్తి చేసుకుని యుబైఎ సర్టిఫికెట్ అందుకుంది.. ఈచిత్రం చాలా నాచురల్‌గా సగటు ప్రేక్షకుడికి నచ్చేలా ఉందని, ఇలాంటి రూటెడ్ కథలు మునుపెన్నడూ చూడలేదంటూ కచ్చితంగా ఈచిత్రానికి ప్రేక్షకులు బ్రహ్మరథం పడతారని సెన్సార్‌బోర్డు ముఖ్య సభ్యులు యూనిట్‌పై ప్రశంసలు కురిపించారు.. ఈసందర్భంగా యూనిట్ అక్టోబర్ 6న విడుదల తేదీని ప్రకటించారు.



# '105 మినిట్స్' ట్రైలర్ లాంచ్

హన్సిక హీరోయిన్‌గా రాజు దుస్సా దర్శకత్వంలో రుద్రాన్ష్ సెల్యూలాయిడ్స్,మాంక్ ఫిలిమ్స్ సంయుక్తంగా బొమ్మక్ శివ నిర్మాతగా వస్తున్న సినిమా 105 మినిట్స్..గతంలోవిడుదలైన మోషన్‌పోస్టర్‌కుమంచి స్పందన వచ్చింది.. ఇపుడు విడుదలైన ట్రైలర్ సినిమాపై భారీ అంచనాలు పెంచేసింది.. వినూత్న రీతిలో హన్సిక సినిమాలో చేసిన అదే క్యారెక్టర్ గెటప్‌లో స్టేజ్‌పైకి వచ్చి ట్రైలర్‌ను రిలీజ్ చేయటం కొత్తగా అన్పించింది.. ఒకో క్యారెక్టర్‌ను ఒక్కో షాట్‌లో చిత్రీకరించబడిన తొలి ప్రయోగాత్మక చిత్రంగా 105 మినిట్స్ సినిమాను నిర్మించారు.. తాజాగా పనోరమ స్టూడియో ద్వారా ట్రైలర్‌ను విడుదల చేశారు. జనవరి 26న చిత్రాన్ని విడుదల చేస్తున్నట్టు తెలిపారు. ఈసందర భంగా హన్సిక మాట్లాడుతూ, 105 మినిట్స్ సినిమా రిలీజ్ అవుతున్నందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. ఇది ఒక కంప్లీట్ ప్రయోగాత్మక చిత్రమని, 34 నిమిషాల షాట్‌ను సింగిల్ టేక్‌లో చేయటం అనేది నాకు కొత్త ఎక్స్‌పీరియన్స్‌లా అన్పించిందన్నారు. 8 రోజులు రిహార్సల్స్ చేసిన పార్ట్ అది అన్నారు. ఇలాంటి ప్రయోగాత్మక చిత్రాలు ఎన్నో ఉన్నాయన్నారు. ఈ మూవీకి



నన్ను సెలక్ట చేసుకోవటం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈనెల 26న విడుదల కానున్న మా చిత్రాన్ని చూసి సక్సెస్‌చేయాలని కోరుకుంటున్నానని అన్నారు. దర్శకుడు మాట్లాడుతూ, తొలిసారిగా దర్శకత్వం వహిస్తున్నచిత్రమన్నారు. నన్ను నమ్మి కంటెంట్‌ను నమ్మి ఈసినిమాను నిర్మించటానికి ముందుకు వచ్చిన నిర్మాత బొమ్మక్ శివగారికి ధన్యవాదాలు అన్నారు. ఈ కథను హన్సికగారి వద్దకు తీసుకెళ్లి నపుడు ఒప్పుకుంటారా? లేదా? అనే సందేహం కల్గిందన్నారు. కానీ కథ వినగానే సింగిల్ సిట్టింగ్‌లో నేనుసినిమా చేస్తున్నాను..అని చెప్పారన్నారు. ప్రేక్షకులు ఈచిత్రాన్ని ఆదరిస్తారనే నమ్మకం ఉందన్నా రు. కార్యక్రమంలో కోప్రొడ్యూసర్ సుమన్ మాట్లాడుతూ, నిజంగా నిర్మాత బొమ్మక్ శివ గారికి ఎతో గట్స్ ఉంటేగానీ ఇలాంటి కంటెంట్ యాక్సెప్ట్ చేయటం కష్టం అన్నారు. మా మాంక్ ఫిలిమ్స్ సంస్థ కూడ ఇలాంటి ఒక మంచి కంటెంట్‌తో డిస్ట్రిబ్యూషన్ థియేటరికల్‌గా డిజిటల్‌గా చేయాలని అనుకున్నామని తెలిపారు. ఈమధ్య థియేటర్ సినిమాఓటిటి సినిమా పార్ట్‌సినిమా అంటూ రకరకాలుగా వస్తున్నాయని, కానీ సినిమా ఒకటి దానితో అసోసియేట్ అయిన ప్రొడ్యూసర్ డైరెక్టర్ తీసుకునే విధానాన్ని బట్టి అది థియేటర్, ఓటిటి అని డిసైడ్ అయి ఉంటుందన్నారు.. ఇది ఒక మంచి కంటెంట్ ఉన్న థియేటర్‌సినిమా అన్నారు. ప్రస్తుతం ఈచిత్రాన్ని తెలుగులోనే వరల్డ్‌వైడ్‌గా రిలీజ్ చేసి, తర్వాత డిఫరెంట్ లాంగ్వేజసలో పాన్‌ఇండియా లెవల్‌లోతీసుకొస్తామన్నారు.

# 'పొట్టేల్' నుంచి 'నగిరి' పాట విడుదల

తొలి ఇండిపెండెంట్ చిత్రం 'బంధం రేగడ్'తో విమర్శకుల ప్రశంసలు అందుకున్న దర్శకుడు సాహిత్ మోత్కూరి రెండో చిత్రం సవారీతో బాక్సాఫీస్ హిట్ అందుకున్నారు.. ఇపుడు తన మూడవ చిత్రం పొట్టేల్‌తో రాబోతున్నారు.. నిసా ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై విశాంత్ రెడ్డి కుడితి, ప్రజ సన్నిధి క్రియేషన్స్‌పై సురేష్‌కుమార్ సడిగే నిర్మించిన ఈచిత్రంలో యువ చంద్ర కృష్ణ, అనన్య నాగళ్ల ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు.. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ ఇంపాక్ట్ వీడియోకు మంచి స్పందన వచ్చింది.. తాజాగా ఈచిత్రం నుంచి ఫస్ట్‌సింగిల్ నగిరో పాటను విడుదల చేశారు.. శేఖర్ చంద్ర ఈ పాటను బ్యూటిఫుల్ హార్ట్ టచింగ్ మెలోడీగా కంపోజ్ చేశారు.. అనురాగ్ కులకర్ణి, లాలస, ఆర్ తమ వోకల్స్‌తో మెస్మరైజ్ చేశారు. కాసర్ల శ్యామ్ అందించిన లిరిక్స్ మనసుని హత్తుకు న్నాయి... పాటలో విజువల్స్ చాలా ప్లజెంట్‌గా ఉన్నాయి.. లీడ్ పెయిర్ కెమిస్ట్రీ చూడముచ్చటగా ఉంది.యూనిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందనున్న ఈ చిత్రానికి మోనిష్ భూపతిరాజు సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు..



# మిస్ అమెరికాగా ఎయిర్‌ఫోర్స్ అధికారిణి!




కొలరాడోకు చెందిన **22** ఏళ్ల మాడిసన్ మార్ష్ మిస్ అమెరికా **2024** అందాల పోటీల్లో విజేతగా నిలిచి కిరీటాన్ని దక్కించుకుంది. ఆమె ఎయిర్‌ఫోర్స్ అధికారిణిగా బాధ్యతలు నిర్వర్తిస్తూనే మిస్ అమెరికా టైటిల్ గెలుచుకుని

చరిత్ర సృష్టించింది. కొలరాడోకు ప్రాతినిధ్యం వహిస్తున్న మార్ష్ ఓ పక్కన అధికారిణిగా బాధ్యతలు నిర్వర్తిస్తూ ఈ ఘనత సాధించి అందర్నీ ఆశ్చర్యపరిచింది. ఈ విషయాన్ని ఆమె ఇన్‌స్టాగ్రామ్ వేదికగా నెటిజన్లతో పంచుకుంది. మీకు ఆకాశమే హద్దు! మిమ్మల్ని ఆపగలిగే వారే లేరు. రెండు పడవల మీద కాలు వేయలేం అనే వాళ్లకు నా విజయమే ఓ సమాధానం. మీ అభిరుచి ఎంతటి కష్టమైనా తట్టుకుని సాధించేలా చేయగలదు. అని ఇన్‌స్టాగ్రాంలో రాసుకొచ్చింది. మార్ష్. అందుకు సంబంధించిన వీడియో నెట్టింట తెగ వైరల్ అవుతోంది. ఇక మార్ష్ మే 2023లో మిస్ కొలరాడో కిరీటం కూడా గెలుచుకుంది. ఆమె ఎయిర్‌ఫోర్స్ అకాడమీ నుంచి ఫిజిక్స్ పట్టా పొందే కొద్ది రోజుల ముందే ఈ విజయం సాధించింది.



మార్ష్ ఒక పక్క ఎయిర్‌ఫోర్స్‌లో రెండవ లెఫ్టినెంట్‌గా కఠినతరమైన బాధ్యతలు చేపట్టడమేగాక మిస్ హార్వర్డ్ కెన్నెడీ స్కూల్‌లో పబ్లిక్ పాలసీలో మాస్టర్స్ డిగ్రీని కూడా చేస్తూ.. ఈ మిస్ అమెరికా అందాల పోటీకి ప్రిపేర్ అయ్యింది. నాకు ఇష్టమైన రెండు విభిన్న రంగాలను చేపట్టి సాధించడం చాలా అద్భుతంగా ఉందని అంటోంది మార్ష్. మీపై మీకు నమ్మకం ఉంటే మిమ్మలని మీరు ఒక్కచోటకే పరిమితం చేయాల్సి పనిలేదు. ధైర్యంగా అడుగు వేయండి. అని ఆత్మవిశ్వాసంగా చెబుతోంది మార్ష్. ఈ అందాల పోటీకి తాను ఎయిర్‌ఫోర్స్‌లో జాయిన్ అయ్యేందుకు తీసుకున్న శారీరక శిక్షణ ఎంతగానో ఉపయోగపడిందని చెప్పుకొచ్చింది. కాగా ఈ మిస్ అమెరికా అందాల పోటీల్లో మార్ష్ మిస్ అమెరికా కిరీటాన్ని దక్కించుకోగా, టెక్సాస్‌కు చెందిన ఎల్లీ బ్రూక్స్ రన్నరప్‌గా నిలిచింది. ❑

# ఉల్లి కన్నీళ్లు పెట్టించొద్దంటే...



**కూర ఏదైనా తప్పనిసరిగా ఉండేది ఏమిటంటే.. ఉల్లిపాయే గుర్తొస్తుంది. పోషకాలు, అందించే రుచి సరే కానీ.. కోసేప్పుడే బాధ. కనీళ్లు తెప్పించేస్తుంది మరి. దానివల్ల చేతులు కోసుకునే సందర్భాలూ ఎక్కువే కదా? ఈ తిప్పలన్నీ తప్పాలంటే చేసేయండిలా!**

❖ ఉల్లిపాయలోని సల్ఫర్ కళ్లు మండేలా చేస్తాయి. మధ్యకి కోసి నీటిలో వేయడమో, పక్కన పెట్టేంత సమయమో లేనప్పుడు వెనిగర్ సాయం తీసుకోండి. ఉల్లిని తరిగే ముందు చాపింగ్ బోర్డ్ మీద కొంచెం దీన్ని పూస్తే సరి. వెనిగర్ కంటిని ఇబ్బంది పెట్టే ఎంజైమ్‌లను అడ్డుకుంటుంది. దీంతో కళ్లు మండవు.

❖. ఉల్లిగడ్డను కోసే ముందు ఓ పావుగంట పొట్టు తీసి, ఫ్రిజ్‌లో పెట్టండి. ఇలా చేయటం వల్ల దానిలోని లిక్విడ్ గడ్డకడుతుంది. కోసేటప్పుడురసం తక్కువగా బయటకు వస్తుంది. ఇక కళ్లు మండే అవకాశం లేనట్లే !

❖ పొయ్యి మీద బాండీ పెట్టి, అది వేడెక్కేలోగా చకాచకా ఉల్లిపాయలను కోయడం మనకు వెన్నతో పెట్టిన విద్య. ఈ సారి కాస్త స్టవ్ దగ్గరగా జరిగి కోయండి. ఈ వేడికి దానిలోని రసాయనాలు బలహీన పడతాయట. మీరే కొద్దిసేపు వేడికి దగ్గరగా దాన్నుంచినా మంచిదే!

❖ కోసేప్పుడు ఎటువైపు ముందు కోస్తున్నాం అన్నదాన్ని బట్టీ దానిలోని రసాయనాల గాఢత తగ్గడం, పెరగడం ఆధారపడి ఉంటాయట. కాబట్టి ముందు ఉల్లిగడ్డ వేరు భాగాన్ని తొలగించండి. ఎక్కువ గాఢత ఉన్న ఎంజైమ్‌లు ఈ భాగంలోనే ఎక్కువగా ఉంటాయి. ముందు దీన్ని తొలగించడం వల్ల అవి కాస్త బలహీనపడతాయట. దీంతో కళ్ల మంటలూ తగ్గుతాయి. లేదూ కత్తికి కాస్త నిమ్మరసంరాసి, ఆపై తరగినా చాలావరకూ ఫలితం ఉంటుంది. ❑

# పాత బట్టలను కొత్తగా..

కొత్తగా మెరిసిపోవాలంటే కొత్త డ్రెస్సులు వేసుకోవాల్సిందేనా! ట్రెండ్‌కు తగినట్టు ఉండాలంటే మార్కెట్లో రెడీమేడ్‌గా ఉండే వాటిని కొనుగోలు చేయాల్సిందేనా! ఈ మాటలకు కాలం చెల్లిపోయేలా వినూత్నంగా ఆలోచన చేస్తున్నారు నేటి మహిళలు. పర్యావరణ అనుకూలంగా ఫ్యాషన్‌లోనూ మార్పులు చేసుకుంటున్నారు. అప్‌సైక్లింగ్ పేరుతో పాత డ్రెస్సులను, చీరలను కొత్తగా అప్‌డేట్ చేస్తున్నారు. ఈ యేడాది వచ్చిన ఈ మార్పు రాబోయే రోజులను మరింత పర్యావరణ హితంగా మార్చేయనున్నారు అనేది ఫ్యాషన్ డిజైనర్ల మాట.













**చెలి చిట్కా**

**అల్లం కొనేటప్పుడు అది మరీ గట్టిగా లేదా మరీ మెత్తగా ఉండకుండా చూసుకోవాలి. అలా తెలియడం లేదనిపిస్తే పై పొర తీయండి. ఘాటు వాసన వస్తే అప్పుడు తీసుకోవచ్చు.** ❑

## ఆరోగ్య భాగ్యం

# పిల్లల్లో నిద్ర రుగ్మతలు ..



**డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి**

ప్రతి ఒక్కరికి నిద్ర అవసరం. చిన్న పిల్లల్లో శారీరక, మానసిక ఎదుగుదల ఎక్కువగా ఉంటుంది. కాబట్టి వారు ఎక్కువ సేపు నిద్రపోవాలి.

**వయస్సును బట్టి నిద్ర :** 1-4 నెలల చంటి పిల్లలు - 16-17 గంటలు, 4 నెలల నుండి 11 సం॥పిల్లలు -14-15 గంటలు, 1-3 సంవత్సరంలోపు పిల్లలు 12-14 గంటలు, 3-6 సంవత్సరం లోపు పిల్లలు - 11-12 గంటలు, 7-12 సంవత్సరం లోపు పిల్లలు 10-12 గంటలు, 13-18 సంవత్సరం లోపు పిల్లలు 8-18 గంటల నిద్ర అవసరం. 30% మంది పిల్లల్లో శారీరక, మానసిక, సామాజిక, భావోద్వేగ పని తీరుకు నిద్ర అంతరాయాన్నికల్గించడాన్ని పీడియాట్రిక్ స్లీపింగ్ డిజార్డర్ అంటారు.

**కారణాలు :** ఒత్తిడి భయాందోళనలు, కలలు, వాతావరణంలో మార్పులు, స్కూల్‌లో జరిగిన ఇన్సిడెంట్స్, కేంద్రనాడీ మండల వ్యవస్థలోని సమస్యలు, డిప్రెషన్, నొప్పి, అంటువ్యాధులు, శ్వాసకోశ వ్యాధులు, ఎలర్జీలు, బెడ్ వెట్టింగ్, మానసిక సమస్యలు, ఇంట్లో గొడవలు, లైంగిక గాయాలు, న్యూరోజనరేటిన్ వ్యాధులు, బాధాకరమైన బాల్యం, విటమిన్ డి, పోషకాహార లోపం, జెనిటిక్ వ్యాధులు, పుట్టుకతో లోపాలు, మూడ్ డిజార్డర్స్ ముఖ్యమైనవి.

**రకాలు :** 1. నిద్రలేమి: 20-30% పిల్లలు నిద్రపోవడానికి కష్టపడి, అర్ధరాత్రి తిరిగి నిద్రపోవడం, తెల్లవారి లేవడాన్ని ఇన్‌సోమ్నియా లేదా నిద్రలేమి అంటారు. ఇది స్ట్రెస్, ఆందోళన హార్మోన్స్, జీర్ణకోశవ్యాధులు, ఆటిజమ్, ఎడిహెచ్‌డి, మూడ్‌డిసిఆర్డర్స్ 2і3 సంవత్సరాల లోపు పిల్లల్లో ఉండడాన్ని బిహేవిరియల్ నిద్ర రుగ్మతగా పరిగణిస్తారు.

**అబ్ట్రసక్టివ్ స్లీప్ అప్నియా :** (ఓఎస్ఎ) ఇది 4% మగ పిల్లలు, 2% ఆడపిల్లల్లో కన్పిస్తుంది ఇది పగలు అలిసిపోయి రాత్రి పూట గురకపెట్టినప్పుడు, నోటిద్వారా ఊపిరి పీల్చుకున్నప్పుడు కన్పిస్తుంది. ఇది పుట్టుకలో లోపాలు, వంశపారంపర్యాంగా దంతసమస్యలు, ఎడినాయిడ్స్, టాన్సిల్స్ వాపు, స్థూలకాయం, మస్కులార్ డిస్ట్రఫీ వ్యాధులున్నప్పుడు వుంటుంది.

**హైపర్సోమ్నియా:** ఇది 10-20% పిల్లల్లో అలసట, నీరసం, వ్యాధుల వల్ల పగలు అతిగా నిద్రపోవడం, ఉదయం లేవడానికి ఇబ్బంది పడడాన్ని హైపర్సోమ్నియా అంటారు.

**పారాసోమ్నియాస్ :** ఇది 4% మంది నరాల బలహీనతాగల పిల్లల్లో '5-7సం.లు కన్పిస్తుంది వీరు రాత్రిళ్ళు ఆకస్మాత్తుగా మేల్కోవడం, ఉద్రేకానికి గురైనప్పుడు ఆత్రుతగా కనిపించడం, చేతులు,కాళ్లను పదేపదే కదిలించడం లేదా బిగుసుకొనిపోయి ఉంటారు.

**స్లీప్‌వాకింగ్ (సోమ్నాబులిజమ్):** ఇది 3-7 సంవత్సరాల పిల్లల్లో 40% స్థిరమైన నిద్రలేమి ఉంటుంది. నిద్ర ప్రారంభమైన మొదటి 1-2 గంటలలోపు ప్రారంభమై లేచి నడవడం ఉంటుంది. కళ్ళు తెరిచే ఉండి శూన్యంలో చూస్తున్నట్లు ఉంటారు. ఇది యుక్తవయస్సులో పోతుంది.

**నార్కొలెప్సీ :** ఇది దీర్ఘకాలిక నిద్ర రుగ్మత మగత పగటి పూట ఎక్కువగా ఉంటుంది. దీన్నే స్లీప్ పక్షవాతం అంటారు. నిద్ర కొన్ని సెకన్ల నుండి చాలా నెలలు ఉంటుంది. కండరాల బలం ఆకస్మాత్తుగా కోల్పోయినపుడు, మల్టీపుల్ స్లీరోసిస్ ఉన్నప్పుడు వస్తుంది.

**స్లీప్ ఫేజ్ సిండ్రోమ్ :** ఇది 7% యుక్త వయస్కుల్లో సాధారణ వేళను దాటి మేల్కొని ఉన్నప్పుడు వస్తుంది.

**రెస్ట్‌లెస్ లెగ్స్ సిండ్రోమ్ :** (ఆర్ఎల్ఎస్): ఇది 5-15% మంది పిల్లల్లో, అమెరికన్ స్త్రీలలో కన్పిస్తుంది. పడుకునే సమయంలో కాళ్లనుకదపాలని కోరిక ఉండి సరిగా నిద్రపోలేరు. ఇది జెనిటిక్‌గా, ఐరన్‌లోపం, డయాబెటిస్ వల్ల, జీవన శైలిలో మార్పుల వల్ల వస్తుంది.


**పీరియాడిక్ లింబ్ మూవ్‌మెంట్ డిజార్డర్ :** ఎడిహెచ్‌డి, ఐరన్, ఫోలిక్ ఆసిడ్, విటమిన్ డి లోపం ఉన్న పిల్లల్లో రాత్రిపూట ఒకటి లేదా రెండు కాళ్ళలో కాలు కదలికల వల్ల, మగత నిద్రవల్ల, బ్రెడ్ వెట్టింగ్ వల్ల నిద్రా భంగం కల్గుతుంది.

**స్లీప్‌టాకింగ్ (సోమ్ని లోక్వి):** 5% పిల్లల్లో గొణగడం,నిద్రలో మాట్లాడే జబ్బు ఉంటుంది. ఇది చిన్న శబ్దాల నుండి ప్రసంగాల వరకుంటుంది.

**నైట్‌మేర్స్, నెట్‌టెర్రర్స్ :** 30% మంది పిల్లల్లో 3-7 సంవత్సరాల మధ్య పీడకలలు (50%) భయాందోళనల వల్ల నిద్ర నుండి పూర్తిగా మేల్కొనక మంచం మీద కూర్చొని నిద్రలో కేకలు వేసి ఏడుస్తుంటారు. వారి కలను ప్రదర్శిస్తుంటారు. వారికేమి గుర్తుండదు.

**బ్రూక్సిజం :** 1-6% పిల్లల్లో పగలు లేదా రాత్రి నిద్రపోయేటప్పుడు ఏళ్ళు నూరడం ఉంటుంది. దీని వల్ల తలనొప్పి, దంతాల నొప్పి, దౌడ సమస్యలు వస్తాయి. ❑

# బాగా నమిలి తినడం మంచిది..



చాలమంది ఏదో అత్యవసర పని ఉందన్నట్టు గబగబా తినేస్తుంటారు. అయితే ఇలా తినడం వల్ల ఆహారం సరిగ్గా జీర్ణం కాకపోగా ఇతర సమస్యలకు సైతం దారితీస్తుందం టున్నారు నిపుణులు. అందుకే ఓ అరగంట సమయం కేటాయించి బాగా నమిలి తినడం మంచిదంటున్నారు.

బరువు పెరగరు.. మనం ఎంత తక్కువ సమయంలో ఆహారన్ని తినడం పూర్తి చేస్తే అంత ఎక్కువగా బరువు పెరిగే అవకాశాలుంటాయి. అందుకే బరువు తగ్గాలనుకొనే వారికి నిపుణులు ఆహారాన్ని నెమ్మదిగా, బాగా నమిలి తినమని సూచిస్తుంటారు. వేగంగా, నమలకుండా తినేయడం వల్ల సరిపడినంత ఆహారం తిన్నామన్న భావన కలగదు. దీంతో మనకు తెలియకుండానే ఎక్కువ తినేస్తాం. ఫలితంగా శరీర బరువు కూడా పెరిగిపోతుంది. అదే నిదానంగా.. ఆహారాన్ని బాగా నమిలి మింగడం ద్వారా అదనంగా ఆహారాన్ని తీసుకునే వీలుండదు. ఫలితంగా బరువు పెరిగే అవకాశం కూడా తక్కువే.

**పోషకాలు అందుతాయి...** ఆహారాన్ని బాగా నమిలి మింగడంవల్ల అది పూర్తిగా జీర్ణమై దానిలోని పోషకాలన్నీ శరీరానికి అందుతాయి. మన లాలా జలంలో ఆహారన్ని జీర్ణం చేసే ఎంజైములు ఉంటాయి. అవి ఆహారంతో కలవడం వల్ల అది తక్కువ సమయంలోనే జీర్ణమైపోతుంది. అలాగే జీర్ణవ్యవస్థకు సంబంధించిన సమస్యలు ఎదురవకుండా ఉంటాయి. అదే గబగబా తినేటప్పుడు దాన్ని సరిగ్గా నమలలేము. దీంతో అదిజీర్ణమవడానికి ఎక్కువ సమయం పడుతుంది. కొన్ని సందర్భాల్లో ఆహారం పూర్తిగా జీర్ణ కాకపోవచ్చు కూడా. దీని కారణంగా శరీరానికి పోషకాలు సరిగ్గా అందవు. అలాగే అరగని ఆహారం జీర్ణాశయంలో ఉంటే హానికారక బ్యాక్టీరియా పెరిగే ప్రమాదం ఉంటుంది. దీనివల్ల కడుపుబ్బరంగా అనిపించడం, కడుపునొప్పి మలబద్ధకం. వంటి సమస్యలు తలెత్తే అవకాశా లుంటాయి. కాబట్టి ఇలాంటి ఇబ్బందులు తెత్తకుండా ఉండాలంటే ఆహారాన్ని బాగా నమిలి మింగడం మంచిది.

**దంతాలకు మేలు...** మనం ఆహారాన్ని ఎంత ఎక్కువగా నమిలితే మన దంతాలకు అంత ఎక్కువగా మేలు జరుగుతుందంటు న్నారు నిపుణులు. నమలడం వల్లదవడలకు మంచి వ్యాయామం అందుతుంది. ఆహారన్ని నమిలేటప్పుడు వెలువడే లాలాజలం దంతాలకు హాని చేసే బ్యాక్టీరియాను నాశనం చేసి దంతక్షయాన్ని తగ్గిస్తుంది. అంతేకాకుండా నమలడం వల్ల ఆహారం రుచినీ ఆస్వాదించచ్చు. ❑

## ఆధ్యాత్మికం

# శక్తి స్వరూపిణి



తమను వేధిస్తున్న మహిషాసురుడికి స్త్రీ వలన మృత్యువు వాటిల్లుతుందని గ్రహించిన దేవతలు విష్ణువును శరణు కొరతారు. మహిషాసురుడిని ఒక స్త్రీమూర్తి చేత సంహారించవచ్చని ఆయన చెబుతాడు. ముందుగా బ్రహ్మ ముఖం నుండి తేజోరాసి ఆవిర్భయిస్తుంది. శివుడి నుండి వెండిలాగా ధగధగలాడుతున్న మరో కాంతి పుంజం మణి కాంతులతో వేదజల్లుతూ కనిపిస్తుంది. విష్ణుమూర్తి నుండి నీలం రంగుతో మూర్తీభవించిన సత్వగుణంలాగా వున్న మరో తేజస్సు వెలువడుతుంది. ఇలా సకల దేవతల నుండి అప్పటికప్పుడు తేజస్సులు వెలువడి ఒక దివ్య తేజోరాసి అయిన స్త్రీ మూర్తిగా రూపం దాల్చుతుంది. తరువాత దేవతలందరూ తమ ఆయుధాలను పోలి వున్న ఆయుధాలను ఆమెకు బహుకరించడం జరుగుతుంది. ఇలా అనేక ఆయుధాలు ధరించిన ఆమె శక్తి స్వరూపిణిగా అవతరించి, సింహ వాహనాన్ని అధిష్టించి మహాశక్తి రూపం దాల్చుతుంది. పదిరోజులు మహిషాసురుడు సైన్యంతో తలపడి భీకరమైన యుద్ధం చేసి, చివరి రోజు అత్యంత బలవంతుడయిన మహిషాసురుణ్ణి సంహారిస్తుంది. అందుకే కాళికాదేవికి మహిషాసురమర్ధిని అని పేరు వచ్చింది. మహిషాసురమర్ధిని విజయం సాధించిన శుభధినం విజయదశమి. మహిషాసుర పీడవిరగడైన ఆ రోజును ప్రజలందరూ సంతోషంతో మహిషాసురమర్ధిని విజయోత్సవాన్ని జరుపుకుంటారు. దుర్మార్గులపై విజయం సాధించి, అఖిల లోకాలచేత కీర్తించబడే సర్వశక్తిస్వరూపిణి కనకదుర్గ. ఎన్ని రూపాలుగా కీర్తించినా, అర్చించినా అవన్నీ ఆదిపరాశక్తి జగన్మాతకే చేరుతాయి.

**- కాయల నాగేంద్ర,**

# నూడిల్స్ సమోసా

**కావలసినవి :** మైదాపిండి : పావుకిలో, వాము: అరటీస్పూను, ఉప్పు: తగినంత, నూనె: వేయించడానికి సరిపడా, నీల్లు : తగినన్ని, అల్లంవెల్లుల్లి ముద్ద : టీస్పూను, బీన్స్ ముక్కలు : 2 టేబుల్‌స్పూన్లు, క్యారెట్ ముక్కలు : 2 టేబుల్‌స్పూన్లు, క్యాబేజీ తురుము : పావుకప్పు, క్యాప్సికమ్ ముక్కలు, టేబుల్‌స్పూను, రెడ్‌చిల్లీసాస్: టీస్పూన సోయాసాస్: 2 టేబుల్‌స్పూన్లు, ఉల్లికాడలతురుము : 2టేబుల్‌స్పూన్లు, కార్న్ ఫ్లోర్: టీస్పూను, ఉడికించిన నూడుల్స్ : 2 కప్పులు

**తయారుచేయువిధానం :** బాణలిలో టేబుట్‌స్పూను నూనెవేసి కాగాక అల్లం,వెల్లుల్లి వేసి వేయించాలి. తరువాత చిటికెడు ఉప్పువేసి కలపాలి. బీన్స్ ముక్కలు, క్యారెట్‌ముక్కలు, క్యాబేజీ తురుము, క్యాప్సికమ్ ముక్కలు, రెడ్‌చిల్లీసాస్, సోయాసాస్ వేసి కలపాలి. తరువాత ఉల్లికాడల తురుము కూడా వేసి వేగనివ్వాలి. ఇప్పుడు కార్న్‌ఫ్లోర్ చల్లినట్లుగా వేసి ఉడికించిన నూడుల్స్ వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని ఓ చిల్లుల ప్లేటులో వేసి ఆరనివ్వాలి.

- ఓ గిన్నెలో మైదాపిండి, వాము, ఉప్పు,కొద్దినూనె వేసి కలపాలి. తరువాత కొంచెం కొంచెంగా నీల్లు పోసి ముద్దలా కలిపి మూతపెట్టి కాసేపు నాననివ్వాలి. తరువాత పిండిని చిన్నముద్దల్లా చేసి పూరీల్లా వత్తాలి. దీన్ని సగానికి కోసి ఒక్కో సగాన్నీ త్రికోణాకారంలో చుట్టి అందులో నూడుల్స్ మిశ్రమాన్ని పెట్టి అతికించాలి. ఇలాగే అన్నీ చేసి కాగిన నూనెలో వేయించి తీయాలి. ❑



# బెస్ట్‌ఫీల్డర్ అవార్డు కొట్టేసిన విరాట్ కోహ్లీ



**బెంగళూరు:** టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్‌కోహ్లీ రన్‌మెషిన్ మాత్రమే కాదు అద్భుతమైన ఫీల్డర్‌కూడా. ఇప్పటికే ఎన్నోసార్లు నిరూపించిన కోహ్లీ ఆఫ్ఘనిస్తాన్‌తో మూడో టి20 సందర్భంగా మరోసారి తన అసాధారణ ఫీల్డింగ్ నైపుణ్యాలతో ఆకట్టుకున్నారు. బెంగళూరు వేదికగా నువ్వానేనా అన్నట్లుగా టీమిండియాతో సాగిన మ్యాచ్‌లో అఫ్ఘనిస్తాన్ అసాధారణ పోరాటం చేసింది.

రెండు సూపర్ ఓవర్ల తర్వాతకానీ జద్రాన్‌బృందం రోహిత్‌సేకు తలవంచలేదు. టీమిండియా విధించిన 213 లక్ష్యం ఛేదనలో ఆఫ్ఘన్ ఇన్నింగ్స్ పదిహేడో ఓవర్‌లో కోహ్లీ అద్భుతంచేసాడు. వాషింగ్టన్ సుందర్‌వేసిన బంతిని కరీంజనత్ లాంగాన్‌దిశగా సిక్సర్‌గా మలిచేందుకు భారీ షాట్ ఆడాడు. అయితే అక్కడే ఫీల్డింగ్‌చేస్తున్న కోహ్లీ గాల్లోకి ఎగిరి బంతిని ఒడిసిపట్టి బౌండరీ రోప్‌దాటకుండా లోపలికి విసిరాడు. అప్పటికి కరీం ఒక్కపరుగుమాత్రమే తీయగా కోహ్లీ ఎఫర్ట్ వల్ల టీమిండియాకు ఐదుపరుగులు సేవ్ అయ్యాయి.

ఈక్రమంలో టీమిండియా ఫీల్డింగ్‌కోచ్ టి దిలీప్ విరాట్‌కోహ్లీపై ప్రశంసలు జల్లుకురిపించాడు. యువ ఆటగాళ్లకు సవాల్ విసిరేలా మైదానంలో పాదరసంలా కదులుతున్న కోహ్లీ అందరికీ స్ఫూర్తిదాయకమని అన్నాడు. ఈక్రమంలో ఫీల్డర్ ఆఫ్‌ది సిరీస్ అవార్డు విజేతగా కోహ్లీని ప్రకటించిన దిలీప్ ఆతడికి మెడల్ అందచేసాడు. ఇందుకు సంబంధించిన విడియో ఇపుడు నెట్టింట వైరల్ అవుతోంది.



# ఒలింపిక్స్ బెర్త్ కోల్పోయిన హాకీ ఇండియా

**న్యూఢిల్లీ:** టోక్యో ఒలింపిక్స్‌లో చివరివరకూ స్ఫూర్తినిచ్చే ఆటతీరుతో అందరిలోనూ ఉత్సాహం నింపిన భారత మహిళల జట్టు ఈసారి విశ్వక్రీడలకు అర్హత సాధించడంలో విఫలం అయింది. జార్ఖండ్‌లోని రాంచీ వేదికగా జరుగుతున్న ఫెడరేషన్ ఇంటర్నేషనల్ హాకీ ఒలింపిక్స్ క్వాలిఫయర్స్‌లో సవితా పునియా కెప్టెన్సీలోని భారత జట్టు 0-1 తేడాతో జపాన్‌చేతిలో ఓటమి పాలయింది. ఆట మొదటి హాఫ్ ఆరోనిమిషంలో జపాన్ ప్లేయర్ కానా ఉరాటా పెనాల్టీకార్నర్‌ను గోల్‌గా మలిచింది. ఆ తర్వాత ఇరుజట్లు గోల్‌చేయకపోయినా 1-0ఆధిక్యంతోజపాన్ విజయం నమోదుచేసింది. తాజా ఓటమితో భారత్ ఈ ఏడాది పారిస్ వేదికగా జరిగే ఒలింపిక్స్‌లో ఆడే అవకాశం కోల్పోయింది. 2016 తర్వాత భారత మహిళలజట్టు ఒలింపిక్స్‌లో చోటు దక్కించుకోకపోవడం ఇదేప్రథమం. రాంచీలో జరుగుతున్న ఒలింపిక్స్ క్వాలిఫయర్స్ పోటీల్లో భాగంగా భారత్‌గ్రూప్ స్టేజిలో యుఎస్‌ఎ చేతిలో ఓటమి పాలయింది. కానీ న్యూజిలాండ్, ఇటలీ జట్లపై గెలిచింది. సెమీస్‌లో జర్మనీ చేతిలో ఓడిన భారత్ మూడోస్థానంకోసం జపాన్‌తోజరిగిన కీలక మ్యాచ్‌లో కూడా ఓటమి పాలయి ఒలింపిక్స్ బెర్త్‌ను కోల్పోయింది. తాజా విజయంతో జపాన్ ఒలింపిక్స్ బెర్త్‌ను ఖాయం చేసుకుంది. యుఎస్‌ఎ, జర్మనీలు కూడా పారిస్ అర్హత సాధించాయి.



# భారత్ -ఇంగ్లాండ్ టెస్టు విజయవంతంగా నిర్వహిస్తాం

## -హెచ్‌సిఎ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రావు

**హైదరాబాద్, జనవరి 19,ప్రభాతవార్త:** ఉప్పల్ స్టేడియంలో భారత్ -ఇంగ్లాండ్ తొలిటెస్టు మ్యాచ్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాటు చేస్తున్నామని హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అరిశనపల్లి జగన్మోహన్‌రావు తెలిపారు. ఈమేరకు శుక్రవారం ఉప్పల్ స్టేడియంలోని గణపతి ఆలయం, ప్రధాన పిచ్‌వద్ద వేదపండితుల ఆధ్వర్యంలో అపెక్స్ కౌన్సిల్ సభ్యులతో కలిసి పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా జగన్మోహన్‌రావు మాట్లాడుతూ తొలిటెస్టు మ్యాచ్‌కు తెలుగు రాష్ట్రాల నుంచి అనూహ్య స్పందన వస్తుందని చెప్పారు. ఇప్పటికే దాదాపు 20వేల టికెట్లు ఆన్‌లైన్‌లో అమ్ముడయ్యాయని వెల్లడించారు. ఈనేపథ్యంలో స్టేడియం పూర్తిసామర్థ్యానికి తగ్గట్లుగా ఎవరికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి దేవరాజ్, ఉపాధ్యక్షులు దల్జీత్‌సింగ్, కోశాధికారి సీజే శ్రీనివాస్, సహాయ కార్యదర్శి బసవరాజు, స్టేడియం సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంగ్లండ్-భారత్ సిరీస్ తొలిమ్యాచ్‌కు సిఎం రేవంత్‌రెడ్డి




**హైదరాబాద్:** ఆఫ్ఘనిస్తాన్‌తో మూడు టి20ల సిరీస్‌ను క్లీన్‌స్వీప్‌చేసిన టీమిండియా ఇపుడు అసలైన టెస్ట్ పోరుకు సిద్ధం అవుతోంది. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో భాగంగా సొంత గడ్డపై ఇంగ్లండ్‌తో ఐదు టెస్టుల సిరీస్ ఆడుతున్నది. ఈనెల 25న హైదరాబాద్‌లోని ఉప్పల్ వేదికగా జరిగే తొలిటెస్ట్‌తో ఈసిరీస్‌ప్రారంభం అవుతుంది. ఈమ్యాచ్‌కోసం హైదరాబాద్‌క్రికెట్ అసోసియేషన్ అన్ని ఏర్పాట్లుచేసింది. కొత్త హెచ్‌సీయే చీఫ్‌గా వచ్చిన జగన్మోహన్‌రావు తన మార్క్ చూపిస్తున్నాడు. ముందుగా స్టేడియం ఆధునీకరణచేయించారు. కొత్త సీటింగ్‌తోపాటు పైకప్పులు కూడా నిర్మించారు. స్టేడియం కలర్‌ఫుల్‌గా మార్చారు. సామాన్యులకు అనుగుణంగా టికెట్‌ధరలు కూడా తగ్గించామని అన్నారు. ఈమ్యాచ్‌కు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డినికూడా ఆహ్వానించామన్నారు. దావోస్ పర్యటననుంచి రాగానే తమ ప్యానెల్ సీఎంను కలిసి మొదటి మ్యాచ్‌కు రావాలని విజ్ఞప్తిచేయనున్నట్లు తెలిపారు. 23న పార్క్‌హయత్‌లో బిసిసిఐ అవార్డుల కార్యక్రమం కూడా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో క్రికెట్ దిగ్గజాలు సచిన్, గవాసనకర్, కపిల్‌దేవ్,ధోనీ తదితరులు వస్తారని వారంతా తొలిటెస్టుకు కూడా రావచ్చన్నారు. హైదరాబాద్ క్యూరేటర్ మంచి పిచ్‌ను సిద్ధంచేస్తున్నారని, ఐదురోజులపాటు ఈమ్యాచ్ జరుగుతుందని అన్నారు.

# కమ్‌బ్యాక్ కోసం పేసర్ షమీ కఠోర శిక్షణ



**ముంబయి:** ఇంగ్లండ్‌తో భారత్ సిరీస్‌కు గాను జట్టుసీనియర్‌పేసర్ మహ్మద్‌షమీ దూరంగా ఉన్నాడు. వన్డేప్రపంచకప్ 2023 సందర్భంగా గాయపడిన షమీ కోలుకుంటున్నాడు. అందుకే తొలిరెండు టెస్టులకు ఆతడిని ఎంపికచేయలేదు. దక్షిణాఫ్రికాతో జరిగిన టెస్టు సిరీస్‌లో కూడా షమీ ఆడలేదు. 33 ఏళ్ల మహ్మద్‌షమీ మాత్రం కమ్‌బ్యాక్‌కోసం కఠోరంగా సాధనచేస్తున్నాడు. తాజాగా ఒక విడియో విడుదలచేసి కష్టపడి మనం చేసే ఏపని అయినా మనకు ఫలితం ఇస్తుందని క్యాప్షన్ ఇచ్చాడు. పేస్ బౌలర్ అయిన షమీ విడియోలో బ్యాటింగ్ ప్రాక్టీస్‌చేస్తూ కనిపించాడు. నికార్సయిన బ్యాటర్‌లా షాట్లు ఆడాడు. అన్ని రకాల షాట్లు ఆడుతూ కనిపించాడు. ఈ విడియోను చూసిన ఫ్యాన్స్ రీఎంట్రీకి సిద్ధం అవుతున్న షమీ ఇంగ్లండ్‌ప్లేయర్లకు ఇక చుక్కలే అని కామెంట్లు చేస్తున్నారు. తొలిరెండు టెస్టులకు చోటుసాధించలేకపోయిన షమీ సిరీస్‌లో మిగిలిన మూడు టెస్టుల్లోమాత్రం ఆడుతున్నట్లు తెలుస్తోంది. అది సాధ్యం కావాలంటే ఆలోపే షమీ ఫిట్‌నెస్ నిరూపించుకోవాలి. తొలి రెండు టెస్టులకు భారత జట్టులో రోహిత్ శర్మ, శుభ్‌మన్‌గిల్, యశస్విజైస్వాల్, విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, వికెట్‌కీపర్ కెఎల్ రాహుల్, కెఎస్‌భరత్, ధ్రువ్‌జురేల్, రవీంద్ర జడేజా, రవిచంద్రన్ అశ్విన్, అక్షర్‌పటేల్, కుల్దీప్‌యాదవ్, మహమమద్‌సిరాజ్, ముకేష్ కుమార్, ఆవేశ్‌ఖాన్‌లు ఉన్నారు. తొలిటెస్టు హైదరాబాద్‌లో 29వరకూ జరుగుతుంది. ఫిబ్రవరి రెండునుంచి ఆరువరకూ విశాఖలోజరుగుతుంది. 15నుంచి 19వ తేదీవరకూ రాజ్‌కోట్‌లో మూడో టెస్టు, 23నుంచి ఫిబ్రవరి 27వరకూ నాలుగోటెస్టురాంచీలోను ఐదో టెస్టు మార్చి 7నుంచి 11వరకూ ధర్మశాలలో జరుగుతుంది.

# ఆస్ట్రేలియా ఓపెన్‌లో పట్టుబిగిస్తున్న జొకోవిచ్



**మెల్‌బోర్న్:** ఆస్ట్రేలియా ఓపెన్ 2024లో సెర్బియా స్టార్ టాప్ సీడ్ నొవాక్‌జొకోవిచ్ పట్టు బిగిస్తున్నాడు. తనకు కలిసొచ్చిన టోర్నీలో 11వ టైటిల్ సాధించి కెరీర్‌లో 25వ గ్రాండ్‌స్లామ్ కొట్టాలని చూస్తున్న జొకో మెల్‌బోర్న్‌లోని రాడ్‌లీవర్ ఎరీనా వేదికగా ముగిసిన మూడో రౌండ్‌పోరులో 6-3, 7-6, 6-3 తేడాతో అర్జెంటీనా చెందిన థామస్ మార్టిన్ ఎచెవెరిని ఓడించాడు. వరస సెట్లలో దూకుడుగా ఆడిన జొకో ప్రత్యర్థికి ఏమాత్రం అవకాశమివ్వకుండా నాలుగోరౌండ్‌కు చేరుకున్నాడు. ఆస్ట్రేలియా ఓపెన్‌లో జొకోకు ఇది వందోమ్యాచ్‌కాగా అందులో 92 విజయాలు సాధించాడు.

# రవిచంద్రన్ అశ్విన్‌కు అయోధ్య ఆహ్వానం

**చెన్నై:** అయోధ్య రామమందిరంలో ఈనెల 22న జరిగే విగ్రహ ప్రాణప్రతిష్ట వేడుకకు ప్రముఖ స్టార్‌క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్‌కు ఆహ్వానం అందింది. తమిళనాడు బిజెపి రాష్ట్రకార్యదర్శి ఎస్జీ సూర్యతో కలిసి శుక్రవారం అశ్విన్‌కు ఆహ్వానపత్రికతోపాటు అక్షతలు అందచేసినట్లు పార్టీ ఉపాధ్యక్షుడు వెంకట్రామన్ తెలిపారు. ప్రముఖ క్రికెటర్లు సచిన్, దోని, కోహ్లీ, సినీప్రముఖులు అక్షయ్‌కుమార్, కంగనా రనౌత్, టైగర్‌ష్రాఫ్, జాకీష్రాఫ్, హరిహరన్; రజనీకాంత్, అమితాబ్‌బచ్చన్, చిరంజీవి, రణ్‌బీర్‌కపూర్, ఆలియాభట్, రణ్‌దీప్‌హుడాలకు ఇప్పటికే ఆహ్వానాలు అందాయి.

# పెప్సికో ఇండియా సిఇఒగా జాగృత్ కొటేచా

**ముంబై, జనవరి 19:** ప్రముఖ ఆహార, పానీయాల తయారీ సంస్థ పెప్సికో ఇండియా సిఇఒగా 'జాగృత్ కొటేచా' బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుత చీఫ్ ఎగ్జిక్యూటివ్ 'అహ్మద్ ఎల్ షేక్'కు కంపెనీ మిడిల్ ఈస్ట్ బ్రాంచ్ బాధ్యతలు అప్పగించిన తర్వాత కొటేచాను సిఇఒగా ఎంపిక చేశారు. కొటేచా ముంబై యూనివర్సిటీ నుంచి బిఇ, నర్సీ మోంజీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ నుంచి మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ పూర్తి చేశారు. చదువు పూర్తయిన తర్వాత క్యాడ్‌బరీ ఇండియా సేల్స్‌లో చేరి 1994 వరకు కొనసాగారు. ఆ తర్వాత పెప్సికో ఇండియాలో సేల్స్ అండ్ మార్కెటింగ్‌లో అడుగుపెట్టి 1997లో ప్రాంతీయ సేల్స్ మేనేజర్‌గా, 1999లో మార్కెటింగ్ మేనేజర్‌గా పనిచేశారు. ఆ తర్వాత థాయ్‌లాండ్, ఫిలిప్పీన్స్, మలేషియా, సింగపూర్, బ్రూనియా, మంగోలియా దేశాల్లో కూడా పనిచేశారు. జాగృత్ కొటేచా పెప్సికో ఇండియా సిఇఒగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా పెప్సికో ఆఫ్రికా, మిడిల్ ఈస్ట్ అండ్ సౌత్ ఏసియా, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ యూజీన్ విల్లెమ్‌సెన్ మాట్లాడుతూ భారతదేశం కంపెనీకి కీలకమైన మార్కెట్ అని, ఇది కొటేచా నేతృత్వంలో మరింత ముందుకు సాగుతుందని తెలిపారు. గత కొంత కాలంగా పెప్సికో కుటుంబంలోనే ఉన్న కొటేచా భారతదేశంలో కంపెనీ వ్యాపారాన్ని మరింత బలపరుస్తారని పలువురు ఆశాభావం వ్యక్తం చేశారు. పెప్సికో ఇండియా గత సెప్టెంబర్‌లో రూ.778 కోట్ల పెట్టుబడితో అస్సాంలోని నల్‌బారిలో తన మొదటి ఆహార తయారీ ప్లాంట్‌ను ప్రకటించింది. ఇది 2025 నాటికి పూర్తయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.



# అంచనాలు అందుకోలేని యూనిలీవర్

**డిసెంబరు త్రైమాసికంలో రూ.2519 కోట్లు లాభం**

**ముంబై, జనవరి 19:** వినియోగరంగ ఉత్పత్తుల దిగ్గజం హిందూస్థాన్ యూనిలీవర్ నికర లాభాలు ఆర్జించింది. 0.6 శాతం డిసెంబరు త్రైమాసికంలో లాభాలు పెంచుకున్నట్లు వెల్లడించింది. దేశంలోని గ్రామీణ ప్రాంతాలకు విస్తరించడం వల్ల, శీతాకాలం ఉత్పత్తులకు గిరాకీ పెరిగింది. యూనిలీవర్ పోటీ సంస్థలు నెస్లే ఇండియా, బ్రిటానియా ఇండస్ట్రీస్ కూడా వ్యయ అంచనాల పట్ల సతమతం అవుతున్న తరుణంలో హిందూస్థాన్ యూనిలీవర్ లాభాల బాట పట్టింది. మరీ ముఖ్యంగా చెప్పాలంటే డొవ్ సబ్బుల తయారీ కంపెనీ యూనిలీవర్ ఈ త్రైమాసికంలో 0.3శాతం తగ్గి 14,928 కోట్లకు చేరాయి. హోంకేర్ ఉత్పత్తులు, బ్యూటీ, పర్సనల్‌కేర్ విభాగాల్లో కూడా 1.3శాతం తగ్గాయి. బ్రిటన్ మాతృ సంస్థగా కొనసాగుతున్న భారత్ విభాగం డిసెంబరు త్రైమాసికంలో 2519 కోట్ల నికర లాభం ఆర్జించినట్లు వెల్లడించింది. మార్కెట్ అంచనాల ప్రకారం చూస్తే రూ.2680 కోట్లు ఉంటుందని అంచనాలున్నాయి. అంచనాలను చేరుకోలేకపోయింది. కొన్ని ఉత్పత్తులపై ధరలు తగ్గింపు, డిటర్జెంట్లు, హోంకేర్ ఉత్పత్తులపై ధరలు సడలించడం వల్లనే రాబడుల్లో మార్పులు వచ్చినట్లు వెల్లడించింది. రాబడుల అంచనాలు కూడా కొంతమేర తగ్గాయి. 15,642.2 కోట్లు అంచనాలుగా ఉంటే వాస్తవానికి 15,567 కోట్లు వచ్చాయి. నిర్వహణలాభం 3666 కోట్లుగా ఉంది. మార్జిన్ 23.7శాతం అంచనాలకు తగినట్లు లేదు. 23.5శాతం మాత్రమే ఉంది. హిందూస్థాన్ షేర్లు 09.5శాతం పెరిగి మార్కెట్లలో ట్రేడింగ్ ఝరిగాయి. బెంచ్‌మార్క్ నిఫ్టీ 0.82 శాతంగా ఉంది.



# సింగపూర్ బ్యాంకింగ్ లైసెన్సుకు హెచ్‌డిఎఫ్‌సి దరఖాస్తు

**ముంబై, జనవరి 19:** దేశంలోని అతిపెద్ద ప్రైవేట్ బ్యాంకింగ్ సంస్థగా కొనసాగుతున్న హెచ్‌డిఎఫ్‌సి తన వ్యాపారాన్ని మరింతగా విస్తరించాలని చూస్తోంది. ఇటీవల కంపెనీ వెలువరించిన మూడవ త్రైమాసిక ఫలితాలు నిరాశకు గురిచేయడంతో ఇన్వెస్టర్లు ఆందోళన చెందుతున్నారు. కంపెనీ అంతర్జాతీయంగా తన పాదముద్రను విస్తరించే ఎత్తుగడలో భాగంగా సింగపూర్ లో బ్యాం కింగ్ లైసెన్స్ కోసం దరఖాస్తు చేసింది. హెచ్‌డి ఎఫ్‌సి బ్యాంకు మానిటరీ అథారిటీ ఆఫ్ సింగపూర్ (ఎంఎఎస్) నుంచి బ్యాంకింగ్ లైసెన్స్ కోసం దరఖాస్తు చేసింది. అయితే ఇది ఏ రకమైన లైసెన్స్‌ను అనుసరిస్తుందో పేర్కొనలేదు. ప్రైవేట్ బ్యాంకింగ్ దిగ్గజం సింగపూర్‌లోని ప్రవాస భారతీయులకు బ్యాంకింగ్ సేవలతో పాటు ఉత్పత్తులను క్రాస్-సెల్ చేయడం బ్యాంకు లక్ష్యంగా పెట్టుకుంది. సింగపూర్‌లో బ్యాంకింగ్ లైసెన్స్‌లు మూడు వర్గాలుగా విభజించబడి ఉంటాయి. ఇవి ఫుల్ బ్యాంక్స్, క్వాలిఫైయింగ్ ఫుల్ బ్యాంక్స్, హోల్‌సేల్ బ్యాంకు వంటి వర్గాలను కలిగి ఉంటాయి. ప్రతి ఒక్కటి వివిధ స్థాయిల కార్యాచరణ పరిమితులతో ఉంటాయి. సింగపూర్‌లోని విదేశీ బ్యాంకుల కోసం బ్యాంకింగ్ లైసెన్స్ రకాలు వివిధ స్థాయిలలో బ్యాంకింగ్ కార్యకలాపాలను అనుమతిస్తాయి. స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, ఐసిఐసిఐ బ్యాంకు అర్హత కలిగిన పూర్తి బ్యాంకింగ్ లైసెన్స్‌లను కలిగి ఉన్నాయి. ఇది అదనపు బ్యాంకు శాఖలు, ఎటిఎం షేరింగ్‌ను అనుమతిస్తాయి. కంపెనీ సింగపూర్‌లో మంచి వ్యాపార అవకాశాన్ని చూస్తోంది. గణాంకాలను పరిశీలిస్తే, సింగపూర్ మొత్తం జనాభా 60 లక్షలుగా ఉంది. ఇందులోనూ భారతీయుల సంఖ్య అధికంగా ఉండడం కలిసొచ్చే అంశంగా బ్యాంకు పరిగణిస్తోంది.



# వడ్డీరేట్ల తగ్గింపుపై ఆర్‌బిఐ క్లారిటీ

# వాణిజ్యం

**న్యూఢిల్లీ, జనవరి 19:** ఆర్థిక రంగంలో భారత్ మంచి ప్రగతిని సాధించిందని ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ దావోస్‌లో అన్నారు. ఆర్థిక సవాళ్లను భారత్ సమర్థవంతంగా ఎదుర్కొన్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం ఇండియా ఘర్షణతో కూడిన భౌగోళిక రాజకీయ సమస్యలను నిర్వహించగలుగుతోందని దాస్ పేర్కొన్నారు. గత 4 సంవత్సరాలు ప్రపంచానికి సవాళ్లన్నాయన్నారు. ద్రవ్యోల్బణం, ధరలను అదుపులో ఉంచేందుకు ఆర్‌బిఐ ప్రయత్నిస్తోందని పేర్కొన్నారు. అలాగే గత ఐదేళ్లలో ఆర్థిక రంగంలో చాలా స్థిరత్వం నెలకొందని వెల్లడించారు. ప్రస్తుతం దేశ ఉత్పత్తి సామర్థ్యంలో 75శాతం వినియోగిస్తున్నట్లు శక్తికాంత దాస్ వెల్లడించారు. రిటైల్ ద్రవ్యోల్బణాన్ని 4శాతానికి పరిమితం చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు ఆర్‌బిఐ గవర్నర్ తెలిపారు. ప్రస్తుతం భారత్‌లో రేట్లు తగ్గే అవకాశం లేదని స్పష్టం చేశారు. అలాగే గత మూడేళ్లుగా భారత జిడిపి వృద్ధి 7శాతంగా ఉందన్నారు. వడ్డీరేట్ల కోత ప్రస్తుత ఎజెండాలో లేదని క్లారిటీ ఇచ్చారు. ప్రస్తుత అస్థిర పరిస్థితుల్లోనూ ప్రపంచవ్యాప్తంగా భారత్‌పై విశ్వాసం పెరిగిందని దాస్ అన్నారు. 2024 ఆర్థిక సంవత్సరంలో జిడిపి వృద్ధి 7శాతం ఉంటుందని ఆర్‌బిఐ గవర్నర్ వెల్లడించారు. 2024లో జిడిపి వృద్ధి 7.4 శాతంగా ఉంటుందని ఎన్ఎస్ఒ పేర్కొంది. వచ్చే యేడాది కూడా ఈ వృద్ధి కొనసాగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. దేశంలో డిపాజిట్ల వృద్ధి 12-13 శాతంగా ఉందన్నారు. భద్రత లేని రుణాల గురించి ఆర్‌బిఐకి తెలుసునని శక్తికాంత దాస్ తెలిపారు. క్రెడిట్ పర్యావరణ వ్యవస్థ పర్యవేక్షించబడుతోంది. ఇందులో ఇబ్బందులను ఎదుర్కొనేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. బ్యాంకుల పనితీరు మెరుగుపడిందని వెల్లడించారు.




# చక్కెర ఉత్పత్తులపై 50% సుంకం..

**న్యూఢిల్లీ, జనవరి 19:** ప్రస్తుత సీజన్‌లో చక్కెర ఉత్పత్తి తగ్గే అవకాశం ఉన్నట్లు నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ తరుణంలో చెరకు నుంచి తీసే ఇథనాల్ ఉత్పత్తికి కీలకమైన మొలాసిస్‌పై ప్రభుత్వం 50శాతం ఎగుమతి సుంకాన్ని విధించింది. ఈ నిబంధనలు జనవరి 18 నుంచి అమల్లోకి వచ్చాయి. దేశీయడిస్టిలరీల కోసం మొలాసిస్‌ను అందుబాటులో ఉంచడం, పెట్రోల్, డీజిల్‌లో ఇథనాల్ బ్లెండింగ్ లక్ష్యాన్ని చేరుకోవడంలో సహాయం చేయడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం తెలిపింది. ప్రస్తుత సంవత్సరంలో పెట్రోల్‌లో 15శాతం ఇథనాల్‌ను కలపాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇథనాల్ మళ్లింపు లేకపోవడం వల్ల 2023-24 సీజన్‌లో చక్కెర ఉత్పత్తి 37.3 మిలియన్ టన్నుల నుంచి 32.3-33 మిలియన్ టన్నులకు పడిపోయిందని ప్రభుత్వం తెలిపింది. వియత్నాం, దక్షిణ కొరియా, నెదర్లాండ్స్, ఫిలిప్పీన్స్‌తో సహా ఇతర దేశాలకు భారత దేశం మొలాసిస్‌ను ఎగుమతి చేస్తుంది. మహారాష్ట్ర, కర్ణాటక, గుజరాత్ రాష్ట్రాలు మొలాసిస్‌ను ఎగుమతి చేస్తున్నాయి.



# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జనవరి 19:** మూడు రోజుల వరుస నష్టాల నుంచి దేశీయ మార్కెట్లు కోలుకున్నాయి. అంతర్జాతీయ మార్కెట్ల సానుకూల సంకేతాలతో పాటు దేశీయంగా వెల్లువెత్తిన కొనుగోళ్లు సూచీలను ముందుకు నడిపించాయి. ఫలితంగా శుక్రవారం నాటి ట్రేడింగ్‌లో సూచీలు లాభాలను దక్కించుకున్నాయి. క్రితం సెషన్‌లో 71,186 పాయింట్ల వద్ద ముగిసిన సెన్సెక్స్, శుక్రవారం ఉదయం 600 పాయింట్లకుపైగా లాభంతో 71,786.74 పాయింట్ల వద్ద ట్రేడింగ్‌ను ప్రారంభించింది. చివరికి సెన్సెక్స్ 496.37 పాయింట్లు పెరిగి 71,683.23 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 160.15 పాయింట్లు పెరిగి 21,622.40 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.06గా ముగిసింది. ఒఎన్‌జిసి, భారతీఎయిర్‌టెల్, ఎన్‌టిపిసి, టెక్ మహీంద్రా, ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఇండస్ ఇండ్ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌షి బ్యాంకు, కోటాక్ మహీంద్రా బ్యాంకు, దివీస్ ల్యాబ్స్, అదానీ పోర్ట్స్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఆటోచ, కేపిటల్ గూడ్స్, ఐటి, ఎఫ్‌ఎంసిజి, మెటల్, చమురు రంగ సూచీలు 1-2 శాతం మేర పెరిగాయి.



# ఐదు బ్యాంకులకు ఆర్బీఐ జరిమానా

**ముంబై, జనవరి 19:** రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా వివిధ ఉల్లంఘనలకు పాల్పడిన సహకార బ్యాంకులకు భారీ జరిమానా విధించింది. ఆర్‌బిఐ ఏ బ్యాంకులకు ఫైన్ వేసింది. ఎందుకు వేసిందనే వివరాలు ఈ కథనంలో వివరంగా తెలుసుకుందాం. ఆర్‌బిఐ జరిమానా విధించిన బ్యాంకుల జాబితాలో ఎన్‌కెజిఎస్‌బి కో-ఆపరేటివ్ బ్యాంకు, ముంబైకి చెందిన న్యూ ఇండియా కో-ఆపరేటివ్ బ్యాంకు, గుజరాత్‌కు చెందిన మెహసానా నాగ్రిక్ కో-ఆపరేటివ్ బ్యాంకు, ది పాడి నాగ్రిక్ కో-ఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్ ఉన్నాయి. కరెంట్ అకౌంట్ ఓపెన్ చేసేటప్పుడు ఎన్‌కెజిఎస్‌బి కో-ఆపరేటివ్ బ్యాంకు ఆర్‌బిఐ నిబంధనలను పాటించకపోవడం వల్ల రూ.50లక్షల జరిమానా విధించడం జరిగింది. ఇది మాత్రమేకాకుండా ఆర్‌బిఐ ఈ బ్యాంకుకు షోకాజ్ నోటీసు కూడా జారీచేసింది. ముంబైకి చెందిన న్యూ ఇండియా కో-ఆపరేటివ్ బ్యాంకుకు రిజర్వ్ బ్యాంకు ఇండియా రూ.15 లక్షలు జరిమానా విధించింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.